

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 82 పేజీలు : 8+16 వెల : 8.00



మే 1 నుంచి ఆర్టీసీలో బస్ ఆఫీసర్ల నియామకం 3లో

వచ్చే యేడాది గగన్‌యాన్ ప్రయోగం 5లో





శనివారం శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్తున్న పిఎస్ఎల్వి సి-55 రాకెట్

## సింగపూర్ ఉపగ్రహాలతో నింగిలోకి పిఎస్ఎల్వి సి-55

### ఇక షార్ నుంచి వందలాది రాకెట్ ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహారికోట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్ర లిఖిస్తున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి) సిరీస్‌లో మరో గ'ఘన' విజయాన్ని సొంతం చేసుకున్నారు. షార్‌లో తొలిసారి రెండుచోట్ల రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసుకున్న ఈ రాకెట్ ఈ తొలి ప్రయత్నంలోనే విజయం సాధించింది. శ్రీహరికోటలో నూతనంగా పిఎస్ఎల్వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) అనే అధునాతన భవన సౌకర్యం ఈ ప్రయోగం ద్వారా ఇస్రోకు అందుబాటులోకి వచ్చింది. సింగపూర్ దేశానికి చెందిన రెండు ఉపగ్రహాలను పిఎస్ఎల్వి ≫7

# వేడెక్కిన రాజకీయం





## అసెంబ్లీ ఎన్నికల దిశగా పార్టీల వ్యూహాలు

## ఆందోళనలు, దీక్షల్లో విపక్షాలు

## ఆత్మీయ సమావేశాలతో బిఆర్ఎస్ బిజీ

## పెరిగిన కేంద్ర నేతల పర్యటనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్22:** రాష్ట్రంలో కాస్త ముందస్తుగానే ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఎండ వేడి కన్నా రాజకీయ వేడి మరింత సెగలు సృష్టిస్తోంది. అసెంబ్లీకి డిసెంబర్ వరకు ఎన్నికలు జరగాల్సి ఉంది. గడువు దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలు తమ కార్యాచరణను ప్రారంభించాయి. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. వ్యూహాలపై పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రెండు సార్లు అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ఇటీవలే భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందింది. మూడోసారి గెలుపొంది అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. గత తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలే ప్రధాన అజెండగా బిఆర్ఎస్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తోంది. ఆత్మీయ సమ్మేళనాల పేరిట అధికార పార్టీ నేతలు ఊరువాడా చుడుతున్నారు. ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ బిఆర్ఎస్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇటీవల జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణతో పాటు త్వరలో జరగనున్న సచివాలయం,అమరుల స్మారకం ప్రారంభోత్సవాల ద్వారా ప్రజల్లోకి మరింత స్పష్టమైన సంకేతాలు పంపేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు.

అటు విపక్షాలు సైతం దూకుడుగానే ప్రజల్లోకివెళ్తున్నాయి, సర్కార్ వైఫల్యాలను ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ మద్దతు పొందే ప్రయత్నం చేస్తున్నాయి. ఆయావర్గాల వారీగా ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీలు,అంశాలను ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూ వెళ్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ ఉదంతం ఆధారంగా ప్రభుత్వాన్ని ఇరకాటంలోని నెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లాల వారీగా నిరుద్యోగ ర్యాలీ, సభలు నిర్వహించనుంది. ఇప్పటికే పార్టీ ముఖ్యనేతలు పాదయాత్రలు చేస్తుండగా ఇప్పుడు ఆయా జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించ ≫7



శనివారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపిన దృశ్యం

# ఘనంగా రంజాన్

### ఈద్గాలవద్ద వేలసంఖ్యలో ప్రార్థనలకు హాజరైన ముస్లింలు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్‌పండగ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నాడు ఘనంగా జరిగింది. నెల రోజులుగా కఠిన ఉపవాస దీక్షలతో గడిపిన ముస్లిం ప్రజానీకం శనివారం ఉదయం ఈద్గాలవద్ద సామూహికంగా జరిపిన ప్రార్థనల తరువాత దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఈద్గాలవద్ద వేల సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలకు హాజరయ్యారు. రంజాన్ మాసం చివరి శుక్రవారంనాడు అంటే ఈ నెల 21వ తేదీన జుమ్మతుల్ విదా సందర్భంగా నాడు పాతబస్తీలోని మక్కా మసీదు వద్ద వేల సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలకు హాజరవడం విదితమే. ఇక ఈ ఏడాది రంజాన్ మాసంలో రాత్రి వేళల్లోనూ వ్యాపారాలు సాగించేందుకు సర్కారు అనుమతి ఇవ్వడంతో హైదరాబాద్ సహా అన్ని పట్టణాలలో ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై కొనుగోళ్లు చేశారు. పాతబస్తీలోని చార్మినార్ వద్ద వున్న నైట్ బజార్‌కు ఈసారి విశేషంగా జనం వచ్చారు. ఈ ఏడాది నైట్ బజార్‌ను సందర్శించేందుకు విదేశీయులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవడం గమనార్హం. ఇక శనివారం నాడు జరిగిన రంజాన్ ≫2

## నల్లగొండ నుంచే పోటీ చేస్తా

కోమటిరెడ్డి వెంకటరెడ్డి 3లో



## అంగరంగ వైభవంగా గంగా పుష్కరాలు

### భారీ ఏర్పాట్లు చేసిన యోగి సర్కార్

**లక్నో, ఏప్రిల్ 22:** పుష్కరుడు బృహస్పతితో కలిసి ప్రయాణిస్తాడని విశ్వసించే పుష్కరాల్లోప్రధానంగా గంగా పుష్కరాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పుష్కరుడు బృహస్పతితో కలిసి అశ్వినీ నక్షత్ర మేషరాశిలోకి ప్రవేశించినపుడు గంగా పుష్కరాలు ప్రారంభంఅవుతాయి. ఇందులో భాగంగానే శనివారం నుంచి అంగరంగ వైభవంగా పుష్కరాలను ప్రారంభించారు. ≫2





### ప్రముఖ సాహితీవేత్త

## రవ్వా శ్రీహరి ఇక లేరు

### అస్వస్థతతో హైదరాబాద్‌లో కన్నుమూత

**హైదరాబాద్ / నల్లగొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సాహితీవేత్త, హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య రవ్వా శ్రీహరి అస్వస్థతతో శుక్రవారం రాత్రి కన్నుమూసారు. రవ్వా శ్రీహరి మృతి పట్ల పలువురు సాహితీవేత్తలు, రచయితలు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం సంస్కృతాంధ్ర భాషలకు తీరనిలోటని పలువురు సాహితీ వేత్తలు పేర్కొన్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. నల్గొండ జిల్లా వెల్వర్తి గ్రామంలో సెప్టెంబర్ 12, 1943లో ≫2

## రాజన్న సిరిసిల్లలో ప్రభుత్వ మెడికల్ కాలేజి

### వచ్చే యేడాదిలో 100 మెడికల్ సీట్లకు అడ్మిషన్లు: మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మరో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి లభించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీకి నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) అనుమతి ఇచ్చిందని వైద్య, ఆరోగ్య మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొంటూ ట్విట్టర్‌లో సంతోషం వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 100 ఎంబీబీఎస్ సీట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీకి చెందిన మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు (ఎంఏఆర్‌బీ) శుక్రవారం అనుమతి ఇచ్చిందని హరీష్ రావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి రావడంతో 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించాలనుకున్న ప్రభుత్వ ప్రతిపాదనల్లో 7 మెడికల్ కాలేజీలకు అనుమతి లభించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జిల్లాకొక మెడికల్ కాలేజీఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ కల నిజం కాబోతుందన దానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఆరోగ్య తెలంగాణ సాధనలో ముందు కెళుతున్నట్టు హరీష్ రావు ట్విట్టర్‌లో ఆనందం వ్యక్తం చేశారు. రాజన్న సిరిస్లి జిల్లాలో అనుమతి పొందిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 2023-24విద్యా సంవత్సరం నుంచి 100 ఎంబీబీఎస్ సీట్లలో ప్రవేశా ≫2

## వివేకా హత్యకేసులో మరో ట్విస్టు

# సిబిఐ ఎదుటకు సునీత భర్త

### వివేకా రెండో భార్య ఆరోపణలు అవాస్తవమని అధికారులకు వివరణ, కొనసాగిన భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌ల విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి హయాంలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో శనివారం నాడు కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వివేకానంద రెడ్డి రెండవ భార్య షమీం చేసిన ఆరోపణల మేరకు వివేకా తనయ డాక్టర్ సునితా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయం ఎదుట హాజరయ్యారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా అరెస్టయిన భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వరుసగా నాలుగవ రోజు చంచల్‌గూడ జైలు నుంచి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి ఆరు గంటలపాటు విచారించారు. కాగా శనివారం నాడు కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారణ నుంచి విరామం ఇచ్చారు. ఆదివారం కూడా ఆయనను విచారిస్తారో...? లేదో...? తెలియడంలేదు. ఉమ్మడి ఎపి సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్యకేసు



సునీత భర్త రాజశేఖర్ రెడ్డి

అనూహ్య మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో నాలుగేళ్ల నుంచి ఎవరిపై ఎలాంటి ఫిర్యాదు చేయని వివేకానంద రెడ్డి రెండవ భార్య షమీం వున్నట్లుండి సిబిఐ అధికారులను కలిసి తన భర్త హత్యలో రాజకీయ కోణంవుందని, ముస్లిం మహిళ అయిన తనను వివేకానంద రెడ్డి వివాహం చేసుకోవడం, సునితా రెడ్డితో పాటు ఆమెభర్త రాజశేఖర్ రెడ్డికి ఇష్టం లేదని ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. తనను అనేకమార్లు సునితా రెడ్డి ఆమె భర్త రాజశేఖర్ రెడ్డితో పాటు అతని సోదరుడు శివప్రకాష్ రెడ్డిలు బెదిరించారని ఆమె ఫిర్యాదు చేయడం రాజకీయవర్గాల్లోసైతం కలకలం రేపింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో భాస్కర్ రెడ్డి అరెస్టవడం, అవినాష్ రెడ్డికి ఈ నెల 25వ తేదీ వరకు తెలంగాణ ముందస్తుబెయిలు మంజూరవడం, దీనిపై సునితా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిలును రద్దు చేయాలని కోరడం తెలిసిందే. సునితా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించి తన తండ్రి హత్యలో నిందితులుగా వున్న వారందరికి శిక్ష పడాల్సిందేనని కోరినతరువాత షమీం సిబిఐని ఆశ్రయించి సునితా రెడ్డితో పాటు ఆమె భర్త రాజశేఖర్ రెడ్డిని, ఆయన సోదరుడు శివ ప్రకాష్ రెడ్డిపై ఫిర్యాదు చేయడం సంచ ≫2

## 24 గంటల్లో 12 వేలు దాటిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** దేశంలో కరోనా కేసులు మరోసారి 12 వేలకు పైబడి కొత్తగా నమోదయ్యాయి. ముందురోజుతో పోలిస్తే నాలుగుశాతం అధికంగా కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 12,193 కేసులు నమోదు అయ్యాయి. దీనితో దేశంలో కరోనా బాదితులు మొత్తంగా చూస్తే 4,42,83,021కి చేరారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలనుంచి శనివారం ఉదయం ఎనిమిది గంటలవరకూ దేశంలో 1,97,477 మందికి కరోనాపరీక్షలునిర్వహిస్తే వారిలో 12,193 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది.రోజువారి పాజిటివిటీరేటు 6.19శాతానికి చేరుకోగా వీక్లీ పాజిటివిటీరేటు 5.29శాతంగా ఉంది. కోలుకున్న వారికంటే కొత్త కేసులు ఎక్కువగా ఉండటంతో క్రియాశీలకేసులు పెరుగుతున్నాయి.

# 'రాజీ' నా రక్తంలో లేదు..

### కెసిఆర్‌తో లాలూచీయా?

### ఈటల చేసిన 25 కోట్ల ఆరోపణ పూర్తిగా అసత్యం

### తాను ఎవరికీ భయపడనంటూ భావోద్వేగానికి గురైన రేవంత్

### హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి మందిరంవద్ద ప్రమాణం చేసి మాట్లాడిన పిసిసి చీఫ్



శనివారం హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి మందిరంవద్ద ప్రమాణం చేస్తున్న పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్‌కు మునుగోడు ఉప ఎన్నికల్లో 25 కోట్ల రూపాయలు ఇచ్చారంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా తాను తొమ్మిది సంవత్సరాలు పాటు పోరాటం చేశానని, ముఖ్యమంత్రి కెసిఆర్‌తో తనకు ఎటువంటి లాలూచీ లేదని రేవంత్‌రెడ్డి తెలిపారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మ వారి మందిరంలో శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ≫2



## బిజెపి గెలుపు తథ్యం

### విజయ సంకల్పసభ ఓ సంచలనం కావాలి

### లక్షమందికి తగ్గకుండా జన సమీకరణ : బిజెపి చీఫ్ బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** చేవెళ్లలో జరగబోయే విజయసంకల్పన సభ తెలంగాణలో సంచలనం కావాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్న ఈ సభకు లక్ష మందికి తగ్గకుండా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యకర్తలంతా స్వచ్ఛందంగా ఈ సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమనే సంకేతాలను ఈ సభ ద్వారా పంపాలన్నారు. శనివారం జిల్లా అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర నేతలతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. చేవెళ్లలో జరగబోయే బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్‌సా వస్తున్న నేపథ్యంఒ సభ విజయవంతానికి ప్రతి ఒక్క బిజెపి కారకర్త కృషి చేయాలన్నారు.

పార్లమెంటు పరిధిలో జరగబోయే తొలి సభను సక్సెస్ చేయడం ద్వారా తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమనే నమ్మకాన్ని జాతీయ నాయకత్వానికి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నియంత, నికృష్ట, అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. కెసిఆర్ వల్ల కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా బిజెపిపట్ల నమ్మకంతో ఉన్నారని, ఈ నేపథ్యంలో పార్టీని అణచివేసేందుకు సిఎం కెసిఆర్ రాబోయే రోజుల్లో కార్యకర్తలనుమరింత ఇబ్బందికిగురిచేసే ప్రమాదం ఉందని, అయినా ప్రజలు పార్టీ ఉండగా ఉన్నందుకు కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదన్నారు.



రంజాన్ సందర్భంగా శనివారం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ నివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

# ఘనంగా రంజాన్

పండగ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరగగా ఇందుకోసం అన్ని ఈద్గాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు చేబట్టారు. పాతబస్తీలోని తాడ్‌బండ్‌లో గల ఈద్గా వద్ద సిటీ కొత్వాల్ ఆనంద్, ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు తదితరులు హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ వద్ద గల ఈద్గాలోనూ ఇదే తరహాలో ముస్లింలు వేల సంఖ్యలో ప్రార్థనలకు హాజరయ్యారు. దీంతో పాటు మాసాబ్ ట్యాంక్ వద్ద గల హాకీ గ్రౌండ్స్ లో నూ ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసే సమయంలో ఆయా ప్రాంతాలలో మూడు గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్‌ను ఇతర మార్గాలలో మళ్లించారు. కాగా ఈద్గాల వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన రాజకీయ నేతలు, పౌర, పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రంజాన్ వేడుకలు 2022కన్నా ముందు రెండేళ్ల పాటు కరోనా ఆంక్షల కారణంగాసాదాసీదాగా జరగడం తెలిసిందే. అయితే గత ఏడాది కరోనా ఆంక్షలు తొలగ డంతో రెండేళ్ల తరువాత ఈ వేడుకలు ఘనంగాజరిగాయి. ఈసారికూడా అంతేఘనంగా జరగడం గమనార్హం.

## ఎపిలో ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం లేదు..: ట్రస్ట్ అధికారులు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి వస్తున్న సమాచారంలో వాస్తవం లేదని ఆ ట్రస్టు అధికారులు ప్రకటించారు.ఆరోగ్యశ్రీ సేవ లను మే1వ తేదినుంచి నెట్‌వర్క్ ఆస్పత్రులు నిలిపివేస్తున్నట్లు ప్రసార,ప్రచురణ మాధ్య మాల్లో కీలకంగా వార్తలు వచ్చిన నేపథ్యం లో ఆరోగ్యశ్రీ ట్రస్టు స్పందించింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలోని ఆస్పత్రులకు ట్రస్ట్ రూ. 2000కోట్లు బకాయి పడలేదని వివరిం చింది. మే1 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచి పోయే ప్రస్తక్తే లేదన్నారు.ఎప్పటి మాదిరి గానే ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆరోగ్యశ్రీ సేవలు యథాతథంగా కొనసాగు తాయన్నారు.అందువలన పేదలు,అర్హులైన వారు ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు పొం దవచ్చునన్నారు. ఆసుపత్రిలోని ఆరోగ్యమి త్రాలను సంప్రదించి యథా విధంగా సేవలు పొందవలసిందిగా ఆరోగ్యశ్రీ ట్రస్టు అధికారులు ప్రకటించారు,ఆరోగ య్యశ్రీ పరిధిలో అన్ని సంక్లిష్టవ్యాధులకు ఉచితంగా సేవలు అందుతాయన్నారు,ఇందుకు సంబంధించి నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని ట్రస్టు ప్రకటించింది.క్యాన్సర్‌తో సహా అన్ని సంక్లిష్ట వ్యాధులకు అవసరాన్ని అనుసరించి అపరిమిత సేవలుంటాయని తెలిపింది.ఆరోగ్యశ్రీ సేవలు విషయంలో ఎవ్వరు ఎటువంటి అపోహాలు పెట్టుకోవాల్సి న పనిలేదన్నారు.ఆరోగ్యశ్రీసేవలను నిలిపివేస్తున్నట్లు నెట్‌వర్క్ ప్రైవేటు ఆస్పత్రుల యాజ మాన్యం ట్రస్టుకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజి

లను చేపట్టనున్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా మెడికల్ కాలేజీలో ఈ ఏడాది నుంచి అడ్మిషన్లకు అనుమతి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజీలో ఈ సంవత్సరం నుంచి అడ్మిషన్లకు అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మంత్రి సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యుడు కె తారకరామారావు సిరిసిల్ల జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ అధ్వర్యంలో జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా రాజన్న సిరిస్లిల జిల్లాకు మెడికల్ కాలేజ్‌ని కేటాయించడంతోపాటు దానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న సిఎం కెసిఆర్‌కు జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని కెటిఆర్ ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లాకు ప్రత్యేకంగా ఒక మెడికల్ కాలేజీని దానికోసం ప్రస్తుతం ఉన్న జిల్లా ఆసుపత్రిని 300 పడకల మేర భారీ ఎత్తున విస్తరించేందుకు కెసిఆర్ రాజన్న సిరిసిల్ల ప్రజల పట్ల ప్రత్యేక అభిమానంతో ఆదేశాలు ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. తాజాగా సిరిసిల్ల మెడికల్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలను చేపట్టేందుకు నేనల్ మెడికల్ కమిషన్ ఫర్ మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు(ఎంఏఆర్‌బీ) అనుమతులను ఇచ్చింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ అధ్వర్యంలో మెడికల్ కాలేజీని ప్రారంభించుకొని.. 100 ఎంబీబీఎస్ సీట్లకు అడ్మిషన్లను స్వీకరించనున్నారు. ఈ మేరకు జాతీయ మెడికల్ కమిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా మెడికల్ కాలేజీకి అనుమతులు ఇస్తూ ధ్రువీకరణ పత్రానిన జారీ చేసింది.

# షార్‌కు హ్యాట్రిక్

## మూడు నెలల్లో మూడు రకాల రాకెట్ ప్రయోగాలు

## అన్నింటిలోనూ కమర్షియల్ లాభాలు

## ఇక ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్ల ప్రయోగాలతో మరింత బిజీ

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** శ్రీహరికోటకు హ్యాట్రిక్ దక్కింది. ఈ ఏడాది ఇస్రో శాస్త్రవేత్తలకు అంతా కలిసొస్తోంది. విభిన్న ప్రయోగాలు, పరిశోధనలు విజయవంతంగా చేస్తున్నారు. శనివారం మధ్యా హ్నం పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగ విజయంతో మూడు నెలల్లో మూడు విజయాలను శాస్త్రవేత్తలు సొంతం చేసుకున్నారు.అవి కూడా విభిన్న రాకెట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఎస్ఎస్ఎల్‌వి డి-2 అనే ఛోటా భాయ్‌గా పిలిచే రాకెట్‌ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ నింగిలోకి చేర్చింది. ఆ తర్వాత మార్చి 25న బాహుబలిగా పేరుగాంచిన ఎల్‌విఎం3 రాకెట్ 36 వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణితో కక్ష్యలోకి దూసుకెళ్లింది. శనివారం ఏప్రిల్ 22న భారత శాస్త్రవేత్తలకు ఘనకీర్తిని తీసుకొచ్చిన పిఎస్ఎల్‌వి సిరీస్‌లో 57వ రాకెట్ పిఎస్ఎల్‌వి సి-55 ప్రయోగం విజయవంతమైంది. రెండు సింగపూర్ ఉపగ్రహాలతో పాటు నాలుగవ దశలో అమర్చిన ఏడు ఉపకరణాలతో ఈ రాకెట్ ఘనంగా గగనం వైపు దూసుకెళ్లింది. ఈ మూడు ప్రయోగాల విజయం తర్వాత ఇంకో సిరీస్‌లోని జిఎస్ఎల్‌వి రాకెట్‌ను వచ్చే నెలలోనే ప్రయోగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చి మనదేశంలోని ప్రయాణికులకు మార్గదర్శి కానున్నారు. ఇక గ్రహాల పరిశోధనలకు గగన యానానికి కూడా అన్నీ సిద్ధం చేశారు. శ్రీహరికోటకు దక్కుతున్న ఈ వరుస విజయాలతో ఇస్రోకు వాణిజ్య లాభాలే కాకుండా అంతర్జాతీయ కీర్తిప్రతిష్టలు దక్కుతున్నాయి. ఇప్పటికే పలు ప్రైవేటు స్టార్టప్‌లు మన శ్రీహరికోట నుంచి వారి రాకెట్లను ప్రయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. గతఏడాది ఒక రాకెట్ ఇదే విధంగా ఇక్కడి నుంచి విజయవంతంగా అంతరిక్షానికి దూసుకెళ్లింది.శనివారం శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ అనంతరం శాస్త్రవేత్తలు హుషారుగా కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్ క్రిక్కిరిసి పోయింది. సందర్శకులు ఎండను సైతం లెక్కచేయ కుండా రాకెట్‌ప్రయోగాన్ని వీక్షించారు. శ్రీహరి కోటకు మరిన్ని మంచిరోజులు వస్తాయని, భారీ ప్రయోగాలతో పాటు సరికొత్త ప్రాజెక్టులు మంజూర వుతాయని స్థానికులు కూడా నమ్ముతున్నారు.

**పిఎస్ఎల్‌విలో నాలుగవ దశ ఏమైంది ?:** శనివారం మధ్యాహ్నం ప్రయోగించిన పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌లోని నాలుగోదశఏమైంది అన్నది సాయంత్రం వరకు ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి రెండు ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి చేర్చిన అనంతరం రాకెట్‌లోని శీర్షభాగాన ఉన్న నాలుగవ దశ కూడా ముగుస్తుంది.

అయితే ఈసారి ఈ నాలుగో దశలో కీలక ఉపకరణాలను ఉంచి ప్రయోగించారు. అక్కడే ఉన్న రెండు సింగ పూర్ ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరినప్పటికీ ఈ ఏడు ఉపకరణాలు మాత్రం నాలుగవ దశలోనే ఉండిపో యాయి. ఇటువంటి ప్రయోగాలు గత పదేళ్లలో పలుసార్లు జరిగాయి. నాలుగో దశతోనే ఉండి అవి పనిచేస్తాయి. ఈ సారి ఈ దశకు సోలార్ ప్యానళ్లు అమర్చడం వల్ల వాటి ద్వారా సౌరశక్తిని తీసుకొని ఎక్కువరోజులు ఉపకరణాలు పనిచేసే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు.



నాగాలాండ్ ముఖ్యమంత్రి నిఫ్యూరియో శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో భేటీ అయిన దృశ్యం

# 'రాజీ' నా రక్తంలో లేదు..

ఆయన ఆలయంలో అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేశారు.అనంతరం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం వద్ద మీడియాతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతే మునుగోడు ఉప ఎన్నికల్లో కేసిఆర్ నుంచి ఒక్క రూపాయి తీసుకున్న నాకుటుంబమంతా సర్వనాశన మైపోతుందని ఆయన తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి కేసిఆర్ 25 కోట్లు రూపాయలు ఇచ్చారంటూ మాజీమంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యాఖ్యనించినందుకు నిరసనగా ఆయన శనివారం సాయంత్రం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలు డబ్బులతో బరిలోకి దిగాయని,కాంగ్రెస్ పార్టీ మాత్రం నిజాయితిగా పార్టీ కోసం పని చేసిన పాల్వాయి స్రవంతిని పోటీ చేయించిందని ఆయన తెలిపారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి రూపాయి ఖర్చుచేయకుండానే 25 వేల ఓట్లు వచ్చాయని ఆయన తెలియజేశారు. ఎటు వంటి ఆధారాలు లేకుండా ఈటల కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.కంట తడిపెట్టిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి భావోద్వేగానికి గురియ్యారు. నేను ఎవరికి భయపడనని,చౌకబారు రాజకీయాలు మాట్లాడవద్దని ఆయన ఈటల రాజేందర్‌ను హెచ్చరించారు. నీకు ధమ్ముంటే నాపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన ఈటలను డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వం ధార పోసినా నా వెంట్రుక కొనలేరని, లాలూచీ అనే పదం నా రక్తంలో లేదని,.నేను ఎవరికి భయపడనని రేవంత్ రెడ్డి తెలిపారు. కెసిఆర్,కెటిఆర్‌ల అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే నన్ను చర్లపల్లి జైల్లో పెట్టారని,వ్యక్తి గత రాజకీయాలు కోసం ఈటల దిగ జారి మాట్లాడుతున్నారని, తాను విసిరిన సవాళ్ల మేరకు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ప్రమాణం చేశానని,తనపై చేసిన ఆరోపణలను ఈటల రాజేందర్ నిరూపించుకోవాలని ఆయన తెలియజేశారు.ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గద్దె దించే వరకు పోరాటం కొనసాగుతుందని రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.అంజన్ కుమార్ యాదవ్,మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి, బడంగ్‌పేట్ మేయర్ చిరిగింత పారిజాత నర్సింహారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో పాటు పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు కె. ప్రభాకర్‌రెడ్డి, జి.కన్నయ్యలాల్, వెంకటేష్, శైలేందర్,రాజుయాదవ్,ఎస్‌పి క్రాంతి కుమార్‌తో పాటు పెద్ద ఎత్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.

# రవ్వా శ్రీహరి ఇక లేరు

జన్మించిన శ్రీహరి యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి సంస్కృత అధ్యయన కేంద్రంలో విద్య అభ్యసించారు. ఆయన హైదరాబాద్‌లోని సీతారాంబాగ్‌లోకల సంస్కృత కళాశాలలో డిఓఎల్. బిఓఎల్ వ్యారణం చదివారు. శఠకోప రామానుజా చార్యులు, ఖండవల్లి నరసింహశాస్త్రి, అమరవాది కృష్ణమాచార్యుల వద్ద మహాభాష్యాంతం వ్యాకరణం చదువుకున్నారు. బిఓఎల్ వ్యాకరణంలో పాసైన వెంటనే వివేకవర్థిని కళాశాలలో తెలుగు పండితు లుగా చేశాడు. క్రమంగా బిఏ, తెలుగు పండిత శిక్షణ చేశాక, ఎం.ఏ తెలుగు సంస్కృతం చేసి ఆంధ్ర సారస్వత పరిషత్తు విద్యార్థులకు సంస్కృతం చేసి, ఆంధ్ర సారసత్వ పరిషత్తులో లెక్చరర్‌గా 1967లో పనిచేశారు. సారస్వత పరిషత్తు విద్యా ర్థులకు సంస్కృతం, తెలుగూ రెండూ బోధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో 1973లో ఉద్యోగంలో చేరడంతో ఆచార్య బిరుదు రాజు రామరాజు సలహాతో తెలుగులో భాస్కర రామాయణం మీద పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టా పొందారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పదిహేడు సంవత్సరాలు బోధన, పరిశోధనల్ని నిర్వహించి శ్రీహరి ద్రావిడ విశ్వవిద్యాలయానికి 2002లో ఉపాధ్యక్షులుగా నియమితుడయ్యారు. 2011లో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణల విభాగానికి ఎడిటర్ ఇన్ ఇంచార్జిగా పనిచేశాడు. అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతి చెందారు.

నిఘంటువులు, శ్రీహరి నిఘంటువు, అన్నమయ్య పదకోశం, సంకేతపదకోశం, వ్యాకరణ పదకోశము (బొడ్డుపల్లి పురుషోత్తంతో కలిసి), నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం, విమర్శా గ్రంథాలు, ఉభయ భారతి, అన్నమయ్య సూక్తివైభవం, అన్నమయ్య భాషావైభవం, తెలుగులో అలబ్ధవాఙ్మయం, సాహితీ నీరాజనం, తెలుగు కవుల సంస్కృతానుకరణలు, వాడుకలో తెలుగులో అప్రయోగాలు, తెలంగాణా మాండలికాలు కావ్యప్రయోగాలు, నల్లగొండ జిల్లా ప్రజలభాష, వ్యాకరణ గ్రంథాలు, సిద్ధాంత కౌముది, అష్టాద్యాయీవ్యాఖ్యానం తదితర గ్రంథాలు రచించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/04/23

| DAY - SINGAM SERIES Dr No:183 | DAY - KUIL SERIES Dr No:183 |
|---|---|
| 1st Prize Rs.100000/- 884148 | 1st Prize Rs.100000/- 435124 |
| 2nd Prize Rs.7000/- 47982 | 2nd Prize Rs.7000/- 75765 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04037 12616 27854 40970 63636 | 12049 51349 58974 59924 61108 |
| 65312 72020 80939 81334 96824 | 74079 81740 91955 94176 98756 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1159 1943 2367 2532 3261 5128 6077 | 0369 2133 2491 2773 5636 5731 8730 |
| 7521 9225 9307 | 9538 9583 9705 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0484 0549 0700 0992 1011 2539 2952 | 1708 2521 4297 4594 4846 5200 5596 |
| 2971 3238 7352 | 6977 7694 9347 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 1055 1844 2907 4536 6020 8405 | 0106 1666 3203 4909 6182 8326 9226 |
| 0019 1248 1895 2961 4611 6073 8408 | 0129 1761 3204 5122 6210 8406 9251 |
| 0027 1303 2018 3056 4615 6625 8779 | 0162 1881 3243 5309 6505 8471 9441 |
| 0133 1303 2110 3377 4711 6838 8835 | 0409 1909 3255 5382 6425 8592 9485 |
| 0255 1421 2102 3378 4731 7098 8838 | 0544 2359 3339 5387 6466 8701 9507 |
| 0377 1429 2238 3404 4966 7138 9025 | 0665 2383 3371 5432 6564 8707 9543 |
| 0380 1490 2284 3453 5041 7242 9255 | 0736 2489 3449 5642 6621 8721 9556 |
| 0470 1492 2286 3561 5045 7419 9514 | 0774 2711 3500 5817 7039 8728 9593 |
| 0472 1515 2442 3593 5181 7535 9547 | 0779 2718 3594 5825 7210 8734 9603 |
| 0514 1525 2480 3617 5614 7585 9858 | 1128 2771 3612 5902 7456 8768 9779 |
| 0599 1593 2543 4015 5643 7588 | 1198 2851 3780 5966 7615 8892 |
| 0713 1630 2680 4247 5659 7868 | 1217 2889 3859 5981 7641 8952 |
| 0761 1697 2712 4252 5705 7919 | 1239 2994 3990 6010 7749 8999 |
| 0802 1741 2751 4292 5873 8002 | 1261 3003 4275 6013 7922 9030 |
| 0890 1807 2855 4337 5948 8024 | 1533 3021 4557 6049 7970 9203 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/04/23

| DAY - THANGAM SERIES Dr No:183 | DAY - VAIRAM SERIES Dr No:42 |
|---|---|
| 1st Prize Rs.100000/- 694985 | 1st Prize Rs.50000/- 133323 |
| 2nd Prize Rs.7000/- 21909 | 2nd Prize Rs.7000/- 44645 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00516 14505 14606 16260 63044 | 05622 06147 18638 18699 34089 |
| 65656 78498 81974 86686 89071 | 68444 78864 81437 81778 94365 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0762 1053 2475 4117 4236 4966 5878 | 0010 1183 1399 1860 2015 2079 2191 |
| 6248 9039 9447 | 4400 7846 9112 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0084 0971 1777 2675 3919 6822 7306 | 1341 1590 2120 2319 3286 3591 6416 |
| 7739 8003 8681 | 7321 7687 9704 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0172 1955 3168 5019 6410 7523 8867 | 0017 0906 1919 3526 6103 7711 9085 |
| 0204 1992 3217 5097 6429 7728 8975 | 0176 0931 1920 3831 6182 7724 9313 |
| 0223 2024 3309 5125 6593 7900 8990 | 0224 0942 2023 3833 6239 7728 9707 |
| 0269 2151 3383 5213 6642 7936 9087 | 0341 0988 2304 3876 6516 7788 9778 |
| 0400 2188 3443 5235 6685 7997 9094 | 0361 1328 2537 4235 6536 7943 9787 |
| 0533 2189 3559 5749 6746 8154 9096 | 0455 1397 2676 4377 6587 7949 9811 |
| 0728 2431 3718 5874 6880 8165 9160 | 0558 1460 2680 4447 6696 8124 9828 |
| 1071 2479 3852 5962 6953 8182 9691 | 0563 1528 2681 4601 6753 8240 9842 |
| 1212 2544 3899 5971 7105 8221 9848 | 0575 1548 2852 4637 7056 8311 9929 |
| 1281 2762 3917 6004 7115 8239 9850 | 0607 1628 3185 4713 7205 8609 9987 |
| 1445 2965 4327 6033 7116 8247 | 0662 1641 3209 5073 7258 8626 |
| 1459 3006 4413 6281 7190 8294 | 0747 1692 3215 5130 7539 8691 |
| 1690 3052 4424 6288 7292 8333 | 0819 1786 3380 5479 7543 8732 |
| 1733 3157 4680 6346 7334 8494 | 0872 1790 3434 5523 7602 8827 |
| 1935 3163 5016 6407 7402 8862 | 0895 1852 3514 5995 7693 9046 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/04/23

| DAY - KUMARAN SERIES Dr No:183 | DAY - VISHNU SERIES Dr No:183 |
|---|---|
| 1st Prize Rs.50000/- 826313 | 1st Prize Rs.50000/- 335675 |
| 2nd Prize Rs.7000/- 73720 | 2nd Prize Rs.7000/- 47839 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20389 21849 42602 43776 50108 | 05407 22607 26062 29144 35936 |
| 68112 68983 79341 84065 99846 | 43931 50741 69034 77280 78972 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0791 1683 2410 2431 5464 6439 7211 | 0166 0777 0853 1749 2783 4789 5512 |
| 8735 9236 9962 | 5630 6379 7385 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0181 0195 2692 3241 4385 4411 4693 | 1723 3489 4913 5059 6295 7116 8464 |
| 6653 9245 9571 | 9068 9624 9810 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1525 3026 4331 6278 7664 9139 | 0056 1132 3202 4959 6139 7818 9166 |
| 0102 1644 3111 4365 6432 7703 9159 | 0097 1139 3205 4970 6303 7868 9279 |
| 0114 1753 3161 4666 6488 7806 9443 | 0133 1271 3316 5071 6381 8094 9542 |
| 0308 1756 3189 4687 6756 7825 9536 | 0187 1312 3322 5111 6383 8129 9627 |
| 0441 1802 3487 4816 6919 7835 9640 | 0264 1364 3492 5261 6979 8132 9700 |
| 0487 1804 3501 4924 6925 7993 9681 | 0350 1954 3510 5389 7006 8162 9704 |
| 0549 1826 3557 4973 7176 8106 9707 | 0518 2134 3592 5415 7016 8207 9746 |
| 0552 2261 3733 5042 7190 8214 9722 | 0523 2307 3626 5462 7184 8424 9786 |
| 0716 2472 3788 5292 7240 8217 9782 | 0544 2439 3682 5498 7193 8522 9924 |
| 0981 2572 3802 5319 7288 8432 9890 | 0581 2475 3735 5506 7236 8603 9960 |
| 1143 2580 3820 5427 7304 8724 | 0610 2674 3736 5562 7326 8663 |
| 1197 2631 4089 5753 7367 8756 | 0864 2738 3935 5713 7488 8724 |
| 1299 2709 4136 5898 7438 8794 | 0876 3027 4220 5797 7515 8823 |
| 1388 2728 4230 5967 7522 8884 | 0917 3079 4510 5818 7531 8912 |
| 1524 2920 4285 6082 7653 9024 | 1098 3103 4956 6121 7674 9098 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/04/23

| DAY - ROSA SERIES Dr No:183 | DAY - DEAR SERIES Dr No:183 |
|---|---|
| 1st Prize Rs.100000/- 776836 | 1st Prize Rs.100000/- 528179 |
| 2nd Prize Rs.7000/- 67541 | 2nd Prize Rs.7000/- 46502 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08379 10407 17424 18700 27918 | 02221 11944 16231 16312 18333 |
| 39309 55234 66692 67048 95446 | 27756 38476 46125 78938 98216 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0103 0357 1032 2672 3681 4387 4833 | 0784 1876 3187 4650 5210 6320 6597 |
| 5215 7563 7686 | 6874 8155 9119 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0086 0832 1555 2081 4617 5996 6519 | 1383 1984 4533 4841 5043 6403 7247 |
| 7613 7970 8805 | 8351 8583 8661 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0165 1921 3063 4881 6425 7264 8935 | 0083 1799 3299 4569 5856 7380 8911 |
| 0168 2019 3189 4999 6606 7281 9063 | 0106 1802 3410 4613 5882 7571 8981 |
| 0320 2095 3282 5063 6682 7503 9322 | 0238 1913 3579 4680 5908 7699 9242 |
| 0363 2114 3395 5064 6715 7697 9487 | 0239 1948 3608 4781 6015 7783 9277 |
| 0472 2294 3654 5202 6722 7866 9695 | 0334 1971 3677 4810 6189 7833 9670 |
| 0538 2326 3750 5269 6738 7933 9714 | 0349 2235 3682 5032 6419 8153 9692 |
| 0546 2413 3926 5270 6753 8034 9763 | 0411 2308 3739 5074 6447 8227 9731 |
| 0571 2473 3934 5276 6817 8240 9808 | 0427 2421 3908 5196 6492 8454 9790 |
| 1173 2493 3977 5581 6822 8259 9884 | 0507 2424 3924 5435 6495 8522 9812 |
| 1380 2556 4050 5599 6837 8467 9936 | 0837 2565 4010 5488 6626 8652 9884 |
| 1383 2703 4202 5679 6840 8494 | 1009 2576 4147 5528 6897 8746 |
| 1511 2809 4259 5735 6917 8537 | 1333 2651 4304 5623 6909 8773 |
| 1580 2879 4579 6133 6979 8562 | 1428 2668 4363 5666 6976 8789 |
| 1634 3013 4696 6140 7045 8637 | 1626 3175 4399 5738 6983 8820 |
| 1763 3046 4732 6289 7181 8823 | 1683 3190 4463 5785 7038 8884 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:183 | DAY - MANI SERIES Dr No:42 |
|---|---|
| 1st Prize Rs.50000/- 356558 | 1st Prize Rs.50000/- 538825 |
| 2nd Prize Rs.7000/- 11021 | 2nd Prize Rs.7000/- 83871 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08374 17684 42095 53773 57539 | 04522 30453 44309 48798 57083 |
| 58908 60054 66606 82454 82883 | 61748 74838 77756 85421 92007 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0096 0127 1208 1622 3108 3528 5152 | 1865 2362 3438 5105 5651 5713 6916 |
| 6770 7404 7432 | 7446 7512 9239 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0797 1598 1891 2636 2786 3872 3975 | 0349 0403 1323 1693 2658 3119 3299 |
| 5121 5228 8690 | 5620 8716 9923 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0216 1326 3086 4914 6421 7528 9035 | 0006 1474 2765 4166 5311 6559 8391 |
| 0349 1420 3164 4946 6462 7674 9309 | 0100 1525 2785 4218 5318 6655 8568 |
| 0392 1501 3172 5018 6559 7750 9361 | 0243 1657 2803 4262 5396 6865 8918 |
| 0403 1926 3192 5401 6589 7866 9493 | 0248 1740 2828 4330 5405 6946 8976 |
| 0442 2061 3378 5487 6656 7887 9511 | 0317 1764 2912 4389 5504 7343 9074 |
| 0453 2067 3443 5757 6695 8024 9646 | 0449 1936 2917 4394 5597 7492 9102 |
| 0466 2093 3661 5796 6744 8061 9692 | 0457 2024 3008 4480 5673 7501 9131 |
| 0474 2197 3711 5907 6961 8167 9735 | 0577 2135 3074 4521 5712 7785 9182 |
| 0642 2219 3876 5974 7027 8216 9794 | 0578 2275 3153 4644 5714 7960 9342 |
| 0703 2221 3891 6138 7047 8272 9853 | 0943 2289 3284 4705 5778 8139 9833 |
| 0847 2496 4052 6161 7148 8385 | 0948 2382 3294 4729 5868 8155 |
| 0851 2654 4169 6261 7309 8423 | 1107 2454 3500 4768 6169 8217 |
| 1086 2743 4360 6372 7310 8629 | 1149 2615 3512 5031 6335 8252 |
| 1149 2913 4765 6406 7403 8793 | 1267 2724 3671 5129 6466 8341 |
| 1255 2935 4793 6407 7490 9030 | 1328 2753 3898 5212 6484 8347 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/04/23

| SWARNALAXMI SERIES Dr No:183 | DAY - LION SERIES Dr No:42 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948645 | 1st Prize Rs.50000/- 725999 |
| 2nd Prize Rs.7000/- 72300 | 2nd Prize Rs.7000/- 93991 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15504 26440 37617 37930 48138 | 14743 25109 25586 36603 47204 |
| 59301 61234 72743 83625 94532 | 58368 69767 71711 82645 82966 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0118 1847 2359 2608 2893 2960 3972 | 0380 1983 2889 3482 4173 4386 4826 |
| 5785 5893 9805 | 5650 8168 9068 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0263 0730 2776 3620 4264 5434 6039 | 0427 1433 2535 3717 4624 4673 6595 |
| 6270 7293 9467 | 6983 7429 8013 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1670 3253 4684 6236 7811 9256 | 0076 1102 3341 5189 6234 7531 9180 |
| 0171 1842 3466 4696 6335 7916 9304 | 0156 1128 3606 5240 6310 7648 9201 |
| 0247 1898 3641 4774 6399 8063 9305 | 0245 1475 3772 5266 6355 7747 9285 |
| 0306 2034 3697 4902 6447 8069 9399 | 0274 1596 3821 5349 6626 7937 9408 |
| 0309 2152 3714 4976 6573 8123 9461 | 0287 1680 3849 5480 6669 7983 9478 |
| 0328 2164 3860 5129 6582 8152 9714 | 0362 1889 4121 5500 6828 8094 9493 |
| 0512 2256 3968 5178 6603 8159 9729 | 0394 2294 4236 5501 6909 8172 9781 |
| 0599 2439 4077 5192 6655 8394 9799 | 0445 2312 4357 5539 7067 8174 9856 |
| 0619 2605 4116 5378 6657 8723 9866 | 0550 2414 4358 5554 7108 8451 9918 |
| 0773 2685 4152 5421 6689 8987 9918 | 0621 2482 4381 5569 7192 8584 9953 |
| 0957 2998 4355 5651 6851 9028 | 0647 2933 4395 5644 7207 8746 |
| 0968 3032 4392 5854 6927 9067 | 0728 3034 4586 5675 7330 8841 |
| 1165 3033 4541 6062 6936 9137 | 0812 3074 4628 5757 7343 8888 |
| 1224 3148 4563 6072 7221 9201 | 0923 3171 5131 6189 7411 9052 |
| 1325 3174 4683 6235 7720 9211 | 1023 3282 5147 6228 7419 9133 |

# సిబిఐ ఎదుటకు సునీత భర్త

లనం రేపింది. వివేకానంద రెడ్డి హత్య తరువాత అవినాష్ రెడ్డి తనకు అండగా నిలిచాడని ఆమె పేర్కొంది. కాగా షమీం ఆరోపణల నేపథ్యంలో సునితా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డి శనివారం నాడు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వచ్చారు. అక్కడి అధికారులను ఆయన కలిసి తనపైనా, తన భార్య, సోదరుడిపైనా వచ్చిన ఆరోపణలను ఖండించారు. వివేకానంద రెడ్డి రెండవ భార్య షమీం తమపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని, ఇందులో ఎలాంటి నిజాలు లేవని రాజశేఖర్ రెడ్డి సిబిఐ అధికారులకు వెల్లడించినట్లు సమాచారం. తన మామ వివేకానంద రెడ్డి 2019లో హత్యకు గురైతే ఇంతకాలం మిన్నకున్న షమీం ఇప్పుడు హఠాత్తుగా తమపై ఆరోపణలు, ఫిర్యాదులు చేయడం వెనుక రాజకీయ కారణాలు వున్నాయని ఆయన సిబిఐ అధి కారులకు చెప్పారని సమాచారం. అయితే సిబిఐ అధికారుల ఆదేశాల మేరకు రాజశేఖర్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి వచ్చారా...? లేదా ఆయన సొంతంగా తనకు తానుగా హాజరయ్యారా...? అనేది తెలియరాలేదు. రాజశేఖర్ రెడ్డి వాదనలు విన్న సిబిఐ అధికారులు ఆయనతో పాటు సునితా రెడ్డి, శివప్రకాష్ రెడ్డిలను మరోసారి విచారించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ విచారణ ఈ నెల 25వ తేదీ తరువాత సాగే వీలుందని సమాచారం. మరోవైపు వి వేకానంద రెడ్డి హత్య కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వరుసగా నాలుగవ రోజు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఉదయం పది గంటల సమయంలో సిబిఐ అధికారులు చంచల్‌గూడ జైలుకు వెళ్లి అక్కడ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను కస్టడీలోకి తీసుకుని మొదట వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం కోఠిలోని తమ కార్యాలయానికి తరలించి అక్కడ ఆరు గంటల పాటు విచారించి తిరిగి వైద్య పరీక్షలు చేయించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వివేకా హత్య కేసు లో కీలకంగా వ్యవహరించిన వారి గురించి, 40 కోట్ల రూపాయల సుఫారి గురించి ప్రశ్నించినట్లు సమాచారం. వీరి విచారణ సోమవారంతో ముగియనుంది. మరోవైపు ఇదే కేసులో సహ నిందితుడుగా వుండి హైకోర్టు నుంచి తాత్కాలిక ముందస్తు బెయిలు పొందిన కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధి కారులు శనివారం నాడు విచారించలేదు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదీ వరకు అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించాల్సి వుంది. అయితే మూడు రోజుల పాటు వరుసగా విచారణ తరువాత శనివారం నాడు సిబిఐ అధికారులు ఆయనకు విరామం ఇచ్చారు. ఆదివారం నాడు విచారిస్తారా...? లేదా...? అనేది కూడా ఇంకా తెలియరాలేదు.

# అంగరంగ వైభవంగా గంగా పుష్కరాలు

22వ తేదీనుంచి మే 3వ తేదీవరకూ జరిగే ఈ పుష్కరాలకాలంలో గంగోత్రి, గంగాసాగర్, హరిద్వార్, బద్రీనాథ్, కేదార్‌నాథ్, వారణాసి, రుషీకేశ్, అలహాబాద్ సంగంప్రయాగల్లో భారీ ఎత్తున జరుగుతాయి. యుపిలో ఈ పుష్కర ఉత్సవాలను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం భారీ ఏర్పాట్లుచేసింది. పెద్ద ఎత్తున శాంతిభద్రతల నిర్వహణకోసం భారీ పోలీస్ బలగాలను మోహరించింది. ఇతర అధికారులు సిబ్బంది మొత్తం పుష్కరవిధులకు నియమితులయ్యారు. కాశీలోని గంగా పుష్కరస్నానానికి 64 స్నానఘాట్‌లు ఏర్పాటుచేసారు. అన్నింటిలోనూ మణికర్ణికా ఘాట్ అత్యంతముఖ్యమైదని భావిస్తారు. మేషరాశిలో గురుసంక్రమణ స్థితినుంచే పుష్కరాలకు ప్రాధాన్యత ఏర్పడుతుంది. పుష్కరాలకాలంలో అన్ని నదుల్లో స్నానమాచరిస్తే సకల పాపాలనుంచి విముక్తిపొందుతారని ప్రతీతి. బ్రహ్మాది దేవతలంతా పుష్కరునితో సహా నదీజలాల్లో ప్రవేశిస్తారని చెపుతారు. రోజుకు 25 లక్షలవరకూభక్తులు గంగా స్నానం ఆచరిస్తారు. కనీసం కోటిమంది నిత్యం పూజలోనో, వ్రతంలోనో యజ్ఞంలోనో పితృకార్యంలోనో గంగను తలుచుకుంటూ ఉంటారని పండితులు చెపుతుంటారు. గంగా ఒడ్డున ఎన్నో నాగరికతలు పరిఢవిల్లాయి. గంగానదికి చాలాపేర్లుకూడా ఉన్నాయి. భగీరథ యత్నం వల్ల పుట్టినందున భాగీరథి అంటారు.జహ్ను ఉదరంనుంచి ఉద్భవించిందని జాహ్నవిగా కూడా పిలుస్తారు. కాశీనాథుడు కొలువుదీరిన పవిత్ర వారణాసి క్షేత్రంలో గంగాపుష్కరస్నానానికి 64 స్నానఘాట్‌లు ఉన్నాయి. అన్నింటిలోకి మణికర్ణిక ఘాట్‌ముఖ్యమైనది. బృహస్పతి మీనరాసిలో ప్రవేశించినపుడు అంటే వచ్చేనెల మూడవ తేదీ గంగాపుష్కరాలు ముగుస్తాయి. దక్షిణమధ్యరైల్వే ఈ పుష్కరాలకోసం 18 ప్రత్యేకరైళ్లను నడుపుతోంది.

## వారం - వర్జ్యం

**23-4-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
తదియ ఉ.08-04; రోహిణి రా.12-46
వర్జ్యం సా.04-26 ల 06-05
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** కుటుంబ సమస్యలుం టాయి. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** పనివత్తిడి ఉంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలుంటాయి. చర్చలు వాయిదా.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కన్య:** ఉద్యోగంలో ఒడిదుడుకులుం టాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. ఓర్పుతో ఉండండి.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** హోల్‌సేల్ వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగులకు ప్రశంసలు.

**కుంభం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రైతులు పండించిన ప్రతి గింజనూ కొంటాం

**-రైతులకు అందిస్తున్న ఐకేపీ సేవలు గొప్పవి**
**-త్వరలోనే మల్కపేట రిజర్వాయర్ అందుబాటులోకి**
**-కోనరావుపేట మరో కోనసీమగా చూస్తాం**
**-వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్‌బాబు**

కోనరావుపేట,ప్రభాతవార్త

రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలును వెంటనే



ప్రారంభించాలని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇప్పటికే మిగితా మండలాల్లో ప్రారంభించడం జరిగిందనీ, కోనరావుపేటలో కూడా ఎక్కడి వారు అక్కడే వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు.ఎందుకంటే ఈదురు గాలులు, ఆకాల వర్షాలతో కేంద్రాల్లో వరి ధాన్యం తడిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మరో యాభై రోజుల్లో మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసుకోని ,మండల రైతులకు అందు బాటులోకి వస్తుందన్నారు.మూడు ఫసల్‌కు నీరందేలా మల్కపేట రిజర్వాయర్ నిలుస్తుందన్నారు. కోనరావుపేట మరో కోనసీమగా త్వర లోనే చూస్తామన్నారు. నిరుపేద మహిళలకు డబుల్ బెడ్ రూంలతో పాటు దళిత బంధు పథకం అమలును పకడ్బందీగా చేస్తా మన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో ఐకేపీ సేవలందించడం గొప్ప విషయ మన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్త కుండా అన్ని సౌరకర్యాలు కల్పించా లన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్,సెస్‌వైస్ చైర్మన్ తిరుపతి, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీటీసీ చారీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఐకేపీఎం దేవరాజు,సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య ఫెస్టిన్ బీట్స్ అదుర్స్

**అబ్బురపరిచిన సాంస్కృతిక ప్రదర్శన**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :


జగిత్యాల పట్టణంలోని స్థానిక సుమంగళి గార్డెన్‌లో సూర్య గ్లోబల్ స్కూల్ హైస్కూల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంబరాన్నాంటాయి.నర్సరీ నుంచి హైస్కూల్ స్థాయి వరకు విద్యార్థులతో పాటుగా వారి పోషకులు ఈ వేడుకలను హాజరవడం వార్షికోత్సవానికే ప్రత్యేక పండుగ అనుభూతికి సాక్ష్యంగా నిలిచింది.ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులచే ప్రదర్శించిన పలు నృత్య,నాటిక,సాంస్కృతిక,కళా ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెట్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటుగా,విభిన్న రంగాల్లో సూర్య గ్లోబల్ రాణించాలని,మరింత ఉన్నత సాధించి,ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి తీస్తూ,నిరంతరం విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఏకైక విద్యాసంస్థ సూర్యగ్లోబల్ అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రశాంత్ రావు,హరి చరణ్‌రావు,రజితరావు,మౌనికరావు,సుమన్‌రావు,అజితరావు,హరి చరణ్‌రావుతో పాటు ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.మత సామర్యసాన్ని చాటే పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణంలో నూర్ మజీద్,ఈద్గా,జామా మజీద్,ఖిల్లా,పలు మజీద్‌ల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నాడని కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని ముందంజలో నడుపుతున్న సిఎం కెసిఆర్ ఓ మహానుభావుడని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మైనార్టీ నాయకులు, కౌన్సిలర్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమర జవానులకు కొవ్వొత్తులతో నివాళులు

జగిత్యాల,ప్రభాతవార్త :




జమ్ము అండ్ కాశ్మీర్‌లోని పూంచ్‌లో ఉగ్రవాదులు దాడిలో దేశ రక్షణ కోసం ప్రాణాలను విడిచిన అమర జవాన్లకు కొవ్వొత్తుల నివాళి ఘటించిన భారత్ సురక్ష సమితి నాయకులు.భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద వీర జవాన్లకు నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ జమ్ము అండ్ కాశ్మీర్ పూంచ్ ప్రాంతంలో భారత సైనికుల మీద జరిగిన తీవ్రవాద దాడిలో అమరులైన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,జనార్ధన్‌రెడ్డి,బండి సత్యనారాయణ,వేముల దేవరా జం,సిరిపురం గంగారాం,గండ్ర ప్రవీణ్‌రావు,బొందుకూరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నగేష్,నారేందుల శ్రీనివాస్,లక్ష్మినారాయణ,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,శిల గంగారాం,తునికి అంజన్న,సంపత్‌రావు,కొత్తకొండ బాలయ్య, రాపర్తి రవి,వనమాల సత్యనారాయణ,బడే శంకర్, లక్ష్మరెడ్డి, శ్రీరాములు,జిత్తవేణి అరుణ్‌కుమార్,కుర్మచలం సతీష్,బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

ఈ సమావేశానికి పార్టీ అసెంబ్లీ నియోజక కన్వీనర్ రాచర్ల సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా పార్టీ ఇంచార్జి పల్లె గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్, టైన్ ప్రెసిడెంట్ కోడి రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని శక్తి కేంద్రాల ఇంచార్జిలు వాటి బూత్ స్థాయిలో బిజేపి పార్టీని బలోపేతం విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. పార్టీ కట్టుబాట్లు నియమ నిబంధనల ప్రకారం పని చేసి పార్టీని పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల బిజేపి నాయకులకు, శక్తి కేంద్రాల ఇంచార్జీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బిజేపి పెద్దపల్లి పార్టమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, కో కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు కొయ్యల ఏమాజీ, పుల్లం తిరుపతి, కోయిల్కార్ గోవర్ధన్, రెవెళ్ళి రాజలింగు, రాజు లాల్ యాదవ్, మాసురజిని, మల్లేష్, బి. కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## క్రాంతిని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఆరెపల్లి క్రాంతికుమార్ తండ్రి రాజవీరు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరెపల్లి క్రాంతికుమార్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బీజేపీ నాయకులు సిరిసిల్ల చంద్రయ్య, కంది రాజిరెడ్డి, పత్తి ప్రభాకర్, ఆసరి రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాల్లోని ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటూ ప్రత్యేక పూజలు చేశారు. మాకొండూర్‌లో రంజాన్ వేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, నాయకులు పిట్టల మధు, శ్యామ్‌సన్, నెల్లి మురళి, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండలంలో వడగండ్ల వాన

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలో వడగండ్ల వాన పడటంతో నాచుపల్లి, హిమత్‌రావుపేట, రాంసాగర్,కొడిమ్యాల,వివిధ గ్రామాలలో పంట నష్టం జరిగింది. వరిపంట కోతకు వచ్చేసరికి గత మూడు రోజుల నుండి వర్షాలు పడుతుండటంతో ఆరుగాలం శ్రమించిన రైతులు పంటను కాపాడు కోవడానికి కష్టపడుతున్నారు.అధికారులు మండలంలో సర్వేచేసి నివేదిక ఇవ్వాలని కోరుతున్నారు.

## ముధోల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

ముధోల్, ప్రభాతవార్త :


ముధోల్ మండలంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా ఆచరించారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతనఉ గురించి మత గురువులు వివరించారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మతపెద్దలు సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ బంధువులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ వినోద్, ఎస్సై సాయికిరణ్ ఈద్గా, మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

దేశంలో విచిత్ర వాతావరణం నెలకొంది. ఓవైపు మండిపోతున్న ఎండలు, వేడిగాలులు, మరోవైపు విపరీతమైన మంచు కురుస్తుండడం, ఇంకోవైపు అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులతో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. సాధారణం కంటే మించి 45 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, సిక్కిం, జార్ఖండ్, పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలుక్రమేపీ పెరిగిఎండలు ఠారెత్తిస్తున్నాయి. ప్రజలు 10గంటలకు బయటకు రావాలంటే భయపడిపోతున్నారు. ఉష్ణోగ్రతల్లో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. వడదెబ్బకు పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. కానీ ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన మంచుకురుస్తోంది. బద్రీనాథ్ ఆలయ పరిసరాలన్నీ మంచుతో కప్పబడ్డాయి. బద్రీనాథ్ దేవాలయం దగ్గరమంచు దుప్పటిపరుచుకుంది. ఇక్కడ ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీలసెల్సియస్‌కు పడిపోవడం విశేషం. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పగలువిపరీతమైన ఎండలు కాస్తుండగా, సాయంత్రం అయ్యేసరికి మబ్బులు పట్టి అకాలవర్షాలు కురుస్తున్నాయి. ఇటువంటి భిన్నమైనవాతావరణ పరిస్థితులమధ్య ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దక్షిణభారతంలోనిఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో భానుడిప్రతాపం కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలోవరుసగా సాధారణంకంటే కనీసం5డిగ్రీలు ఎక్కువగాఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇది ఇలాఉండగా, తూర్పు, వాయువ్య భారతదేశంలో వచ్చే నాలుగురోజుల్లోన వడగాలులు వీచేఅవకాశాలున్నట్లు వాతావరణ విభాగం ప్రకటించింది. భారత్‌లో ఈనెల చివరివారం, మే, జూన్ నెలల్లో ఎండలు తీవ్రస్థాయిలో ఉండనున్నాయి. పోనుపోను వడగాల్పులు ఎక్కువరోజులు విరుచుకుపడతాయని, దానివల్ల నగరాలు ఉష్ణద్వీపాలుగా మారనున్నాయని వాతావరణశాఖ ప్రకటించింది.

# వచ్చే రోజుల్లో తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

పసిఫిక్ మహాసముద్రంలో లానినా ప్రభావం తగ్గి ఎల్‌నినో మొదలుకావడంతో ఈ ఏడాది వేసవి ప్రతాపం మరింత తీవ్రం కానుంది. తూర్పు, మధ్య రాష్ట్రాల్లో అధిక వేడిగాలుల రోజులు ఎక్కువగా ఉంటాయి. ఇందువల్ల అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ స్పష్టం చేసింది. దక్షిణ, వాయువ్య, ఉత్తర, తూర్పు భారత్‌ల్లోనూ సాధారణ స్థాయిని మించి ఉష్ణోగ్రతలు రికార్డుకానున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఇప్పటికే అగ్నిగుండాల్ని తలపిస్తున్నాయి. గత 122 సంవత్సరాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన నెలగా ఈ ఏడాది నిలిచింది. 2030నాటికి దేశంలో 16 కోట్ల నుండి 20కోట్ల మంది ప్రజలు ఏటా అధిక వేడిగాలులబారిన పడతారని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడిస్తోంది. దేశవ్యాప్తంగా 1990నుండి 2023 ఈనెల మొదటివారం నాటికి దాదాపు 30వేల మంది వడగాల్పుల కారణంగా మృత్యువాత పడ్డారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరిగింది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 40నుండి 45 డిగ్రీల వరకూ రికార్డవుతున్నాయి. దీంతో మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వారం రోజుల పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండ తీవ్రతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. పశ్చిమ బెంగాల్ బీహార్ రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల పాటు వేడి గాలులు వీయనున్నాయి. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా పశ్చిమ బెంగాల్, త్రిపుర తదితర ప్రాంతాలలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను వారం రోజుల పాటు మూతపడ్డాయి. ఢిల్లీలోనూ హీట్‌వేవ్ పరిస్థితులు కొనసాగుతున్నాయి. వాతావరణ స్టేషన్లలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే కనీసం ఐదారు డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఢిల్లీలోని సప్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40.6డిగ్రీలుగా నమోదవుతోంది. పంజాబ్, హర్యానాలో కూడా వేడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. హర్యానాలో 41.5 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో వేడి గాలులు వీస్తున్నాయి. రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని చండీఘడ్‌లో వేడితీవ్రత అత్యధికంగా 40 డిగ్రీలు రికార్డవుతోంది. రాజస్థాన్‌లోని చురులో అత్యధికంగా 42.2 డిగ్రీలు, బన్స్వారాలో 42.1 డిగ్రీలు, కరౌలీలో 41.4డిగ్రీలు, అల్వార్‌లో 41.9డిగ్రీలు, కోటాలో 41.3 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. మరోపక్క హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. మంచు వర్షాలు, శీతల గాలులు వీస్తున్నాయి. చమోలి జిల్లాలోని బద్రీనాథ్‌లో మంచు భారీగా కురుస్తోంది.



దీంతో ఆయా ప్రాంతాలన్నీ గడ్డకట్టిపోతున్నాయి. చమోలి జిల్లాతోపాటు, జోషిమట్‌లోని ఎత్తైన పర్వతశ్రేణులు, బద్రీనాథ్ ఆలయ ప్రాంతాలు మంచు దుప్పటితో కప్పబడ్డాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పర్వతశిఖరాల్లోనూ మంచు విపరీతంగా కురుస్తోంది. అయితే దిగువప్రాంతాల్లో అడపాదడపా కురుస్తున్న వర్షాలు రాబోయే చార్‌ధామ్ యాత్ర సన్నాహాలకు అడ్డంకిగా మారాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాలున్న చమోలి, రుద్ర ప్రయాగ్ జిల్లాల్లో మంచుగాలుల కారణంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఈ నెల 25న భక్తుల కోసం తెరుచుకోనున్న ట్రెక్ మార్గం కూడా ప్రస్తుతం హిమపాతంతో నిండిపోయింది. ఆయా ప్రాంతాల్లో కొన్ని గంటల్లోనే రెండు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. గంగోత్రి దగ్గర శీతల వాతావరణం నెలకొంది. అటు హిమాచల్‌ప్రదేశ్‌లోని లహోల్ స్పితి జిల్లాలో నాలుగు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. మంచు దుప్పటి కప్పేయడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈపరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగేఅవకాశంఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణం చోటు చేసుకుంటోంది. ఉదయం నుండి విపరీతంగా ఎండకాస్తే సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి మబ్బులుపట్టేసి జోరున వర్షం కురుస్తుంది. తెలంగాణలో వాతావరణం ఏ క్షణాన ఎలా మారుతోందనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు. మొన్నటి దాకా ఎండలు పెరుగుతూ ఉండగా, రెండు రోజులనుండి వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో ఉన్నట్టుండి వాతావరణం చల్లబడి వర్షం కురుస్తున్నది. నాలుగైదు రోజులుగా ఇదే పరిస్థితి. ఇదే సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువ నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 41 నుండి 45 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రత వల్ల ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 4గంటల మధ్య బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సిద్దిపేట్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లోన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కొన్ని చోట్ల వడగళ్ల వానలు కురుస్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల వడగళ్లు పడ్డాయి. ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో అత్యధికంగా 2 సెంటీమీటర్లు, మంచిర్యాలలో ఒక సెంటీమీటరు, హైదరాబాద్ జిల్లాలోని నాంపల్లిలో గరిష్టంగా 1.8 సెంటీమీటర్లు, బహదూర్‌పురలో 1.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాత్రి సమయాల్లో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇదే సమయంలో గరిష్టంగా భూపాలపల్లి జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. నిర్మల్, ఖమ్మం, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట్‌లో 43.9డిగ్రీలు, జగిత్యాలజిల్లా రాఘవ పేట్‌లో 43.8 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా కొమ్మరలో 43.3డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లిటిలో 43.2 డిగ్రీలు, భోరజ్‌లో 43.1డిగ్రీలు, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 43.1డిగ్రీలు, హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్‌లో 39.8 డిగ్రీలు ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. కాగా తెలంగాణలో మరో మూడు రోజుల పాటు సాధారణం కన్నా 3 నుండి 5డిగ్రీలవరకూ అధికంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశంఉందని మేనెలలో అయితే 44 నుండి 47 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే వీలుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిరోజులుగా ఎండలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం 9 గంటలకే సూర్యుడు భగభగమంటూ మండిపోతున్నాడు. ఎండలు విపరీతం అయ్యి, వేడి గాలులు వీస్తున్నాయి. ఈ మధ్య అత్యధికంగా ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒక్కప్రకాశం జిల్లానేకాదుకోస్తాంధ్ర వ్యాప్తంగా, రాయలసీమ జిల్లాలతో పాటుగా, తూర్పు తెలంగాణలో వేడి బాగా పెరిగింది. చాలాచోట్ల 43డిగ్రీలకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతోంది. ఇది ఇలాఉండగా, పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం దట్టంగా మంచుఅలుముకుంటోంది. దీంతో ఇది శీతాకాలమా లేక వేసవి కాలమా అన్న డైలమాలో పడ్డారు. మంచు కమ్మేయడంతో నరసాపురం-సఖినేటిపల్లి రేవు మధ్యరాకపోకలు తరచూ నిలిచిపోతున్నాయి. జాతీయ రహదారిపై కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం 5.30 నుండి 8 గంటల వరకూ మంచుతో నిండిపోతుంది. లైట్లువేసుకుని వాహనదారులు ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే ప్రాంతంలో 10 గంటలు దాటిన తర్వాతనుండి భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. వేడిగాలులు వీయడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. దీనికి తగినట్లుగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దాని దక్షిణకోస్తా ప్రాంతాల్లో వేడిగాలులువీచే అవకాశంఉందని వాతావరణశాఖ తెలిపింది. ముఖ్యంగాశ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలకు హీట్‌వేవ్ హెచ్చరికలను ఐఎండీ జారీచేసింది. ఇదేసమయంలో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలు, రాయలసీమ ప్రాంతంలో 38 నుండి 43 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ●

# మరో 'మహా' డ్రామా!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

మహారాష్ట్రలో తుఫాను ముందటి ప్రశాంతత నెలకొని ఉన్నదా? తాజా పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇదే అనుమానం కలుగుతుంది. ఎన్సిపిలో కీలకనేత అయిన అజిత్ పవార్ బిజెపిలో చేరబోతున్నారనీ, ఆయన నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడానికి సన్నాహాలు జరుగుతున్నాయనీ ఇటీవల వ్యాపించిన కొన్ని ఊహాగానాలు మహారాష్ట్రలోనేగాక దేశ రాజకీయాలలో సైతం పెనుసంచలనమే సృష్టించినా, హఠాత్తుగా చల్లబడ్డాయి. అయితే అనుకోకుండా సమాచారం బహిర్గతం కావడం, వ్యూహాలు బయటకు పొక్కడంతో తాత్కాలికంగా ఆ ప్రయత్నాలు వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఎన్సిపి అధినేత, మరాఠా యోధుడైన శరద్‌పవార్ ఈ వ్యవహారంలో అంత 'సీరియస్'గా కనిపించకపోవడం కూడా అందరిలో అనేక అనుమానాలు రేకెత్తిస్తోంది. అజిత్ బిజెపిలోకి వస్తారనే సమాచారం వ్యాపించిన వెంటనే ముఖ్యమంత్రి షిండే కూడా కొంచెం తడబడినట్లు కనిపించింది. తాను ముఖ్యమంత్రి కావడానికి శివసేనలోనే చీలికతెచ్చిన నేతగా షిండే కొంత అపఖ్యాతి గతంలోనే మూటకట్టుకున్నారు. అయినా కానీ ముఖ్యమంత్రి పదవిదక్కింది, అదేచాలు అనుకొని సంతృప్తిగా ఉన్న సమయంలో అజిత్ రూపంలో ముంచుకొస్తున్న తుఫాను ఆయన్ని మరింతగా కలవరపరచింది. అందుకే ఆ తడబాటు. అజిత్ నిజంగా బిజెపిలో చేరితే ముఖ్యమంత్రి పదవి తన నుంచి జారిపోయి ఆయన ఒడిలోపడుతుంది. అది అందరికి తెలిసిన విషయమే. ఆ కారణంగానే షిండేలో అంత తడబాటు. శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేపై తిరుగుబాటు చేసి, ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించిన ఏక్‌నాథ్ షిండే, మరో 15మంది ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడనున్నదనీ, సుప్రీంకోర్టు తీర్పు రేపో, మాపో రానున్నదనీ తెలిసిన నేపథ్యంలో ప్రభుత్వం పడిపోకుండా ఉండేందుకు బిజెపి ఎన్సీపీకి గాలం వేసిందనీ, పవార్ పార్టీలోని ఒక వర్గం దాని కోసమే ఎదురు చూస్తున్నదనీ ప్రచారమైంది. బిజెపి వేస్తున్న ఎర విషయం శరద్‌పవార్‌కు తెలుసునని, అజిత్‌కు ఆయన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయనీ కొందరు భావిస్తున్నారు. అదే నిజమైతే, శివసేన-బిజెపి ప్రభుత్వం స్థానంలో ఎన్సీపి-బిజెపి ప్రభుత్వంఏర్పటవుతుంది. థాకరేతో కలిసి కూటమిలో ఉండడం కంటె బిజెపితో చేతులు కలిపితే ఉండే ప్రయోజనం ఎక్కువే గనుక అలా జరిగినా ఆశ్చర్యపోనక్కరలేదు. అజిత్ సహా ఎన్సీపిలోని పలువురు సీనియర్ నేతలపై ఈ మధ్య సిబిఐ, ఇడి కన్ను కూడాపడింది. దేశంలో ఇప్పు దున్న పరిస్థితుల్లో ఇడి, సిబిఐ కన్నుపడిందంటే వారికి మూడినట్లే భావించాలి. అందుకే ఆ సమస్య రాకుండా పలువురు ఎన్సీపి నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. కానీ పూర్తిగా బిజెపిలో చేరడం కంటె ఒక చీలిక వర్గంగా ఏర్పడి బిజెపికి మద్దతు ఇస్తే ప్రభుత్వం పడిపోకుండా ఉంటుందనీ, అలా తమకు కూడా ప్రయోజనం కలుగుతుందనీ ఎన్సీపి నేతలు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. బిజెపికి ఎన్సీపి మద్దతు అవసరమూ ఉంది, ఎన్సీపికి బిజెపి సహకారమూ అవసరముంది. ఉభయులు పరస్పరం ఆధారపడ్డారు గనుక ఇక చేతులు కలపడం ఒక్కటే మిగిలి ఉంది. అది ఎప్పుడు ఎలా జరుగుతుందన్నది కొద్దిరోజుల్లోనే తేలవచ్చు. శరద్‌పవార్ కూడా బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారనే వార్తలు కూడా ఈమధ్య వ్యాపించాయి. దానికి కారణం కూడా దర్యాప్తు సంస్థలే. మహారాష్ట్రలో ప్రతిపక్షాన్ని మరింత బలహీనం చేయడానికి కంకణం కట్టుకొన్న బిజెపి సందర్భానుగుణంగా ప్రయోగించే అస్త్రాలు ఏ పార్టీవారికైనా కలవరాన్నే కలిగిస్తాయి. ఇప్పుడు ఆవంతు ఎన్సీపికి రావడంతో ఆ పార్టీ నుంచి ఎవరు ఎప్పుడు జంప్ అయినా ఆశ్చర్య పోనక్కరలేదు. అది శరద్‌పవార్ అయినా, అజిత్ పవార్ అయినా ఒక్కటే. అజిత్‌పవార్ బిజెపితో చేతులు కలిపితే తాము ప్రభుత్వంలో ఉండబోమని శివసేన షిండేవర్గం ప్రతినిధి సంజయ్ సిర్సాత్ ప్రకటన చేశారు గానీ దానిని ఎవరూ అంతగా పట్టించుకొన్నట్లులేదు. ప్రభుత్వంలో గాని, కూటమిలోగాని షిండే వర్గం లేకపోతే నిజానికి బిజెపికి వచ్చిన నష్టం ఏమీ లేదు. ఏదైనా నష్టం ఉంటే అది షిండేవర్గానికే. ప్రభుత్వంలో లేనిపక్షంలో షిండే పరిస్థితి చాలా బలహీనమవుతుంది. వెంటనే దర్యాప్తు సంస్థల దృష్టి కూడా పడుతుంది. దానికంటె పడుతూ లేస్తూనైనా ప్రభుత్వంలో కొనసాగడమే మంచిదనుకుంటారు. అలా అవసరం షిండేకే ఎక్కువ గనుక, ఆయన వర్గం చేసే ప్రకటనలు అంతగా ప్రభావం చూపవనే చెప్పాలి. అదానీ-మోడీ వ్యవహారంలో విపక్షాల వాదనతో శరద్‌పవార్ ఇటీవల విభేదించడం కూడా అనుమానాలకు తావిస్తోంది. అజిత్ వర్గం ఈ నెల8న కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో జరిపిన కీలక భేటీకి శరద్‌పవార్ ఆశీస్సులు ఉన్నాయనీ, ఆయన అనుమతి లేకుండా అజిత్ ఒక్కఅడుగు కూడా ముందుకు వేయరనీ పరిశీలకులు భావిస్తున్నారు. షిండే శివసేన కంటె అజిత్ ఎన్సీపి గ్రూపువల్లే బిజెపికి ఎక్కువ లాభం గనుక పావులు అటువైపే చురుకుగా కదులుతున్నాయని కూడా తెలుస్తోంది. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు బిజెపికి కీలకం గనుక, అవి పూర్తి కాగానే మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు సంభవించవచ్చని అంతా భావిస్తున్నారు. కానీ సుప్రీం కోర్టు తీర్పు ఈ లోగానే వచ్చేట్లయితే ముందుగానే ఆ పరిణామాలు కూడా సంభవించవచ్చు. ఏదిఏమైనా బిజెపి, ఎన్సీపీ పొత్తు ఖాయమనే గట్టిగా వినిపిస్తోంది. ప్రభుత్వం నిలబడాలంటే అంతకంటె మార్గం లేదు. అజిత్ వర్గం బిజెపికి మద్దతు ప్రకటిస్తే మరికొన్ని రాజకీయ పరిణామాలు కూడా సంభవిస్తాయి. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండగా, ఈ మార్పులు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తున్నాయో చూడాలి. ●



అజిత్‌పవార్

# అంతర్గత ఆధిపత్యపోరు!

సూడాన్

**గన్ని మోహన్**

ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఇపుడు తిరుగుబాటు జ్వాలలు రగిలిపోతున్నాయి. ప్రభుత్వంపై నిరసన జ్వాలలు పెల్లుబికిపోతున్నాయి. ఈనెల 15వ తేదీ నుంచి రగులుతున్న హింసాకాండలో 400మందికిపైగా పౌరులు మృతిచెందారు. ఈ యుద్ధకాండతో భయపడుతున్న ప్రజలు భద్రతకోసం సమీపదేశాలకు తరలిపోతున్నారు. కొందరైతే సురక్షిత స్థావరాలకు పరుగులు తీస్తున్నారు. ఉత్తరాన ఈజిప్టు, ఈశాన్యంవైపు ఎర్రసముద్రం, తూర్పువైపున ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న సూడాన్ దేశంలో దక్షిణాన దక్షిణ సూడాన్‌కూడా ఉంది. సైనిక నాయకత్వంలో ఉన్న ఈ ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఆధిపత్యం కోసం పోరాటం జరుగుతోంది. సూడాన్ రాజధాని ఖర్టూమ్‌తో సహా దేశవ్యాప్తంగా ఇపుడు ఈహింసాకాండ చెలరేగిపోయింది. చకీలక ప్రాంతాల్లో పారామిలిటరీఫోర్స్ అయిన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ సభ్యులు, సూడాన్ సైన్యం మధ్య ఈఘర్షణలు తారాస్థాయికి చేరాయి. 2021వ సంవత్సరంలో జరిగిన తిరుగుబాటునుంచి కౌన్సిల్ ఆఫ్ జనరల్స్ పాలనలో ఉన్న సూడాన్‌లో ఇద్దరు మిలిటరీనేతల కేంద్రంగా వివాదం ప్రారంభం అయింది. వీరు సూడాన్‌ప్రస్తుత అధ్యక్షుడు ఆర్మీచీఫ్ జనరల్ అబ్దెల్ పత్తా అల్ బుర్హాన్ అయితే ఉప అధ్యక్షుడు ఆర్ఎస్ఎఫ్ చీఫ్‌జనరల్ మహ్మద్ హమ్దాన్‌డగాలో. వీరిద్దరిమధ్యనే ఇపుడు ఈ ఆధిపత్యపోరు నడుస్తోంది. డగాలోను ఆయన సన్నిహితులు హెమెడ్తీగా కూడా పిలుచుకుంటారు. సూడాన్‌లో ప్రజాప్రభుత్వ ఏర్పాటుప్రతిపాదనలపై ఇద్దరునేతలు విభేదించడమే ఇపుడు ఈ హింసాకాండకు నిదర్శనం. లక్షమందితో బలంగా ఉన్న ఆర్ఎస్ఎఫ్‌ను సైన్యంలో విలీనం చేయాలనే ప్రతిపాదన తర్వాత సైన్యాధ్యక్షుడిగా ఎవరు ఉండాలనేది కూడా ఇపుడు ఈ హింసాకాండకు మూలమైంది. దేశవ్యాప్తంగా ర్యాపిడ్ సపోర్ట్‌ఫోర్స్‌ను మొహరించడం ఎప్పటికైనా సైన్యానికి ముప్పేనని భావించిన అధ్యక్షుడు ఈ విభాగాన్ని ముందు సైన్యంలో విలీనంచేసే ప్రక్రియకు మద్దతుపలికారు అనుకున్నదే తడవుగా తన విశేష అధికారాలతో ఆర్ఎస్ఎఫ్ విలీనానికి కసరత్తులు మొదలవడంతోనే ఒక్కసారిగా హింసాకాండ చెలరేగింది. శక్తివంతంగా మారుతున్న ఆర్ఎస్ఎఫ్ మరింత శక్తివంతం కావడం ప్రస్తుత అధ్యక్షుడికి ఎంతమాత్రం ఇష్టంలేదు. 2013లో ఆవిర్భవించిన ఈవిభాగం డార్ఫర్‌లో తిరుగుబాటు దారులతో క్రూరంగాపోరాడి అప్రతిష్టపాలైన జాంజవీద్ మిలీషియా మూలాలు ఆర్ఎస్ఎఫ్‌లో ఉన్నాయని ఇప్పటికీ ప్రస్తుత సైనిక అధికారులు విశ్వసిస్తారు. ఆర్ఎస్ఎఫ్‌ను శక్తిగా మార్చడంలో జనరల్ దగాలో విశేషకృషిచేసారు. యెమెన్, లిబియా వివాదాల్లోను జోక్యంచేసుకోవడం, సూడాన్‌లోని కొన్ని బంగారుగనులపై ఆధిపత్యం సాధించడంతో ఇపుడు ఆర్ఎస్ఎఫ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అయితే సంస్థపై మానవ హక్కుల ఉల్లంఘనకు కూడా పాల్పడుతున్నదన్న ఆరోపణలున్నాయి. 2019లో 120మంది ఆందోళనకారులను సామూహికంగా హత్యచేసిందన్న అభియోగాలు ఈ ఆరెస్సెఫ్ ఎదుర్కొంటోంది. ఈ విభాగం సైన్యంలో విలీనమైతే తప్ప దేశరక్షణ, జాతీయభద్రతకు ముప్పు తప్పదని అక్కడి ప్రభుత్వపాలకులు పేర్కొంటున్నారు. సూడాన్‌కు సుదీర్ఘకాలంపాటు అధ్యక్షుడిగాపనిచేసిన ఒమర్ ఆల్ బషీర్ పదవినుంచి వైదొలిగిన తర్వాత ఈ ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి. బషీర్‌ను పదవి నుంచి దించేసేందుకు ఆనాడు సూడాన్‌లో సైన్యం తిరుగుబాటుచేసింది. ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూడాన్‌ప్రజలు డిమాండ్‌చేస్తూ వస్తున్నా అత్యంత పాశవికంగా ఉద్యమకారులను అణిచివేస్తున్నారు. ఓవైపు సైన్యం, మరోవైపు ఈ ఆరెస్సెఫ్ రెండూ కూడా తమవంతు కృషిచేసాయి. ఇపుడు ఆధిపత్యం కోసం ఈ రెండు విభాగాలమధ్య ఏర్పడిన అగాథంతో వచ్చిన హింసాకాండ ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది. తిరుగుబాటుతో 2021 అక్టోబరులో వచ్చిన ప్రభుత్వం తిరుగుబాటుతో కుప్పకూలింది. ఆ తర్వాతనుంచి జనరల్‌బుర్హాన్, జనరల్ దగాలోల మధ్య ఆధిపత్యపోరు తీవ్రతరమైంది. ఇద్దరిమధ్య సయోధ్య కుదర్చాలన్న ప్రయత్నాలకుకూడా గండిపడింది. సయోధ్యకు యత్నించిన దౌత్యవేత్తలే అయోమయంలో పడిపోయారు. పైగా ఇపుడుతాజాఘర్షణల్లో 400 మంది చనిపోగా మరో 3500మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారు. సూడాన్‌లో జరుగుతున్న యుద్ధంగల్ఫ్ దేశాలతోపాటు ఇతర ఆఫ్రికాదేశాలకుసైతం ముప్పుగా అంతర్జాతీయ రాజకీయ పరిశీలకులుపేర్కొంటున్నారు. ఇపుడు ఆర్ఎస్ఎఫ్ కీలకమా? లేక సూడాన్ మిలిటరీ ముఖ్యమా అన్నఅంశాన్ని పక్కనపెడితే 4.57 కోట్ల జనాభా ఉన్న ఈదేశం ఇపుడు రాజకీయ అస్థిరతకే కాకుండా ఆర్థికసుస్థిరతను కూడా కోల్పోతోంది. మధ్య ఆఫ్రికా రిబిప్లక్, ఛాద్, ఈజిప్టు, ఎరిత్రియా, ఇథియోపియా, లిబియా దేశాల సరిహద్దు తోఉన్న ఈదేశం ఇపుడుపూర్తిగా అస్థిరతకు లోనుకావడం పొరుగుదేశాలపై ఎక్కువప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు. వీటికితోడు హెమిడ్తిపై అనేకఅవినీతి ఆరోపణలుకూడా ఉన్నాయి. సూడాన్‌లో ఉన్న బంగారపు గనులనుంచి భారీమొత్తంలో అక్రమపద్ధతుల్లో బంగారం ఎగుమతులుచేసుకుని భారీసంపదను కూడబెట్టారన్న ఆరోపణలున్నాయి. అధికారిక డిప్యూటీగా సుదీర్ఘకాలంకొనసాగుతున్న ఈతడుసూడాన్ పాలనామండలి అధ్యక్షుడిగా రావాలన్న ధృఢసంకల్పంకూడా తోడవడంతో ప్రస్తుత అధ్యక్ష, డిప్యూటీల మధ్యపోరునడుస్తోంది. ఈపోరులో దేశప్రజలు సమిధల వుతుండటం ఆందోళనకలిగించే అంశం. ఈపోరుపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయసంస్థలు తక్షణ జోక్యంచేసుకోవాలి. పరిస్థితిని పునఃసమీక్షచేసిఇరువర్గాల మధ్యసయోధ్య కుదర్చని పక్షంలో రాజకీయంగాను మరింత సంక్షోభం ఎదుర్కొనడంతోపాటు దేశంలోవిధ్వంసకాండ మరింత పెరిగిపోతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



సూడాన్

# వర్గ ఉద్యమాలే కులవివక్షకు అడ్డుకట్ట!

**బొల్లిముంత సాంబశివరావు**

కుల సమస్యపై అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ వైఖరిపై అనేక అవాస్తవమైన విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో కులవ్యవస్థ పునాది కమిటీ, కులవ్యవస్థకు అడ్డుకట్ట ఎలా జరుగుతుంది అన్నది అవగాహన చేసుకుందాం. కులవివక్షత, అంటరానితనం, కుల అణచివేత ఇప్పుడే కనుగొన్నట్లు కొందరు భావిస్తున్నారు. కులసమస్య పరిష్కారం కాకుండా దేశంలో సమస్యలు పరిష్కారం కావని, ముందుగా కుల వ్యతిరేకత పోరాటాలు చేయాలని, ఆ తర్వాత మాత్రమే వర్గపోరాటాలు చేయాలని కొందరు మార్క్సిజానికి, అంబేద్కరిజాన్ని జోడిస్తేనే నేటి వ్యవస్థ మార్పు సాధ్యమవుతుందని మరికొందరు, దానికి అనుగుణంగానే లాల్, నీల్ జెండాలు ఐక్యం కావాలని చెబుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు ఆర్థిక అసమానతలు ఎలా దోహదం చేశాయి అన్న విషయాలను గుర్తించడంలో కొన్ని కమ్యూనిస్టు శ్రేణులు, కులపోరాటవాదులు విఫలమవుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు దారితీసిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు ఏమిటన్నది పరిశీలన చేయడం చాలాఅవసరం. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత సమాజంలో కులం ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. అదిమ సమాజం చివరి దశ ముందువర్ణాలు, వర్ణాలు, కులాలు లేని పరిస్థితుల్లో వర్ణవిభజన, కుల విభజనకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? ఆ కాలంలో ఆర్యులు సింధు నది పరివాహక ప్రాంతమైన పంజాబ్‌లో ప్రవేశించి తూర్పు గంగానది మైదాన ప్రాంతపు వైపు వచ్చారు. మొదట వీరు దేశదిమ్మర్లుగా ఉన్నారు. అప్పటికే ఆ ప్రాంతంలో ద్రవిడ తెగలున్నాయి. భూప్రాంతాల ఆధిపత్యం కొరకు ఆర్యులు, ద్రావిడుల మధ్య యుద్ధాలు జరిగాయి. యుద్ధాలలో గెలిచిన తెగ ఓడిపోయిన తెగప్రజలను మొదట చంపివేశారు. ఆ తర్వాత యుద్ధంలో ఓడిపోయిన ద్రావిడులను బానిసలుగా చేసుకున్న ఆర్యులు వారిని ఊరికి దూరంగా ఉంచారు. వారిని అంటరానివారిగా చూశారు. నిప్పు కనిపెట్టడం, వ్యవసాయం నేర్చుకోవడంతో తమ బానిసలుగా ఉన్నవారి చేత వ్యవసాయం చేయించి ఆర్యులు అదనపు ఉత్పత్తిని పొందారు. ఆవిధంగా శ్రమదోపిడీ ప్రారంభమై బానిస యజమానిగా, బానిస సమాజానికి పునాది ఏర్పడింది. వ్యవసాయం స్థిరమైన వృత్తిగా ఏర్పడటం, ఉత్పత్తిపెరగడంతో తెగలమధ్య యుద్ధాలు తీవ్రమైనాయి. సమాజం యుద్ధం చేసేవాళ్లుగా విభజింపబడింది. గణపతి యుద్ధ నాయకుడు అయ్యాడు. గణవ్యవస్థ విచ్ఛిన్న దశలో తనకు తాను రాజుగా గణపతి ప్రకటించుకున్నాడు. క్రమంగా బానిస సమాజం ఏర్పడింది. బానిస సమాజ ఏర్పాటుకు భూమి కోసం యుద్ధాలు కారణం అయ్యాయి. బానిస సమాజంలో వర్ణవిభజన జరిగింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా సమాజం విభజించబడింది. హిమాలయ పర్వతప్రాంతంలో అనేక తెగలకు చెందిన పర్వత ప్రాంతవాసులను నిషాదులుగా పిలిచేవారు. వర్ణ వ్యవస్థకు బయట ఉన్నవీరిని, వీరి ప్రాంతాలను కూడా ఆర్యులు ఆక్రమించుకుని తమ సేవకులుగా చేసుకుని పంచములుగాస్థానం కల్పించారు. సమాజంలో తమస్థానాలను సుస్థిరం చేసుకోవడానికి పురోహితవర్గం, యుద్ధవీరుల వర్గం ఐక్యం అయ్యారు. రాజుని దేవుడుగా పురోహితవర్గం అభివర్ణిస్తే, పురోహితున్ని పవిత్రుడిగా రాజు పేర్కొన్నారు. వర్ణ విభజనకు ఆర్థిక అంశాలే పునాదిగా ఉన్నాయి. రాజు భూమికి అధిపతిగా ఉన్నారు. బ్రాహ్మణుడు సమాజం చేత గౌరవం పొంది అన్నిటినీ పొందాడు. వైశ్యుడు వ్యాపారం ద్వారా డబ్బు సంపాదించాడు. సమాజానికి అవసరం అయిన ఉత్పత్తులు సృష్టించే శూద్రులకు మాత్రం వాటిపై హక్కు ఉండదు. ఆర్థికంగా సంపన్నులై, అపార పశుసంపద కలిగిన వారికి మాత్రం వైశ్యులలో స్థానం కల్పించారు. దీన్ని గమనిస్తే ఆర్థిక అవసరాల ప్రాముఖ్యంగా ఏర్పడినదే వర్ణవ్యవస్థ. వర్ణవిభజన వ్యవస్థను పరిరక్షించడానికి కట్టుదిట్టమైన అణచివేత, మతపరమైన విధానాలు ప్రవేశపెట్టారు. వర్ణవిభజనను వ్యతిరేకిస్తే కఠినమైన శిక్షలు తప్పవని, మరో జన్మలో కూడా నీచంగా జన్మిస్తారని నరకం తప్పదని శూద్రవర్గాన్ని భయపెట్టారు. బానిస సమాజంలో ఏర్పడిన వర్ణవిభజన దాని నుంచి వృత్తిపరమైన విభజన జరగగా, ఆ వ్యవస్థ చివరి దశలో శూద్ర వర్ణానికి చెందిన కొన్ని శాఖలు ఫ్యూడల్ సమాజంలో భూమి కాపలాదారులుగా, అజమాయిషీదారులుగా మారారు. ఈ వృత్తిదారుల నుంచే కాపు, కమ్మ, రెడ్డి, రాజు, ఎస్సీ కులాలుగా ఏర్పడ్డాయి. కుల విభజనను ఫ్యూడల్



వర్గం ఆమోదించింది. కమ్మ, రెడ్డి, కాపు, క్షత్రియ కులాలుక్రమంగా భూమిని, ఉత్పత్తి పరికరాలను తమ ఆధీనంలోకి తెచ్చుకుని ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెంది శూద్రవర్గంలో అగ్రకులాలుగా మారారు. నేడు అగ్రవర్ణాల కన్నా ఈ కులాలకు చెందిన వారు ఆర్థికంగా, రాజకీయంగా పట్టుసాధించి రాష్ట్రంలో పాలక వర్గాలుగా మారారు. ఈ అగ్రకులాల్లో కూడా కమ్మ, రెడ్డి, కులాల ఆధిపత్యం ఎక్కువగా ఉంది. ఇందుకు ఆర్థిక సంబంధాలేకారణం. ఈ పరిణామక్రమాన్ని గమనిస్తే వర్ణవిభజన నుంచి ఫ్యూడల్ సమాజంలో కులవ్యవస్థ ఏర్పాటు జరిగిందనే వాస్తవం వెల్లడవుతున్నది. అగ్రవర్ణాలు, శూద్రవర్ణ ప్రజలను ఊరికి దూరంగా పెట్టినట్టే ఎస్సీ కులాలను అగ్రకులాల వారు ఊరికి దూరంగా ఉంచారు. కొంతభూమి, పశువులు, వృత్తిపరికరాలు కలిగిన యాదవ, గౌడ, చాకలి, మంగలి కులాలను గ్రామంలోనే ఉండనిచ్చారు. కుల దొంతరను ఫ్యూడల్ వర్గం ప్రోత్సహిస్తూ తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఉన్నది. కులవ్యవస్థకు, కుల అణచివేతకు చారిత్రక కారణాలను విస్మరించి భూస్వామ్య వర్గ, పాలకవర్గాల ప్రయోజనాలకు అనుకూలమైన విధంగా కుల సమస్యపై ప్రచారం చేస్తూ భారత కమ్యూనిస్టు ఉద్యమంపై కొందరు విషపూరిత ప్రచారం చేస్తున్నారు. కుల వ్యతిరేక పోరాట అవగాహనలో అంబేద్కర్ ఆలోచనకు, ఉమ్మడికమ్యూనిస్టు పార్టీ ఆలోచన, మధ్య కుదరని అంశాలు చాలాఉన్నాయి. అంబేద్కర్‌ల కుల వ్యత్యాసాలకు, కులవివక్షకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. దాన్ని అందరూ అంగీకరిస్తారు. ఈ విషయంలో విభేదాలు లేవు. కుల వివక్ష, కుల అణచివేత ఎలా తొలుగుతుంది అన్ని విషయంలో కమ్యూనిస్టులకు అంబేద్కర్‌కు మధ్య విభేదం ఉంది. కులవ్యవస్థ ఫ్యూడల్ సమాజం సృష్టిని, కుల అణచివేతకు అదే కారణమని, ఫ్యూడ్యల్ వ్యవస్థను కూలద్రోయడం ద్వారానే కుల వివక్షపోతుందని అంబేద్కర్ గుర్తించలేదు అందుకే భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదు. కుల వివక్ష వ్యతిరేక పోరాటాలకే ఆయన పరిమితమైనారు. కమ్యూనిస్టు పార్టీ అర్థఫ్యూడల్ వ్యవస్థే. కులాల ఏర్పాటుకు కారణమని, ఆ వ్యవస్థను కూలద్రోయటం ద్వారానే కుల అణచివేతను, వివక్షను ఆపగలమని చెప్పి, అందుకు భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాలు చేపట్టింది. తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంలో కులాలను విస్మరించి గ్రామీణపేదలు అందరూ ఐక్యమై నైజాం నవాబుకి, జమీందార్లకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టి, పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసుకుని ఫ్యూడల్ వర్గాలు పట్నాలకు పరుగులు పెట్టేలా చేసి, అన్నివర్గాల పేదలు తలఎత్తుకు తిరిగేలా చేసిన వర్గ పోరాటాల ద్వారానే కులసమస్యకు పరిష్కారంఉందనే వాస్తవం వెల్లడించింది. ఇలాంటిపోరాటాలు జరిగిన ప్రాంతాలలో పేదల మధ్య కులఅంతరాలు తగ్గాయి. కొన్ని ప్రాంతాల్లో దళితుల్లో ఏర్పడిన రాజకీయ చైతన్యం వర్గ ఉద్యమాల ద్వారా వచ్చిందే. భారత సామాజిక వ్యవస్థ అర్థవలస, అర్థఫ్యూడల్ వ్యవస్థ గ్రామీణప్రాంతంలో నేటికీ ఫ్యూడల్ సంబంధాలు బలంగా ఉన్నాయి. వివక్షకు ఎక్కువగా గురవుతున్నది ఇక్కడే. పాలకవర్గాలు కుల వైరుధ్యాలను పెంచుతూ నేటి వ్యవస్థను కాపాడుతూ వస్తున్నారు. అందువలన అర్థఫ్యూడల్ వ్యవస్థను కూలదోసి దున్నేవానికే భూమి సాధించుకున్నప్పుడే కుల వివక్షత ఆగుతుంది. అంబేద్కర్‌వాదులుగా ప్రచారం చేసుకునే కొందరు కుల పోరాటాన్ని ముందుకు తెస్తున్నారు. దీని అర్థం అగ్రకులాల, దళిత కులాల మధ్య జరిగే పోరాటంలో ఎవరో ఒకరు విజయం సాధించాలి. ఇది పరస్పర మారణకాండకు దారితీస్తుంది. ఇది కుల సమస్యకు పరిష్కారమే కాదు. అంబేద్కర్ ఇలాంటి కుల పోరాటం చేయాలని చెప్పలేదు. లాల్, నీల్ జెండాలు ఐక్యంకావాలనే నినాదం కొందరు ముందుకు తెచ్చారు. ఇందులో సిపిఐ, సిపియం పార్టీలు గొంతు కలపటమే ఆశ్చర్యంగా ఉంది. కుల సమస్యతోపాటు దేశ సమస్యలు పరిష్కారం కావాలంటే మార్క్సిజానికి, అంబేద్కరిజాన్ని జత చేయాలని, అందుకు లాల్, నీల్ శక్తులు ఐక్యం కావాలంటున్నారు. మార్క్సిజం, అంబేద్కరిజం పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు. భావపరంగా వీటి మధ్య ఐక్యత సాధ్యంకాదు. వ్యవస్థ వ్యతిరేక పోరాటంలో కలిసివచ్చే శక్తులతో కమ్యూనిస్టుపార్టీ ఐక్య సంఘటన నిర్మిస్తుంది. ఇందులో నీల్‌శక్తులు కూడా భాగస్వామ్యం కావచ్చు. ఐక్యతకు, ఐక్యకార్యాచరణకు మధ్య తేడాఇది. దీనికి సిపిఐ, సిపిఐ(యం) పార్టీ ఏమి చెబుతాయి. లాల్, నీల్ ఐక్యత అంటే మార్క్సిజం సిద్ధాంతం ఒక్కటే. దేశ సమస్యలకు, కుల సమస్యకు పరిష్కారం కాదనిచెప్పటమే కదా! అంటే మార్క్సిజం సిద్ధాంతంపై సిపిఐ, సిపియం పార్టీలకు పూర్తివిశ్వాసం లేకపోవటమే కదా. సరైనదిశలో వర్గపోరాటాలు జరిగినప్పుడు కులసమస్యపై మార్క్సిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు రాలేదు. వర్గపోరాటాల నుండి కమ్యూనిస్టు పార్టీ దూరంకావడం వలనే కుల సమస్యపై కమ్యూనిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు వస్తున్నాయి. ఈ ధోరణులకు అడ్డుకట్ట వేయాలంటే వర్గఉద్యమ నిర్మాణం జరగాలి. ●

# గుజరాత్‌లో ఆప్‌నేత యువరాజ్‌సింగ్ జడేజా అరెస్టు



**అహ్మదాబాద్, ఏప్రిల్ 22:** గుజరాత్‌పోలీసులు పేపర్‌లీక్ కుంభకోణానికి సంబంధించి ఆప్ నాయకుడు యువరాజ్‌సింగ్ జడేజాను అరెస్టుచేసారు. ఉద్యోగ నియామకాల పరీక్షల్లో డమ్మీ అభ్యర్థులను పంపించి పరీక్షలు కొనసాగించేందుకు యత్నించారన్న ఆరోపణలపై జడేజా కోటిరూపాయలు ముడుపులు స్వీకరించారన్న ఆరోప ణలపై ఆయన్ను గుజరాత్ పోలీసులు అరెస్టుచేసారు. జడేజా గతంలో అనేక ప్రశ్నాపత్రాల కుంభకోణాలను బట్ట బయలుచేసారు. రాష్ట్రప్రభుత్వం ఆధ్వ ర్యంలో నిర్వహించే పరీక్షల్లో జరిగే లోపాలు, అవకతవకలు, అవినీతిని బట్టబయలుచేసారు. ఉద్యోగ నియామకాల్లోను, అందుకు సంబంధించి నిర్వహించేపరీక్షల్లో జరిగే మొత్తం అవినీతి తంతును ఆయన ప్రశ్నించినందుకే అరెస్టుచేసారని ఆయన సన్నిహితులు ప్రత్యారోపణలుచేసారు. డమ్మీ అభ్యర్థులను నియమించి పరీక్షలు రాయించే నియామక పరీక్షల్లో అవకతవకలను బయటపెట్టకుండా ఉండేందుకు యువరాజ్‌సింగ్ జడేజా కోటిరూపాయలు ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. భావనగర్‌జిల్లాలో జరిగిన ప్రభుత్వ నియామకాలపరీక్షలు, బోర్డు పరీక్షలకు సంబంధించి ఆదినేత ఈ ముడుపులు స్వీకరించినట్లు పోలీసులు చెప్తున్నారు. జడేజాతోపాటు ఆయన ఇద్దరు బావమరుదులు, మరో ముగ్గురిని కూడా ఈకేసులో నిందితులుగా నమోదుచేసారు. పరీక్షల్లో డమ్మీ అభ్యర్థులను పంపించి రాయించేందుకు వీలుగా పెద్ద ఎత్తున కుంభకోణాలుజరిగాయి. డమ్మీ అభ్యర్థులుకనిష్టంగా 25 వేల చొప్పున ఇచ్చినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు.

# పదిలక్షలకుపైగా భారతీయులకు వీసాలు

## అమెరికా విదేశాంగప్రతినిధి డొనాల్డ్ లూ

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** భారతీయులకు ఈ ఏడాది అమెరికా సుమారు పదిలక్షలకుపైగా వీసాలు మంజూరుచేసేందుకు నిర్ణయించింది. బైడెన్ యంత్రాంగం భారతీయుల్లో మేధావులను, ప్రతిభావంతులకు పెద్దపీట వేస్తోంది. వీటిలో అత్యధికంగా విద్యార్థులకు మంజూరుచేసే వీసాలు కూడా అధికంగా ఉన్నాయి. అమెరికా విదేశాంగశాఖ అసిస్టెంట్ సెక్రటరీ దక్షిణ, మధ్య ఆసియా విభాగాలకు



ప్రతినిధి అయిన డొనాల్డ్ లు కూడా ఇటీవలే ఈ విషయాన్ని స్పష్టంచేసారు. వర్క్ వీసాలకు ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. హెచ్‌1బి, ఎల్ వీసాలు ఎక్కువ ఇస్తామని చెప్పారు. ఐటి వృత్తినిపుణులు భారత్‌నుంచి అమెరికాకు కోరుతున్న వీసాల్లో ఇవే అధికంగా ఉన్నాయి. హెచ్‌1బి వీసాతో అమెరికా కంపెనీలు విదేశీ ఉద్యోగులను నియమించుకునేందుకు ఆస్కారం కలుగుతోంది. అయితే వీరిని కేవలం ప్రత్యేకవిభాగాల్లో నైపుణ్యం ఉన్నవారికి మాత్రమే వర్తింపచేస్తారు. టెక్నాలజీపరంగా నిపుణులైనవారికి హెచ్‌1బితో ద్వారాలు తెరుస్తున్నారు. భారత్‌చైనా వంటి దేశాలనుంచి వేలాదిమందిని ఎక్కువగా అమెరికా కంపెనీలు ప్రాధాన్యతనిస్తున్నాయి. ఈ ఏడాదికూడా పదిలక్షలకుపైగా వీసాలను ప్రాసెస్‌చేస్తున్నట్లు అమెరికా వలసల విభాగం అధికారులు చెపుతున్నారు. ఎక్కువగా వలసవీసాలు, విద్యార్థి వీసాలే ఉన్నాయని లూ వెల్లడించారు. మొత్తం అన్ని స్టూడెంట్ వీసాలను ఈ వేసవిలోనే క్లియరించేస్తామని ఆయన చెప్పారు. మొదటిసారి వీసా అభ్యర్థులకు సుదీర్ఘకాలం వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తోంది. బివన్ (బిజినెస్)బి2 టూరిస్టు కేటగిరీల్లో కూడా వెయిటింగ్‌పీరియడ్ పెరుగుతోంది. అమెరికాకు వస్తున్న విదేశీ విద్యార్థుల్లో సంఖ్యాపరంగా భారత్‌నుంచి ఎక్కువమంది ఉన్నారు. భారత్ రెండోస్థానంలో ఉంది. అలాగే ప్రస్తుతం హెచ్1బి, ఎల్ కేటగిరీ వీసాలనుకూడా క్లియర్‌చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ వీసాలు 60 రోజులకు మించని కాలవ్యవధిలో క్లియర్ అవుతున్నాయి. అలాగే అమెరికాలో కూడా దేశీయ వీసా రెన్యువల్ దరఖాస్తులను సత్వరమే క్లియర్‌చేస్తున్నామని, వీరంతా కూడా స్వయంగా హాజరు కావాల్సిన అవసరాన్ని కూడా తగ్గిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు లక్షమందికిపైగా అమెరికన్లు భారత్‌లోనివసిస్తున్నారని, భారత్ అమెరికాలమధ్య దౌత్యబంధం, వాణిజ్య పరస్పర మైత్రీబంధం మరింత పటిష్టంగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈసందర్భంగా లూ మాట్లాడుతూ తనకు భారత్‌లో కూడా ఎంతోమంది స్నేహితులున్నారని, ప్రవాసభారతీయులతో తనకు మంచి సంబంధాలున్నాయన్నారు.



# వెయ్యికి పైగా యుద్ధఖైదీలతో మునిగిన నౌక

## 81 యేళ్లకు ఆచూకీ లభ్యం!

**టోక్యో, ఏప్రిల్ 22:** రెండో ప్రపంచ యుద్ధ సమయంలో వెయ్యికి పైగా యుద్ధ ఖైదీలను తరలిస్తుండగా మునిగిపోయిన ఓ జపాన్ నౌక ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది. ఫిలిప్పీన్స్‌లోని లుజోన్ ద్వీప తీరంలో దక్షిణ చైనా సముద్రంలో 4 వేలకు పైగా మీటర్ల లోతులో ఎస్‌ఎస్ మాంటెవీడియో మారు నౌక ఆచూకీ లభించినట్లు ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఆస్ట్రేలియా సమీపంలోని పపువా న్యూగినియాలో పట్టుబడిన వెయ్యికిపైగా యుద్ధఖైదీలు, పౌరులతో కూడిన ఓ జపాన్ నౌక 1942 జూన్ 22న అప్పటి జపాన్‌ఆక్రమిత హైనాన్ ద్వీపానికి బయల్దేరింది. అయితే మిత్రరాజ్యాలకు చెందిన పౌరులను తీసుకెళ్తోందన్న విషయం తెలియని ఓ అమెరికా జలాంతర్గామి జులై 1న దాడి చేయడంతో ఈ నౌకమునిగిపోయింది. ఈ ఘటనలో 979 మంది ఆస్ట్రేలియాతో సహా 14 దేశాలకు మొత్తం 1080 మంది జలసమాధి అయ్యారు. ఆస్ట్రేలియా సముద్ర చరిత్రలో అత్యంత విషాదకరమైన ఘటన ఇది. ఈ క్రమంలోనే మునిగిపోయిన ఈ నౌక ఆచూకీని కనుగొనాలనే డిమాండ్ మొదలైంది. ఆస్ట్రేలియా రక్షణశాఖ, పురావస్తు విభాగం, సైలెంట్ వరల్డ్ ఫౌండేషన్‌లు కలిసి నెదర్లాండ్‌కు చెందిన సముద్ర సర్వే సంస్థ ఫుగ్రో సాయంతో ప్రత్యేక మిషన్‌ను నిర్వహించాయి. అత్యాధునిక పరికరాలు వినియోగించాయి. ఎట్టకేలకు ప్రమాదం జరిగిన 81 యేళ్ల తరువాత దక్షిణ చైనా సముద్ర గర్భంలో నౌక ఆచూకీ లభ్యమైంది. దేశ సేవ చేసిన వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామన్న తమ నిబద్ధతను ఇది చాటుతుందని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ పేర్కొన్నారు.

# సీఎం సీటుకోసం 2024 వరకు ఎందుకు వేచి చూడాలి?

## ఎన్సీపి నేత అజిత్ పవార్

**ముంబయి, ఏప్రిల్ 22:** ముఖ్యమంత్రి పదవి కోసం ఎన్సీపి 2024 వరకు ఎందుకు వేచి చూడాలని, ఇప్పుడు కూడా ఈ పదవిని పొందడానికి సిద్ధంగా ఉన్నామని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత అజిత్ పవార్ షాకింగ్ కామెంట్లు చేశారు. అజిత్ తన మద్దతుదారులతో బిజెపిలో చేరతారననే ఊహాగానాలు నేపథ్యంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. బిజెపితో కలవడంపై అజిత్ పవార్‌తో పాటు ఎన్సీపి చీఫ్ శరద్‌పవార్ కూడా కొట్టిపారేశారు. అయినప్పటికీ ప్రచార మాత్రం ఆగడం లేదు. ఇలాంటి సమయంలో అజిత్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీనికి తోడు పార్టీ సమావేశానికి గైర్హాజరయ్యారు. ముఖ్యమంత్రి పదవిపై మీడియాప్రతినిధి ప్రశ్నించగా అజిత్ స్పందించారు. మీరుసిఎం కావాలనుకుంటున్నారా? అని ప్రశ్నించగా వందశాతం అనుకుంటున్నానని సమాధానం చెప్పారు. 2004లో ఎన్సీపి, కాంగ్రెస్ కలిశాయని, తమ పార్టీ 71, కాంగ్రెస్ 69 సీట్లు గెలుచుకున్నాయని అప్పుడు ప్రతి ఒక్కరు కూడా తమదే ముఖ్యమంత్రి పదవి అనుకున్నారని గుర్తు చేశారు. కానీ పదవులపై ఢిల్లీలో నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ సిఎం పదవి తీసుకుని తమకు ఉప ముఖ్యమంత్రి ఇచ్చిందని చెప్పారు. ఆ తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలవడంతో ఆ పార్టీ నేతనే ముఖ్యమంత్రి అయ్యాచని చెప్పారు. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో సిఎం పదవి కోసం పోటీ పడతారా అని ప్రశ్నించగా 2024 వరకు వేచి చూడటం ఎందుకని, ఇప్పుడు కూడాఆ పదవి పొందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాగా అజిత్‌పవార్‌సిఎం కోరికపై ఉద్ధవ్ థాకరే వర్గంశివసేన నేత సంజయ్‌రౌత్‌స్పందించారు. అజిత్‌చాలా యేల్లుగా మహారాష్ట్ర రాజకీయాల్లో ఉన్నారని, సిఎం పదవికి ఆయన అర్హుడని సిఎం కావడానికి ఎవరు ఆసక్తి చూపించరు? పవార్ సిఎం కావడానికి సమర్థుడు. చాలాయేళ్లుగా రాజకీయాల్లో ఉన్నాడు. మంత్రిగా పనిచేశాడు. అధికసార్లు డిప్యూటీసిఎంగా ఉన్నచరిత్ర ఉంది. ఎవరైనా సిఎం కావానుకోవడం సహజం.అని వ్యాఖ్యానించడం. అతను తనకోరికను మొదటిసారిమాత్రమే వ్యక్తం చేయడంలేదని, అతనికి నా శుభాకాంక్షలు అన్నారు.

# వచ్చే యేడాది గగన్‌యాన్ ప్రయోగం

## - అంతకుముందు మానవ సహిత గగన్‌యాన్
## - రీయూజబుల్ పరిశోధనలతో రాకెట్ నిర్మాణాలు
## మరింత తేలిక : ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరి కోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాత వార్త** అంత రిక్ష ప్రయో గాలు ఎక్కువ సంఖ్యలో చేపట్టడానికి రీయూ జబుల్ పరిశోధనలు ఉపయోగకరంగా ఉన్నాయని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆయన పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత మీడియా సెంటర్‌లో మాట్లాడారు. ఇటీవల బెంగళూరు సమీపంలో హెలికాప్టర్ ప్రయోగం రీయూజబుల్ రాకెట్ల తయారీకి ఊతమిచ్చిందన్నారు. అంతరిక్షం నుంచి క్షేమంగా వ్యోమగాములు దిగి రావడానికి కూడా ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఇస్రోతో పాటు ఎన్‌ఎస్‌ఐఎల్ పరస్పర అవగాహనతో రీయూజబుల్ రాకెట్ల నిర్మాణం జోరందుకుంటుందని ఛైర్మన్ చెప్పారు. శనివారం నాటి ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతం కావడం వల్ల సింగపూర్ దేశానికి చెందిన శాటిలైట్లను అంతరిక్షంలో ప్రవేశపెట్టామని చెప్పారు. నాలుగవ దశలో అమర్చిన ఉపకరణాలు కూడా త్వరలోనే భూకేంద్రాలకు సహకరిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఆయన మాట్లాడుతూ గగన్‌యాన్‌కు సంబంధించి విస్తృతమైన పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ఏడాది జూన్‌లో శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ పరీక్షలకు సంబంధించిన ఒక ప్రయోగం ఉంటుందన్నారు. అనంతరం మనుషులు లేకుండా మానవ రహిత ఉపగ్రహ ప్రయోగం కూడా గగన్‌యాన్‌కు ముందు చేపడతామన్నారు. 2024లో వ్యోమగాములతో పాటు గగన్‌యాన్ ఖచ్చితంగా ప్రయోగిస్తామని, భారత భారీ రాకెట్ ఎల్‌విఎం3 ద్వారా ఈ ప్రయోగం ఉంటుందని చెప్పారు. త్వరలోనే సూర్య పరిశోధనలకు ఆదిత్య ఎల్1, చంద్ర పరిశోధనలకు చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగాలతో పాటు జిఎస్‌ఎల్‌వి రాకెట్ ద్వారా నావిగేషన్ సేవల కోసం నావిక్ ఉపగ్రహం ప్రయోగిస్తున్నామన్నారు. ఈ ఉపగ్రహ ప్రయోగం తర్వాత సెల్‌ఫోన్లకు మార్గం చూపించే సాంకేతిక పరిజ్ఞానం మరింత అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో పలు పిఎస్‌ఎల్‌విలు, ఎస్‌ఎస్‌ఎల్‌విలు షార్ నుంచి షార్ నుంచి ప్రయోగిస్తామని చెప్పారు. ఈ ప్రయోగాలతో పాటు తమిళనాడులోని కులశేఖర పట్టణంలో చిన్న రాకెట్ల ప్రయోగాలకు రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని సిద్ధం చేసుకుంటామని సోమనాథ్ తెలిపారు. ఎన్‌ఎస్‌ఐఎల్ సిఎండి డి.రాధాకృష్ణన్ మాట్లాడుతూ సింగపూర్ శాటిలైట్ల ప్రయోగం విజయవంతం కావడానికి సహకరించిన ఇస్రోకు కృతజ్ఞతలు తెలిపారు. ఇస్రో ఇస్తున్న సహకారాన్ని ఆయన కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని కమర్షియల్ ఉపగ్రహ ప్రయోగాలను కూడా చేపడతామని పేర్కొన్నారు. మిషన్ డైరెక్టర్ ఎస్‌ఆర్ బిజు తన ప్రసంగంలో తమ కలలకు రెక్కలొస్తున్నాయని, అందరూ కలిసి సమష్టిగా పనిచేస్తూ భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతాన్ని నిరూపిస్తున్నామని చెప్పారు. ఈ రాకెట్ ప్రయోగంలో శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు సహకరించిన విధానానికి ఆయన ఎంతో సంతోషం ప్రకటించారు. ముఖ్యంగా నూతనంగా నిర్మించిన పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనంలో చకచకా పనులు పూర్తి చేయడానికి షార్ అధికారి ఆర్.వెంకటరామన్, ఇతర శాస్త్రవేత్తలు సహకరించినట్లు చెప్పారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్, యుఆర్‌ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకరన్, ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. శనివారం మిట్టమధ్యాహ్నం పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగం జరిగిన నేపథ్యంలో ఎండ వేడికి సందర్శకులు అల్లాడిపోయారు.

షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ గతంలోలాగా మరీ క్రిక్కిరిసిపోలేదు. ఎండ దెబ్బకు ఈ సారి సందర్శకుల సంఖ్య తక్కువైనప్పటికీ పలుచోట్ల షామియానాలు వేశారు. గొడుగుల నీడలో రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. రాకెట్ ప్రయోగాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీహరికోటలో శనివారం అడుగడుగునా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒకవైపు సందర్శకులకు అవకాశాలు కల్పిస్తూనే మరోవైపు షార్ యాజమాన్యం భద్రతపై కూడా దృష్టి పెట్టింది. గత రెండు ప్రయోగాల తర్వాత ఇస్రో ఛైర్మన్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

# మోడీ పర్యటన వేళ

## ఆత్మాహుతి దాడి బెదిరింపులు

## కేరళలో హైఅలర్ట్

**తిరువనంతపురం, ఏప్రిల్ 22:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేరళ పర్యటనకు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేఇపంది. ప్రధాని పర్యటన సమయంలో ఆత్మాహుతి దాడులు జరుపుతామంటూ ఓ బెదిరింపు లేఖ రావడంతో



కేరళ పోలీసులు అప్రమత్త మయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయానికి గతవారం ఈ బెదిరింపు లేఖ రాగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం. మోడీ కోచి పర్యటనలో ఆత్మాహుతి దాడులు చేస్తామంటూ ఆ లేఖలో బెదిరించారు. దీంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ ఆ లేఖను అదనపు డైరెక్టర్ జనరల్ టికె వినోద్‌కుమార్‌కు అందించారు. దీంతో ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తు చేపట్టింది. అయితే ప్రధాని మోడీ పర్యటన సమయంలో భద్రతా ప్రొటోకాల్స్‌పై ఎడిజిపి జారీ చేసిన ఉత్తర్వులు మీడియాకు లీక్ అవడంతో ఈ లేఖ విషయం బయటకొచ్చింది. ఈ బెదిరింపు లేఖపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రాష్ట్రంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు ఎడిజిపి జారీ చేసిన ఉత్తర్వులు మీడియాకు లీక్ అవడం కూడా వివాదాస్పదమైంది. దీనిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మురళీధరన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లేఖ నేపథ్యంలో ప్రధాని కేరళ పర్యటనపై అనిశ్చితి నెలకొంది. అయితే షెడ్యూల్ ప్రకారమే అన్ని కార్యక్రమాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రన్ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోడీ ఏప్రిల్ 24 కేరళకు రానున్నారు. కోచిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరువనంతపురం చేరుకుంటారు. అక్కడ రాష్ట్ర తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మోడీ జెండా ఊపి ప్రారంభించనున్నారు.

# బెంగాల్‌లో మళ్లీ ప్రజ్వరిల్లిన హింస

## యువతి హత్యాచారంపై ఆగ్రహించిన గ్రామస్తులు

**కోల్‌కత్తా, ఏప్రిల్ 22:** పశ్చిమబెంగాల్‌లో మళ్లీ హింసప్రజ్వరిల్లింది. కాలియాగంజ్‌ప్రాంతంలో ఒక యువతిని అత్యాచారంచేసి హత్యచేయడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. యువతి మృతదేహాన్ని గ్రామస్తులు శుక్రవారం గుర్తించి పోలీసులకు ఫిర్యాదులుచేయడంతోపాటు భారీ ఆందోళనకు దిగారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. మరింతగాపోలీసు బలగాలను ఆప్రాంతంలో మొహరించారు. రాష్ట్ర బిజెపి చీఫ్ బాలూర్‌ఘాట్ ఎంపి సుకాంత మజుందార్ ఆప్రాంతాన్ని సందర్శించారు. బాధితురాలికుటుంబాన్ని కదూఆ పరామర్శించారు. ఈసంఘటనలో పోలీసులు దర్యాప్తుచేయడంలో తమ అసమర్థత బయట పెట్టుకున్నారన్నారు. టిఎంసిని విమర్శించేందుకు బిజెపి ఇదొక అస్త్రంగా వినియోగిస్తోంది. పోలీసులు తమను బాధితురాలి కుటుంబాన్ని కలిసేందుకు సైతం అనుమతించడంలేదని ఆయన ఆరోపించారు. పోలీసులు ఈ సంఘటనను అణిచివేసి దారిమళ్లించే యత్నాలుచేస్తున్నారని, బాధితురాలి మృతదేహాన్ని అత్యంత హేయ కరమైన పరిస్థితుల్లో ఉంచారని ఆయన ఆరోపించారు. పోలీసులు




ప్రకటన విడుదలచేస్తూ తాము మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నామని, సాక్ష్యాలు తారుమారుకాకుండా ఉండేందుకే ఈ చర్యలుచేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి జాప్యంలేకుండా పోస్టుమార్టం నిర్వహించేందుకు నిర్ణయించామని చెప్పారు. ఉత్తర దినాజ్‌పూర్‌జిల్లాలో కాలియాగంజ్‌పట్టణంలోని చెరువుకట్టవద్దయువతి మృతదేహం లభించడంతో పోలీసులకు ఫిర్యాదులుచేసారు. అప్పటికి కొన్నాళ్లుగా యువతి మిస్సింగ్‌కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. వెనువెంటనే పోలీసులు స్పాట్‌కు చేరుకుని శవాన్ని పోస్టుమార్టంకు తరలించారు. పోస్టుమార్టం సత్వరమే పూర్తిచేసేందుకుగాను మృతదేహాన్ని పరిరక్షించామని, సాక్ష్యాలు మిస్‌కాకుండా అన్ని జాగ్రత్తలుతీసుకున్నట్లు దినాజ్‌పూర్‌ఎస్‌పి సానా అక్తర్ వెల్లడించారు. అదేవిధంగా జాతీయ బాలల హక్కులపరిరక్షణ సంస్థకూడా ఇందుకు సంబంధించి రాష్ట్రపోలీసులకు సర్క్యులర్‌జారీచేసింది. సంస్థ చీఫ్‌ప్రియాంక్ కనుంగో కార్యాలయంనుంచి ప్రకటన వెలువడింది. ఎన్‌సిపిసిఆర్‌చీఫ్ ఆప్రాంతానికి తమ బృందంతో స్వయంగా చేరుకుంటారని అక్కడ తమ బృందం స్వయంగా దర్యాప్తుచేస్తుందని తెలిపారు,. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తర దినాజ్‌పూర్‌కలెక్టర్లు తమ సర్క్యులర్‌పై స్పందించడంలేదని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదంటే నిందితులను కఠినంగా శిక్షించాల్సిందేనన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 12,183, మృతులు 32

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,81,877

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12,183కేసులు నమోదయ్యాయి. మృతి 32 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,81,877కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,72,256మంది కోలుకోగా 66,170మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుత న్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,258కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,60,499కి చేరగా, 80,06,032మంది వరకు కోలుకున్నారు. 1,48, 497మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,80,553కి చేరింది. అందులో 67,90,669మంది కోలుకున్నారు. 71,741 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,088కి చేరింది.అందులో 40,41,677 మంది కోలుకున్నారు.



# చార్‌ధామ్ యాత్ర ప్రారంభం!

**డెహ్రాడూన్, ఏప్రిల్ 22:** దేవ్‌భూమిగా పరిగణిస్తున్న ఉత్తరాఖండ్‌లోని ఛార్‌ధామ్ యాత్రకు భక్తులు తాకిడి ప్రారంభం అయింది. 22వ తేదీనుంచి చార్‌ధామ్ యాత్ర సందర్శనకు ప్రభుత్వం అనుమతించడంతో పవిత్ర స్థలాలైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బదరీనాథ్ పవిత్ర మందిరాలను సందర్శించేందుకు దేశవ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్‌నుంచి నవంబరువరకూ తెరిచి ఉంచే ఈ ఆలయాలు తర్వాత శీతాకాలం నుంచి మూసివేస్తారు. యమునోత్రినుంచి ప్రారంభం అవుతున్న ఈ యాత్ర గంగోత్రి ఆ తర్వాత కేదార్‌నాథ్, చివరకు బద్రీనాథ్‌తోముగుస్తుంది. రోడ్డు, హెలికాప్టర్ సర్వీసుల్లోకూడా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లుచేసింది. కొందరు యాత్రీకులయితే కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు దోధామ్ యాత్రను కూడా నిర్వహిస్తారు. యమునోత్రి దేవాలయం గంగానిధి ఒడ్డున ఉత్తరకాశి జిల్లాలో ఉంటుంది. గంగోత్రి రుద్రప్రయాగజిల్లాలో ఉంటుంది. కేదార్‌నాథ్, బదరీనాథ్ యాత్రల్లో బదరీనాథ్ విష్ణుమూర్తి ప్రతిరూపంగా పరిగణిస్తుంటారు. అయితే 22వ తేదీ గంగోత్రి, యమునోత్రి ఆలయాలు తెరుస్తుంటే కేదార్‌నాథ్, 25వ తేదీ, బద్రీనాథ్ అలయం27వ తేదీనుంచితెరుస్తారు. అయితే మౌలికవసతుల కల్పనకు మంచు అడ్డంకిగా మారింది. బద్రీనాథ్‌కేదార్‌నాథ్‌పర్వతప్రాంతాల్లో విపరీతంగా మంచుకురిసింది. లోయప్రాంతాలను వర్షం ముంచెత్తింది. ఈ ఆలయాలు కొలువుతీరిన ఛమోలీ, రుద్రప్రయాగ్‌జిల్లాల్లో మంచు, వర్షం, అతిశీతల గాలులు ఉష్ణోగ్రతలను తగ్గించేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మంచుకారణంగానే భక్తులకు యాత్ర మార్గంలో ఇక్కట్లు మరింతపెరగనున్నట్లు అంచనా. అందుకే అత్యధికులు కేదార్‌నాథ్‌బద్రీనాథ్‌లతోనే సరిపెట్టుకుంటుంటే మరికొందరు హెలిసర్వీసులతో సత్వరమే సందర్శించి తిరుగుముఖం పట్టేందుకు ప్రయత్నాలుచేసుకుంటున్నారు.

# అధికారిక బంగ్లాను ఖాళీ చేసిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన అధికారిక బంగ్లాను ఖాళీ చేశారు. లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన నాటి నుంచి గత రెండు దశాబ్దాలుగా 12 తుగ్లక్ లేన్ బంగ్లాలో ఉంటున్న రాహుల్ ఇటీవల తనకు సంబంధించిన కొన్ని వస్తువులను తల్లి సోనియా గాంధీ అధి కారిక నివాసమైన 10 జనప థ్‌కు తర లించారు. ఈ క్రమం లోనే సోదరి ప్రి



యాంకా గాంధీతో కలిసి రాహుల్ తన నివాసానికి వెళ్లారు. మిగతా వస్తువులను తీసుకుని బంగ్లా తాళాలను లోక్‌సభ సెక్రటేరియట్‌కు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇకపై రాహుల్ తన తల్లితో కలిసి జనపథ్‌లో ఉండనున్నారు. రాహుల్ అధికారిక బంగ్లాను ఖాళీ చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ దేశమే రాహుల్ గాంధీకి ఇల్లు. ఆయన ప్రజల గుండెల్లో ఉన్నారు. ఆయనకు ప్రజలతో ఉన్న అనుబంధం విడదీయరానిది. కొందరు ఆయనలో కుమారుడిని చూసుకుంటారు. మరికొందరు అన్నలా భావిస్తారు. రాహుల్ ప్రతి ఇంటి మనిషి ప్రతి ఒక్కరూ ఆయన కుటుంబసభ్యులే. అందుకే ఇప్పుడు యావత్ దేశం రాహుల్ జీ, నా ఇల్లే మీ ఇల్లు అని అంటోంది అని కాంగ్రెస్ తమ అధికారికి ట్విటర్ ఖాతాలో రాసుకొచ్చింది. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడటంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. నిబంధనల ప్రకారం అనర్హత వేటు పడిన సభ్యులు అధికారికి నివాసాన్ని నెలరోజుల్లోగా ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 12 తుగ్లక్‌లేన్‌లోని అధికార బంగ్లాను ఏప్రిల్ 22 లోగా ఖాళీ చేయాలంటూ రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆయన తన నివాసాన్ని వీడారు. మరోవైపు జైలు శిక్ష తీర్పుపై రాహుల్‌కు సూరత్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దిగువ కోర్టు విధించిన శిక్షపై స్టే ఇవ్వాలంటూ ఆయన వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. దీంతో ఆయన గుజరాత్ హైకోర్టు లేదా సుప్రీంకోర్టుకు వెళ్లే యోజనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# మూడు ప్రాంతాల్లో మోడీ సుడిగాలి పర్యటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వచ్చే సోమ మంగళవారాల్లో వరుస పర్యటనలతో బిజీగా గడుపుతారు. 36 గంటల్లో 5300 కిలోమీటర్లమేర ప్రయాణించనున్నారు. రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతంలోని ఏడు నగరాల్లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించినున్నట్లుప్రధాని పర్యటన షెడ్యూలును అధికారులు శనివారంప్రకటించారు. సోమవారం ఉదయం మోడీ ఢిల్లీనుంచి మధ్యప్రదేశ్‌కువెళతారు. అక్కడినుంచి కేరళ చేరతారు. తర్వాత డామన్ డయ్యూ దాద్రా నాగర్ హవేలీలో పర్యటించి తిరిగి మంగళవారం ఢిల్లీచేరుకుంటారని అధికారులు వెల్లడించారు. ప్రధాని తొలుత ఢిల్లీనుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖుజురహోకు చేరాతారు. అక్కడినుంచి రేవాకువెళ్లి జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత తిరిగి ఖజురహో వెళతారు. అక్కడినుంచి 1700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోచి వెళ్లి యువమ్ సదస్సులోప్రధాని పాల్గొంటారు. మంగళవారం ఉదయం కోచినుంచి ఆయన 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరువనంతపురం చేరుకోనున్నారు. అక్కడ ఆయన కేరళలో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపనున్నారు.పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. కేరళ పర్యటన ముగించుకుని ప్రధాని 1570 కిలోమీటర్లదూరంలో ఉన్న సల్విస్సా చేరుకుంటారు. అది డామన్ డయ్యూ ద్వీపం ప్రాంతంలో ఉంటుంది. అక్కడ నమో మెడికల్‌కళాశాల సందర్శనతోపాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. అక్కడినుంచి డామన్ చేరుకుని డేవ్కాసీఫ్రంట్‌ను ప్రారంభించనున్నారు. పర్యటన ముగించుకుని సూరత్‌మీదుగా తిరిగి ఢిల్లీ చేరుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారికేసులు

## 68.64 కోట్లకు పెరిగిన బాధితులు - 68.59 లక్షలమంది మృతులు

**జెనీవా, ఏప్రిల్ 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉపవేరియంట్లు, ఉపకారకాలతో ప్రేరేపితమైన కేసులు మరింతగా నమోదవుతున్నాయి. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి మొత్తం 68.64 కోట్లమందికి వైరస్‌సోకి 68.59 లక్షలమంది చనిపోయారు. మరో 39,522 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.89 కోట్లకుపైగా పెరిగితే వారిలో 2.05 లకోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతంఅవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6435 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6639 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.27 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.62 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,654 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.85కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,157 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.15 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,75,373 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

# విద్వేష రాజకీయాలతో విభజనకు కుట్రలు - బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కతా, ఏప్రిల్ 22:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం సంచలన ఆరోపణలు చేశారు. కొందరు నాయకులు ద్వేషపూరిత రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశం కోసం అవసరమైతే ప్రాణాలు అర్పిస్తాను. కానీ దేశ విభజనను మాత్రం అనుమతించను. రాష్ట్రంలో జాతీయ పౌర పట్టికను అనుమతించను. రాజకీయ ప్రత్యర్థులు, టిఎంసిపై విరుచుకుపడుతున్న కేంద్ర దర్యాప్తు సంస్థలతో గెలిచే వరకు పోరాడతాను. అంతేకానీ ఎవరికీ తల వంచను. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి మనమంతా ఐక్యంగా ఉండి విభజన శక్తులకు వ్యతిరేకంగా పోరాడదాం. ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా రద్దు చేస్తూ ఏప్రిల్ 10న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

ఈ పరిణామం తర్వాత మమతా బెనర్జీ అమిత్‌షాకు ఫోన్ చేసి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారంటూ బిజెపి నేత సువేందు అధికారి ఆరోపించారు. దీనిపై దీదీ స్పందిసూనత అమిత్‌షాకు తాను ఫోన్ చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని ఇటీవల పేర్కొన్నారు. తమ పార్టీ జాతీయ హోదాకోల్పోయినప్పటికీ పేరు మాత్రం ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్‌గానే ఉంటుందని స్పష్టం చేశారు.



మెటుపల్లి
వార్త

# రైతు సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

**-- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి**

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ఐకెపి, డిసిఎంఎస్ అలాగే ఓదెల మండల కేంద్రంలో పిఏసిఎస్, ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ.... రైతు సంక్షేమమే రైతు అభివృద్ధి అని సిఎం కేసీఆర్ అన్నారు అని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఒక క్వింటాల్ కు 2060 రూపాయలను పొందాలని అన్నారు. దళారులకు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, సరోజన మొండయ్య, సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, రైతు సమితి జిల్లా డైరెక్టర్ కందుల సదాశివ్, ఏపిఎం లత మంగేశ్వరి, సిసి అంజిరెడ్డి, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్, పోతుగంటి రాజు, మధు, పోచెట్టి, మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, స్వామి, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ లు మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు కుమారస్వామి, కుమార్, సదానందం, లక్ష్మణ్, రాజేశం, తిరుపతి, బుచ్చిరెడ్డి, మల్లయ్య, శంకర్ రావు, శ్యామ్, రవి, తిరుపతి, సది, అనిల్, రామస్వామి, మల్లయ్య, రాయమల్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## మంత్రి కొప్పుల చొరువతో ఆలయాలకు నిధుల మంజూరు

*వెల్గటూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ,హనుమాన్ దేవాలయాలు నిధుల కొరతతో పనులు నిలిచిపోగా ఈ విషయాన్ని ఇటీవల స్థానిక సర్పంచ్ రామిల్ల లావణ్య సనీల్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన మంత్రి టిటిడి దేవస్థానం చైర్మన్‌కు నిధుల మంజూరుకోసం రిప్రెజెంటేషన్ చేయగా ఒక్కొక్క ఆలయా నికి టిటిడి నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు.ఆలయాల పునర్నిర్మాణంలో భాగంగా టిటిడి అధికారి చెగ్యాం గ్రామంలోని ఆలయాలను పరిశీలించనట్లు సర్పంచ్ రామిల్ల లావణ్య-సనీల్ తెలిపారు.ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గ్రామ సర్పంచ్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కురుమ సంఘం భవనానికి నిధుల మంజూరుకై ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ కురుమ సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి బీరప్ప స్వామి ఆలయం వద్ద కుల సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.కురుమల కుల దైవం అయిన బీరప్ప స్వామి కమరాతి దేవుళ్ల కళ్యాణ మహోత్సవం సందర్బంగా బీరయ్య గుడి ఆవరణలో జగిత్యాల పురపాలక సంఘం నుండి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరగా సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ కోరే గంగమల్లు,బీరయ్య,ఎల్లమ్మ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై పిడుగు పడి గీత కార్మికుడు మృతి

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండలం ముత్య ంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొండగట్టు వద్ద శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో పిడుగుపాటుకు గీత కార్మికుడు దుర్మరణం చెందాడు. ముత్యం మల్లేశం (60)గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కిన సమయంలో ఒకసారి వర్షంతో పాటు చెట్టుపై పిడుగు పడడంతో ఆకస్మాత్తుగా జారిపడి మృత్యువాత పడ్డాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మిక సంఘం నాయకులతో పాటు ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి కోరారు.

## ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఫోరం అధ్యక్షులు ఐలయ్య యాదవ్

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని అలైబలై చేసుకుని ముస్లీం సోదరులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లీం సోదర, సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసాన్ని ఎంతో నిష్టతో కఠినంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారని పేర్కొన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అన్నారు. పవిత్రతకు, త్యాగానికి, సోదర భావానికి చిహ్నమైన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అల్లాహ్ దయతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామ మనమ్మ, ఢిల్లీ శంకర్, తాజ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## వడగళ్ళ వానతో వరి, మామిడి తోటలకు తీవ్ర నష్టం

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండలంలో అకాల వర్షాలతో పాటు వడగళ్ళ వాన వల్ల వరి పంట రైతులు, మామిడి తోటల రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. శుక్రవారం సాయంత్రం శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ళ వాన మూలంగా మండలంలోని పోతారం, కొండగట్టు, మద్దుట్ల, రామ్ సాగర్ శివారులలో కోత దశకు వరి పొలాలు నేలకొరిగాయి. అంతేకాకుండా ఈదురుగాలులతో వడగండ్ల భీభత్సం వల్ల మామిడి తోటలలో మామిడికాయలు రాలిపోయి రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు. మద్దుట్ల నుండి రాంసాగర్ వెళ్ళే దారిలోని వరి, మామిడి తోటలు దెబ్బతిన్నాయి. మామిడి తోటల దిగుబడి ఈసారి తగ్గిపోగా ఆపై వడగళ్ళ వాన ఈదురుగాలులతో మరింత రైతులకు నష్టాన్ని గురిచేశాయి. పంటలు మామిడి తోటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వీణవంక మండల కేంద్రంలో శక్తి కేంద్రాల సమావేశం

**-- హాజరైన జిల్లా అధ్యక్షులు**

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండల కేంద్రంలో శనివారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరగగా దీనికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... బూత్ స్వశక్తి అభియాన్ బూత్ ల వారిగా కార్యక్రమాల నిర్వహణ, పార్టీ బలోపేతం చేయడం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జవానుల మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

*మల్యాల, ప్రభాత వార్త:*

ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడుల్లో దేశ సైనికులు మృతి చెందగా దర్ఘటన పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామానికి చెందిన యువకులు, సైనికులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, గుర్రం శ్రీధర్ గౌడ్, పొన్నగంటి గౌతం అశోక్, మెడబోయిన వెంకటేష్, బొజ్జ నర్సయ్య, రాజేశం, మల్లేశం, అర్జున్, మధు, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఆనందోత్సాహాల మధ్య భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలను ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలతో జరుపుకున్నారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర, వస్త్ర దానంతో పాటు షీర్ ఖుర్మాన్ పంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కుమారస్వామి, ఉప సర్పంచ్ భానుచందర్ లు ముస్లీం సోదరులతో ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సర్ఫరాజ్ అహ్మద్, అమిత్, నసీరుద్ధీన్, మజార్, రియాజుద్ధిన్, ఫసియుద్ధీన్, మతిన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తరగతులను ప్రారంభించిన కార్పొరేట్ కాలేజీలు

## కొందరికి ఇంటర్ సెకండియర్ క్లాసులు.. మరికొందరికి నీట్, జెఇఇ క్లాసులు

## మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను పూర్తి చేసిన కాలేజీలు

## అయినా పట్టించుకోని ఇంటర్ బోర్డు

## విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మార్చి 15 నుంచి 23 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయి. అనంతరం ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. వేసవి సెలవుల్లో క్లాసులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి హెచ్చరించారు. కానీ నిబంధనలు, మార్గదర్శకాలు, ఉత్తర్వులు మాకు వర్తించవు అన్నట్టుగా రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్నాయి. ఏప్రిల్ 1 నుంచి వేసవి సెలవులు అని ప్రకటించినప్పటికీ అప్పుడే ఇంటర్మీడియట్ విద్యార్థులకు క్లాసులను తీసుకుంటున్నారు. అయితే కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ప్రస్తుతం సెకండియర్‌లోకి అడుగుపెట్టిన విద్యార్థులకు క్లాసులు తీసుకుంటున్నారు. అయితే ఎవరైనా అడిగితే నీట్, జేఈఈ క్లాసులు అని చెప్పమని విద్యార్థులకు చెబుతున్నారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఇవ్వకుండా విద్యార్థులకు అప్పుడే క్లాసులు బోధిస్తున్నారని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంటర్ బోర్డు మార్గదర్శకాలు బేఖాతరు చేయడం కార్పొరేట్ కాలేజీలకు ఇదేమి కొత్తకాదు. ప్రతి ఏడాది ఇది కొనసాగేతంతేనని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ కాలేజీల్లో ఎక్కువ శాతం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరిజిల్లాల్లోనే ఎక్కువగా ఉన్నాయి. వాటిలో ఇప్పటికే 50 శాతంకు పైగా కాలేజీలు ఇంటర్ ద్వితీయ సంవత్సరం క్లాసులను బోధిస్తున్నాయి.

**మొదటి సంవత్సరంలో పూర్తయిన అడ్మిషన్లు**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి 13 వరకు 10వ తరగతి పరీక్షలు జరిగాయి. అనంతరం విద్యార్థులకు సెలవులు ఇచ్చారు. అయితే 10వ తరగతి విద్యార్థులకు వేసవి సెలవులు లేకుండా అప్పుడే ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకున్నారు. కొన్ని కాలేజీలు అయితే ఏకంగా ఓరియంటేషన్ క్లాసులు అంటూ అప్పుడే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా కాలేజీలకు రప్పించుకుంటున్నాయి. కార్పొ రేట్ కాలేజీలకు సంబంధించి క్లాసులు నిర్వహిస్తున్న సంగతి జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులకు, ఇంటర్ బోర్డుకు తెలిసినప్పటికీ ఆయా కాలేజీలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇంటర్ బోర్డు అధికారులు కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే.. వారికి ఎవరు ఫిర్యాదు చేయలేదని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని చెబుతున్నారని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. కార్పొరేట్ కాలేజీలు ఏకంగా సెకండియర్‌కు సంబంధించిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ తల్లిదండ్రులకు మెసేజ్‌లను పంపిస్తున్నారు. వేసవి సెలవులు కదా అని ఎవరైనా తల్లిదండ్రులు అడిగితే .. అప్పుడే ఇంటర్ క్లాసులను ప్రారంభించామని.. ఫీజులు చెల్లించాలని కాలేజీల నుంచి ఫోన్‌లు చేసి మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యార్థులు ఒత్తిడి తట్టుకోవడానికి వేసవి సెలవులు ఉపయోగపడతాయని మానసికవేత్తలు చెబుతున్నారు. కానీ కార్పొరేట్ కాలేజీలు మాత్రం అవేమి పట్టించుకోకుండా తాము అనుకున్నదే చేస్తామన్నట్టుగా వ్యవహరిస్తూ.. కాలేజీలను ప్రారంభించి క్లాసులను బోధిస్తున్నాయి. ఇకనైనా కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టి విద్యార్థులు ప్రశాంతంగా వేసవి సెలవులు గడిపేలాగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల తిరస్కరణకు కుట్ర

## పిసిసి చీఫ్ డికె శివకుమార్



**బెంగళూరు, ఏప్రిల్ 22:** కర్ణాటకలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేసిన అభ్యర్థుల దరఖాస్తుల్లో ఉన్న లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం వివిధ జిల్లాల నుంచి రిటర్నింగ్ అధికారులను పిలిపిస్తున్నారని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుపట్టింది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరించేందుకు పెద్ద కుట్ర జరుగుతోంది. సొంతిల్లే నియోజకవర్గం నుంచి వచ్చిన బిజెపి అభ్యర్థుల దరఖాస్తుల్లో కొన్ని లోపాలు ఉన్నాయని అయితే వాటిని సరిదేవడానికి అధికారులను పిలిపి మార్పులు చేయాలని సిఎం కార్యాలయం ఆదేశించింది. గతంలోనూ పలుమార్లు నా దరఖాస్తును కూడా తిరస్కరించేందుకు కుట్రలు జరిగాయి. దాని గురించి ప్రత్యేకంగా వివరించాల్సిన అవసరం లేదు. నాకే ఇలా జరిగినప్పుడు ఇతర అభ్యర్థుల పరిస్థితి ఏంటో ఊహించుకోవచ్చు. రిటర్నింగ్ అధికారుల్ని విపరీతంగా దుర్వినియోగం చేస్తున్నారు. ఇక దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో విచారణ జరపాలని ఈసి డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ ఇచ్చిన అభ్యర్థుల నుంచి కాంగ్రెస్ డబ్బులు వసూలు చేస్తోందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె చేసిన ఆరోపణలకు ఈ సందర్భంగా ఆయన సమాధానమిచ్చారు. తమ పార్టీ 40 శాతం కమీషన్ వసూలు చేయడం లేదని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. పార్టీ భవన నిర్మాణం కోసం మాత్రమే విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. జనరల్ అభ్యర్థులనుంచి రూ.2 లక్షలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి రూ.లక్షను సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

# మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయొద్దు

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ రాసిన మంత్రి హరీశ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** దేశ రక్షణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మెదక్ సహా ఇతర ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటు పరం చేయొద్దని రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ భద్రత, 74వేల మంది ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని కోరారు. ఈ మేరకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ హరీశ్‌రావు రాశారు. డిఫెన్స్ రంగంలో ఉన్న ఏడు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ఆయా సంస్థల మధ్య పోటీ నెలకొంటుందని... దీంతో నూతన ఆయుధాల అభివృద్ధి నిలిచిపోయి మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి, సిబ్బందికి గత ఆర్థిక సంవత్సరంలో కావాల్సినంత పని ఉండేదని... దాదాపు రూ.930 కోట్ల విలువైన ఆర్డర్లను సమయానికి పూర్తి చేశారని లేఖలో పేర్కొన్నారు. సంస్థ సిబ్బంది ఎలాంటి సవాళ్లనైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారన్న ఆయన... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థకు పెద్దగా పని అప్పగించలేదని అన్నారు. దీనిని సాకుగా చూపి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని 'సిక్ ఇండస్ట్రీ'గా ప్రకటిస్తారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.

# వ్యక్తిగతంగా నాది ఎవరినీ కించపరిచే విధానం కాదు

## రేవంత్‌రెడ్డి సవాల్‌పై ఈటల స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** వ్యక్తిగతంగా ఏ ఒక్కరినీ కించపరిచే విధానం తనది కాదని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. తాను కాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్‌రెడ్డి సవాల్‌పై స్పందించిన ఈటల.... తగిన సమయంలో అందరికీ సమాధానమిస్తానని వెల్లడించారు. తాను ఏం చేసినా ప్రజాహితం కోసమే నని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయాలు ఎలా ఉన్నాయో... కెసిఆర్ పాలన ఎలా ఉందో తెలియజేయాలనే అలా మాట్లాడానని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏం విధంగా కూనీ అవుతుందో ప్రజలందరికీ తెలిసేలా తగిన సమయం వచ్చినప్పుడు స్పందిస్తానని ఈటల అన్నారు. అన్ని విషయాల పట్ల సంపూర్ణంగా స్పందిస్తానని చెప్పారు. ధర్మం, న్యాయం, ప్రజల కోసమే తాను మాట్లాడానని... అంతే తప్ప ఏ ఒక్కరి కోసం మాట్లాడలేదని ఈటల స్పష్టం చేశారు.

# ముంబయిని ఉతికి ఆరేసిన పంజాబ్ కింగ్స్

## 13 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**ముంబయి, ఏప్రిల్ 22 :** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా 31వ మ్యాచ్‌గా జరిగిన పంజాబ్‌కింగ్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లో పంజాబ్‌జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేపట్టిన పంజాబ్‌కింగ్స్ తొలుత ఎనిమిది వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరుసాధించింది. తర్వాత లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్ కొంతవరకూ తడబడింది. ఆరువికెట్లు నష్టపోయి 201 పరుగులకే మొత్తం ఓవర్లు పూర్తికావడంతో 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం డబుల్ హీడర్ మ్యాచ్‌లుజరిగాయి. మ్యాచ్‌లో ముందు పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు రెచ్చిపోయారు. ముంబై బౌలర్లను ఉతికి ఆరేయడంతో పంజాబ్‌కింగ్స్ భారీ స్కోరును నమోదుచేసింది. శామ్‌కరన్ 29 బంతుల్లో 55పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, నాలుగు సిక్సర్లు చేసి అర్థసెంచరీతో మెరిసాడు. హర్‌ప్రీత్‌సింగ్ భాటియా 28 బంతుల్లో 41పరుగులుచేసి నాలుగుఫోర్లు, రెండు సిక్సర్లు తన ఖాతాలో వేసుకున్నాడు. చివరిలో జితేశ్‌శర్మ ఏడు బంతుల్లో 25పరుగులుచేసాడు. ఆయన నాలుగు సిక్సులు కూడా బాదాడు. కామెరూన్‌గ్రీన్, పియూష్‌చావ్లాలు చెరో రెండు వికెట్లు సాధించారు. పంజాబ్‌కింగ్స్ జట్టు ఆరంభంలోనే వికెట్లను కోల్పోయింది. మ్యాథ్యూషార్ట్ 11పరుగులవద్ద, ప్రభ్‌సిమ్రాన్‌సింగ్ 26 పరుగులు, ఆధర్వ 29, లియామ్‌లివింగ్‌స్టోన్‌లు 10 పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. అక్కడినుంచి తాత్కాలిక కెప్టెన్ శామ్‌కరణ్, హర్‌ప్రీత్‌సింగ్ జట్టునుముందుకు నడిపారు. ఇద్దరూ ధాటిగా ఆడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఈ క్రమంలో ఐదో వికెట్‌కు 92 పరుగులుజోడించారు. 15 ఓవర్లుముగిసేసరికి పంజాబ్‌కింగ్స్ ఐదు వికెట్లకు 118 పరుగులుచేసింది. 16వ ఓవర్‌వేసేందుకు అర్జున్ రాగా హర్‌ప్రీత్‌సింగ్, శామ్‌కరణ్‌లు రెచ్చిపోయారు. శామ్‌కరణ్ ఆరు, నాలుగు చొప్పున బాదితే హర్‌ప్రీత్‌సింగ్ మూడుఫోర్లు ఒక సిక్సర్‌బాదాడు. దాంతో అర్జున్ 16వ ఓవర్‌లో ఏకంగా 31పరుగులు ఇచ్చుకున్నాడు. ఈ క్రమంలో ఐపిఎల్‌లో ఒక ఓవర్‌లో అత్యధికపరుగులు ఇచ్చుకున్న యశ్‌దయాల్ సరసన నిలిచాడు. ఇక చివరిలో జితేశ్‌శర్మ ఏడు బంతుల్లో 25పరుగులుచేసాడు. వీటిలో నాలుగు సిక్సులునానయి. చివరి ఐదు ఓవర్లలో పంజాబ్‌కింగ్స్ ఏకంగా 96 పరుగులుసాధించింది. దాంతో 214 పరుగుల మార్కును అందుకుంది. 215 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 201 పరుగులుమాత్రమే చేసింది. కామెరూన్‌గ్రీన్ 43 బంతుల్లో 67 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు మూడు సిక్స్‌లతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. సూర్యకుమార్‌యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులుచేసాడు. ఏడేఉఫోర్లు, మూడు సిక్సర్లు రెచ్చిపోయాడు. రోహిత్‌శర్మ 44 పరుగులతోరాణించినా చివరిలో తడబడిన ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌ను చేజార్చుకోకతప్పలేదు.



# వేడెక్కిన రాజకీయం

≫ నున్నారు. నిరుద్యోగ సభల నిర్వ హణ విషయంలో కాంగ్రెస్‌లో సమన్వయ లోపం మరోసారి ఏర్పడటంతో వెంటనే పరిష్కరించుకుంది. నల్లగొండ సభ విషయంలో ముఖ్యనేతల మధ్య వివాదం తలెత్తడంతో... అధిష్ఠానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. చివరికి శుక్రవారమే జరగాల్సిన ఈ సభ 28వ తేదీకి వాయిదా పడింది. 24న ఖమ్మం,26న ఆదిలాబాద్,28న నల్లగొండ,30న పాలమూరు,మే1న రంగారెడ్డి జిల్లాల్లో నిరుద్యోగ సభలు జరుగుతాయి. 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ సభకు తాను హాజరు కాలేనని మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి రాష్ట్ర నేతలకు తేల్చి చెప్పారు. అయితే సభ విజయవంతం అయ్యే విధంగా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మే నెల 4 లేదా 5 తేదీల్లో హైదరాబాద్‌కు ప్రియాంక గాంధీ రానున్నారు. ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లోకి పలువురు నేతలు చేరనున్నారు.

ఇదిలా ఉండగా, బిజెపికి ఒక్కసారి అధికారం ఇవ్వాలంటూ జనంలోకి ఆ పార్టీ నేతలు వెళ్తున్నారు. వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్ నిర్వహించిన బిజెపి తదుపరి 25న పాలమూరులో మార్చ్ నిర్వహించనుంది. రాష్ట్రంలో తమ పార్టీ బలోపేతం కోసం బిజెపి తీవ్రంగా శ్రమిస్తోంది. ప్రజా సంగ్రామ యాత్ర పేరిట ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజల్లోకి వెళ్తుంటే... మిగతా ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు కెసిఆర్ సర్కార్ వైఫల్యాలపై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులు,ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి చేరికలపై చర్చించేందుకు బిజెపి పార్లమెంటరీ ప్రవాస్ యోజన సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 23వ తేదీన చేవెళ్లకు రానున్నారు. ఆ రోజు లక్ష మందితో చేవెళ్లలో బిజెపి బహిరంగ సభ నిర్వహిస్తోంది. చేవెళ్ల బహిరంగ సభకు విజయ సంకల్ప సభగా నామకరణం చేశారు. చేవెళ్ల సభను విజయవంతం చేసి తీరుతామని ఇప్పటికే ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. వామపక్ష సిపిఎం,సిపిఐలు కూడా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నాయి. బిజెపి అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టులు ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. మునుగోడులో బిఆర్ఎస్‌తో కలిసి పనిచేసిన వామపక్షాలు... అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే విధంగా ముందుకు సాగుతున్నాయి. ప్రొఫెసర్ కోదండరామ్ నేతృత్వంలోని తెలంగాణ జనసమితి సర్కార్ విధానాలపై పోరాడుతోంది.

**గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట...**

రాష్ట్రంలోని ప్రతిపక్షాలు సొంత పార్టీలో గెలుపు గుర్రాలు లేక అధికార పార్టీ నేతలపై కన్నేశారా? అనే ప్రశ్న తాజాగా తలెత్తుతోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అలా ప్రస్ఫుటం అవుతున్నాయి కూడా. అధికార పార్టీని ఆగం చేయాలి,అందులో టికెట్ ఆశించేవారిని బయటికి లాగాలి, అసమ్మతి,అంతర్గత గొడవలతో రచ్చకెక్కేలా రగడ చేయాలి. సమయం చూసి టికెట్ ఆశ చూపించాలని ప్రతిపక్ష పార్టీలు తెగ ప్రయత్నిస్తున్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది.

# గచ్చిబౌలి టిమ్స్ అభివృద్ధి ఏమైంది?

## ఆర్భాటపు ప్రారంభం తప్ప ఆచరణలో కానరాని అభివృద్ధి

## బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రుల శంకుస్థాపనలు ఆర్భాటంగా చేసారని, గచ్చిబౌలిలోని తొలి టిమ్స్ ఆసుపత్రి నేడ వైద్య సవేలు సరిగా లేక నిర్జీవంగా మారిందని బిజెపి నేత సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ ఎల్‌బినగర్, ఎర్రగడ్డ, అల్వాల్‌లలో మూడు లిమ్స్ ఆసుపత్రుల నిర్మాణానికి 2022 ఏప్రిల్ 27న దాదాపు యేడాది క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారని అన్నారు. దురదృష్టవశాతు దేశంలో కోవిడ్-19 మహమ్మారి మొదటి సేవ్ సమయంలో, చాలా ఆడంబరంగా 2020లో స్థాపించబడిన గచ్చిబౌలిలో మొదటి టిమ్స్ నిర్వహణను కెసిఆర్ మరిచిపోయారన్నారు. దాదాపు 495 వైద్యుల పోస్టులు మంజూరయ్యాయయని, 1500 పడకలు అందుబాటులోకి తెచ్చామన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో నర్సులను నియమించారని, కోవిడ్ తగ్గిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ, అభివృద్ధి మరిచిపోయారని, కాంట్రాక్టులపై నియమించిన నర్సులను తొలగించారని వైద్యుల నియామకం చేపట్టలేదని ఆరోపించారన్నారు.

# 26న ఇందిరాపార్కు వద్ద టి సేవ్ నిరుద్యోగ దీక్ష

## వైఎస్సార్‌టిపి పిఎసి సభ్యుడు పిట్ల రాంరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఈనెల 26వ తేదిన ఇందిరాపార్కు వద్ద టి సేవ్ నిరుద్యోగ దీక్ష చేపట్టనున్నట్లు వైఎస్సాఆర్‌టిపి పిఏసి సభ్యులు పిట్ల రాంరెడ్డి మండిపడ్డారు. శనివారం టి సేవ్ నిరుద్యోగ దీక్ష ఏర్పాట్లపై వైఎస్సాఆర్‌టిపి పిఏసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పిఏసి సభ్యులు గట్టు రాంచందర్‌రావు, పిట్ట రాంరెడ్డి, నీలం రమేష్, కవిత, ఏపూరి సోమన్నలు పాల్గొన్నారు. అనంతరం పిట్ట రాంరెడ్డి మాట్లాడుతూ అఃలపక్షం ఆధ్వర్యంఓ నిరుద్యోగుల పక్షాన దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం దీక్షకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

# అమిత్‌షా పర్యటనలో స్వల్ప మార్పులు

## ఆర్‌ఆర్‌ఆర్ బృందంతో భేటీ రద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా హైదరాబాద్ పర్యటనలో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. ఢిల్లీలో అత్యవసర భేటీ దృష్ట్యా ఆర్‌ఆర్‌ఆర్ సినిమా బృందంతో ఆదివారం అమిత్ షా భేటీ రద్దయింది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా బృందంతో భేటీ లేదని బిజెపి వర్గాలు స్పష్టం చేశాయి. అరగంట పాటు నోవాటెల్‌లో బిజెపి ముఖ్య నేతలతో అమిత్ షా సమావేశం కానున్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో అమిత్ షా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయల్దేరి రోడ్డు మార్గం ద్వారా చేవెళ్లకు వెళ్లనున్నారు. 6 గంటలకు హైదరాబాద్ శివారులోని చేవెళ్ల చేరుకొని పార్లమెంటరీ ప్రవాస్ యోజన సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే విజయ సంకల్ప సభలో ప్రసంగిస్తారు. సుమారు గంట పాటు ఈ సభలో అమిత్‌షా పాల్గొని... అనంతరం అక్కడి నుంచి రాత్రి 7-50 గంటకు శంషాబాద్ నుంచి కర్ణాటకు వెళ్లనున్నట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి.

# దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొనండి

## మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు మరో అంతర్జాతీయ కార్యక్రమానికి ఆహ్వానం అందింది. కృతిమ మేధపై దుబాయ్‌లో జరగనున్న ప్రపంచ స్థాయి ప్రదర్శనకు మంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. జూన్ 7,8 తేదీల్లో దుబాయ్‌లోని జుమేరా ఎమిరేట్స్ టవర్స్‌లో 'వరల్డ్ ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) షో-మెనా 41వ గ్లోబల్ ఎడిషన్' జరగనుంది. ఈ షోకు ముఖ్య అతిథిగా రావాలని నిర్వహణా సంస్థ ట్రెస్కాన్ కెటిఆర్‌ను ఆహ్వానించింది. ప్రభుత్వ ప్రతినిధులతో పాటు ఆరోగ్య, రిటైల్,తయారీ, బ్యాంకింగ్,ఫైనాన్స్,స్థిరాస్థి,రవాణా వంటి అనేక రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఇప్పటికే విజయవంతమైన అనుభవాలు,వాటి ఫలితాలను సమావేశంలో ప్రదర్శిస్తారు.

# సిబిఐకి బదలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయాలి

## హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన టిఎస్‌పిఎస్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాల లీకేజీ కేసును సిబిఐకి బదిలీ చేయాలని కోరుతూ ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్,తదితరులు దాఖలు చేసిన పిటీషన్‌ను కొట్టివేయాలని హైకోర్టును రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోరింది. దర్యాప్తును సిబిఐకి అప్పగించాలన్న పిటిషన్‌పై టిఎస్‌పిఎస్సీ తరఫున లీగల్ నోడల్ అధికారి సుమతి కౌంటర్ దాఖలు చేశారు. కాన్ఫిడెన్షియల్ గదిలోని సమాచారం బయటకు వెళ్లిందన్న అనుమానంతో బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినట్లు టిఎస్‌పిఎస్సీ తెలిపింది. ఆ తర్వాత కేసు సిట్‌కు బదిలీ అయిందని... ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని హైకోర్టుకు కమిషన్ వివరించింది. ముందస్తు చర్యగా మూడు పరీక్షలు వాయిదా వేయడంతో పాటు... నాలుగు పరీక్షలను రద్దు చేసినట్లు పేర్కొంది. ఆరోపణల్లో నిజం లేదని... పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు.

# పిఎస్‌ఎల్‌వి సి-55

≫ సి-55 రాకెట్ గురితప్పకుండా అంతరిక్షంలో ప్రవేశపెట్టింది. శనివారం మిట్టమధ్యాహ్నం ఎండ నిప్పులు చెరుగుతున్న వేళ సరిగ్గా 2.20 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్) మొదటి ప్రయోగ వేదిక నుంచి నిప్పులు చెరుగుతూ ఈ రాకెట్ గగనతలానికి దూసుకెళ్లింది. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లుగానే కరెక్ట్‌గా 19 నిమిషాల 51 సెకన్లకు సింగపూర్ దేశానికి చెందిన టెలియోస్-2 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. నాలుగు దశల ఈ రాకెట్ వడివడిగా గగనయానం చేసి తొలి ఉపగ్రహాన్ని విడిచిపెట్టడంతో అది కూడా 99.99 శాతం నిర్దేశిత కక్ష్యకు చేరడంతో శాస్త్రవేత్తలు ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు పలువురు మాజీ ఛైర్మన్లు, దేశంలోని వివిధ కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, ఎన్‌ఎస్‌ఐఎల్ అధికారులు, సింగపూర్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని వీక్షించారు. తొలి ఉపగ్రహం టెలియోస్-2 రాకెట్ నుంచి అంతరిక్షంలో విడిపోయిన దృశ్యాలు డిజిటల్ తెరలపై స్పష్టంగా కనిపించాయి. అనంతరం సరిగ్గా ఒక్క నిమిషంలోనే లూమ్‌లైట్-4 అనే ఉపగ్రహం కూడా అంతరిక్ష కక్ష్యలోకి విజయవంతంగా చేరింది. దీనితో మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్‌కు కరచాలనాలు, కౌగిలింతలు ఉక్కిరి బిక్కిరి చేశాయి. పిఎస్‌ఎల్‌వి రాకెట్లు విజయవంతం కొత్త కాకపోయినప్పటికీ ఈసారి ఒక ప్రత్యేకతగా ఈ రాకెట్‌లోని దశలను అనుసంధానం చేసి గురితప్పకుండా రాకెట్ ప్రయాణించడం శాస్త్రవేత్తలను ఉత్సాహపరిచింది. పిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో 57వ ప్రయోగం కాగా, తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లడానికి రూపొందించే ఈ తరహా రాకెట్లలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా నిర్మించడం ఇది 16వ సారి. 44.4 మీటర్లు ఎత్తు, ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న ఈ ఉపగ్రహంలో నాలుగవ దశ అత్యంత కీలకంగా మారింది. ఈ దశలో భారత శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా ఏడు పేలోడ్లను అమర్చారు. ఇవి అంతరిక్షం నుంచి కొన్ని కీలక పరిశోధనలకు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు ఇప్పటికే ప్రకటించారు. నాలుగో దశలో పైభాగాన సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి ఆ దశ లోపలున్న పిఎస్‌ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-2ను ప్రయోగించారు. ఇలా చేయడం ఇస్రోకు ఇది మూడవసారి. గతంలో ఎక్విప్‌మెంట్ డేగా తీసే విధానం, అనంతరం పిఓఇఎంగా మారింది. ఈ ఏడు ఉపకరణాలు అంతరిక్షంలో పనిచేస్తున్నట్లు నాలుగవ దశలోనే ఇది ఇమిడి ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. వీటి పనితీరు గురించి మీడియా వారు ప్రశ్నించగా, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రత్యేకంగా స్పందించారు. అవి రోజుల పాటు గాని, నెలలపాటు గాని తమకు సేవలు అందించగలవని ఆయన చెప్పారు. ఒకవేళ ఆరునెలలు అవి పనిచేస్తే తాము మరింత సంతోషిస్తామని, మరిన్ని సేవలు అందుకుంటామని కూడా ఆయన అన్నారు. మొత్తంమీద ఈ ప్రయోగంలో రెండు కమర్షియల్ శాటిలైట్లతో పాటు ఏడు ఉపకరణాలు ప్రయోగించినట్లయింది. సింగపూర్ శాటిలైట్ టెలియోస్-2 బరువు 741 కిలోలు కాగా, లూమ్‌లైట్-4 ఉపగ్రహం బరువు 16 కిలోలుగా ఉంది. భూమికి 586 కిలోమీటర్ల ఎత్తులో రాకెట్ వీటిని విడిచిపెట్టింది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇది 5వ రాకెట్ ప్రయోగం కాగా, పిఎస్‌ఎల్‌వి రాకెట్ల ద్వారా పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగించడం కూడా ఇది 5వసారి. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగ అనంతరం మాట్లాడుతూ తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పిఎస్‌ఎల్‌వి రాకెట్ల నిర్మాణం అందుబాటులోకి వచ్చిన కారణం గా ఇకపై వందలాది రాకెట్లను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించుకునే అవకాశం లభించిందని ఇనుమడించిన ఉత్సాహంతో చెప్పారు. అందులో ఎక్కువగా కమర్షియల్ ఉపగ్రహాల ప్రయోగాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# గోవిందుని దర్శన టిక్కెట్ల మార్ఫింగ్‌పై విజిలెన్స్ ప్రత్యేక దృష్టి!

## ఎమ్మెల్సీ గుట్టురట్టుతో మరికొందరిపై అభియోగాలు?

## ● సంచలనం రేకెత్తిస్తున్న ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అక్రమాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేం కటేశ్వరస్వామి దర్శనంలో విఐపి బ్రేక్ దర్శనా లకు ప్రత్యేకతఉంది. ఈ విఐపి బ్రేక్‌లో భక్తులు ప్రోటో కాల్ బ్రేక్ దర్శనాలకు ఆనందనిలయంలో ఆలయంలోపల కులశేఖరపడి వరకు (స్వామివారి మూలవిరాట్టుకు కొంతదగ్గరగా)వెళ్ళి ప్రశాంతంగా దివ్య మంగళరూపాన్ని దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ రాములవారి మేడవరకు అనుమతినిస్తుంటారు. ఈ బ్రేక్ దర్శనాలకు తిరుమలలో అంత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ దర్శనాలకోసం తమకు తెలిసిన మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎమ్మె ల్యేలు చివరకు టిటిడిబోర్డు సభ్యులు కూడా భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు ఇస్తుంటారు. ఈ లేఖలను వారికి సంబంధించిన వ్యక్తిగత అసిస్టెంట్, పిఆర్ఒ ఇలా వ్యక్తులు నిర్వహిస్తుంటారు. ఇలా ఎవరికైనా సిఫార్సుచేసిన ప్రజాప్రతినిధులు లేఖలపై తప్పిదాలు జరిగితే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుంది.అంతేగాక చిన్నపొరబాట్లకు, తప్పిదాలకు ఆయన నియమించుకున్న వ్యక్తిగత సిబ్బంది కారణమవుతారు. తాజాగా ఏలూరుకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ స్వయంగా దర్శనాలకు హాజరువుతున్నట్లు ఆయన పేరున సిఫార్సులేఖను పిఎ వేణుగోపాల్ తిరుమలలో అదనపు ఇఒ కార్యాలయంలో సమర్పించారు. ఈ లేఖపై 10విఐపి బ్రేక్‌దర్శన టిక్కెట్లు మంజూరుచేశారు.



దరఖాస్తులో పేర్కొన్న హైదరాబాద్ భక్తులుగాక మరికొందరిని బెంగుళూరు వాసులు ఇతర భక్తులను ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలకు తీసుకురావడం, ఆలయంలోపల విజిలెన్స్‌వింగ్ టిక్కెట్ల తనిఖీ సమయంలో ఆధార్‌కార్డుల మార్ఫింగ్ జరిగి ఇతరులను దర్శనానికి తీసుకెళ్ళడం నేరంగా మారింది. దీనిపై ఏకంగా విజిలెన్స్‌వింగ్ అధికారులు ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకుని ఆరా తీశారు. విచారణలో పిఎ, డ్రైవర్ తప్పిదాలకు పాల్పడినట్లు గుర్తించారు. దీంతో ముగ్గురిపై పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదైంది. అయితే ఎమ్మెల్సీనే స్వయంగా శుక్రవారం ప్రోటోకాల్ బ్రేక్ సమయంలో భక్తులను దర్శనాలకు తీసుకురావడం, మార్ఫింగ్ చేసి ఇతరులకు అవకాశం కల్పించడంతో పట్టుబడ్డాడు. ఇదే కోవలో మరో 16మంది వరకుప్రజాప్రతినిధులు ఇదే తరహాలో తరచూ వ్యక్తిగతంగా తిరుమలకు వస్తుండటం, వారివెంట భారీసంఖ్యలోనే భక్తులను తీసుకువచ్చి దర్శనాలు చేయిస్తుండటంపై కూడా టిటిడి అధికారులు నిఘా ఉంచారు. ఆ 16మంది ఎవరనేది ఇప్పుడు టిటిడిలోనేగాక ప్రజాప్రతినిధుల్లో, బోర్డు మెంబర్లలో కూడా కలవరం పుట్టిస్తోంది. ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ కుటుంబసభ్యులతోగానీ, తమ బంధువులతోగానీ తిరుమలకు వచ్చి స్వామివారి ప్రాధాన్యత దర్శనాలు చేసుకోవాల్సిన కొందరు ప్రజాప్రతినిధులు ఇలా అక్రమమార్గాల్లో వసూళ్ళకు దందాలు చేస్తున్నారనేది టిటిడి నిఘా వర్గాల సమాచారం. ఇదే నేపథ్యంలో సామాన్యభక్తులకు మరింత సత్వరం దర్శనం చేయించేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

సిఫార్సులేఖలను కుదించి దర్శనాలు మంజూరుచేస్తున్నారు. దర్శనాల దళారులను ఏరివేసి భక్తులు మోసపోకుండా చర్యలు తీసుకున్నారు. అయితే కొందరు ఇలా అక్రమమార్గంలో దందాకు తెరలేపడంతో ఇఒ కూడా సీరియస్‌గా తీసుకున్నారు. కొందరు సిఫార్సులేఖలపై పొందిన దర్శనాల టిక్కెట్లు మార్ఫింగ్ చేసి భక్తులకు విక్రయిస్తున్న దళారుల కోసం టిటిడి విజిలెన్స్‌వింగ్ వేటమొదలుపెట్టింది. దళారులను పట్టుకోవడానికి విజిలెన్స్ అధికారులు, సిబ్బంది ఏకంగా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో తిష్టవేసి తనిఖీలు చేస్తుండటం సంచలనంగా మారింది.

# లక్నోసూపర్ జెయింట్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం



## ఏడుపరుగుల తేడాతో లక్నో జట్టు ఓటమి

**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఊహించని రీతిలో విజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో కేవలం 136 పరుగుల లక్ష్యాన్ని అద్భుతరీతిలో కాపాడుకోగలిగింది. ఏడు పరుగుల తేడాతో గుజరాత్‌జట్టు గెలిచింది. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి 12 పరుగులు అవసరం కాగా మోహిత్‌శర్మ వేసిన లాస్ట్ ఓవర్‌లో రెండో బంతికి కెఎల్‌రాహుల్, మూడో బంతికి స్టొయినిస్‌లు ఔట్ అయిపోగా నాలుగో బంతికి బదోని,ఐదో బంతికి దీపక్‌హుడాలు రనౌట్‌గా వెనుదిరిగారు. దాంతో ఓవరాల్‌గా చివరి ఓవర్‌లో లక్నో నాలుగుపరుగులే చేయగలిగింది.

సీజన్‌లో ఆరోమ్యాచ్ ఆడిన గుజరాత్‌కు ఇది నాలుగో గెలుపు కాగా ఏడో మ్యాచ్ ఆడిన లక్నో జట్టుకు ఇది వరుసగా మూడో ఓటమి కావడం గమనార్హం. 136 పరుగుల లక్ష్యఛేదనలో లక్నో సూపర్‌జెయింట్స్ కెప్టెన్ కెఎల్‌రాహుల్ 68 పరుగులుచేసాడు. ఆతనికి ఓపెనర్ కెయిల్ మేయర్స్ 24పరుగులతో తోడుగా నిలిచాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకువచ్చిన కృనాల్ పాండ్య 23 పరుగులు చేసాడు. దాంతో 14.3 ఓవర్లు ముగిసే సమయానికి లక్నోటీమ్ రెండు వికెట్లనష్టానికి 106 పరుగులుచేసింది. కానీ అక్కడినుంచే గుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ వచ్చారు. దాంతో కెఎల్‌రాహుల్ కనీసం స్ట్రైక్ కూడా రొటేట్ చేయలేకపోయాడు. అలాగే నికోలస్ పూరన్ ఏడు బంతుల్లో ఒకే ఒక్కపరుగుచేసాడు. సిక్స్‌కోసం వెళ్లి మళ్లీ మూల్యం చెల్లించాడు.

చివరి ఓవర్‌లో బదోని ఎనిమిది, స్టొయినిస్,దీపక్ హుడాలు నిరాశపరిచారు. కెప్టెన్ రాహుల్‌కూడా ఒత్తిడికి గురయ్యి తొందరపడ్డాడు. దాంతో గెలిచే మ్యాచ్‌ని చేజేతులా లక్నో టీమ్ చేజార్చుకుంది. అంతముందు హార్దిక్ పాండ్య 66 పరుగులు చేసాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్‌టీమ్ ఆరువికెట్ల నష్టానికి 135 పరుగులుచేసింది. కెప్టెన్ హార్దిక్‌తోపాటు వికెట్‌కీపర్ వృద్ధిమాన్‌సాహా 47 పరుగులుచేసి చెప్పుకోదగిన స్కోర్లుచేసాడు. లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్లలో స్టొయినిస్, కృనాల్ రెండేసి వికెట్లు తీస్తే మిశ్రా, నవీన్ ఉల్ హక్ చెరో వికెట్‌తీసారు.



# వన్డేలపైనే ఫోకస్‌పెంచాలి

## మాస్టర్‌బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్

**ముంబయి:** వన్డే క్రికెట్‌లో బ్యాటర్ల పెత్తనమే నడుస్తోందని, బ్యాట్, బంతిమధ్య సమతూకంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ పేర్కొన్నాడు. సోమవారం నాటికి 50వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా మాస్టర్ బ్లాస్టర్ విలేకరులతో మాట్లాడాడు. టి20 మ్యాచ్ వేగంగా ముగుస్తోందని,మూడురకాల ఫార్మాట్లు భిన్నమైనవేనని కానీ ఇపుడు వన్డేలపై దృష్టిసారించాలని అన్నాడు. ఇందులో బ్యాట్ బంతికి మధ్య సమతూకం లేదని, ప్రస్తుత నిబంధనలు బ్యాటర్లకే మేలు చేసేలా ఉన్నాయని, రెండు కొత్త బంతులవల్ల రివర్స్ స్వింగ్ అనేదే లేకుండాపోయిందని బంతిరంగు మారదం, మృదువుగా మారడం లాంటివి లేదని, గతంలో బంతి రంగుమారడం వల్ల బౌలర్లకు లాభించేదని, మరోవైపు వలయం లోపల ఐదుగురు ఫీల్డర్లను మోహరించడంవల్ల స్పిన్నర్లు లైన్‌మార్చలేక పోతున్నారని ఓ ఆఫ్‌స్పిన్నర్ మిడిల్ స్టంప్‌లైన్‌లోనే బంతి వేయాల్సి వస్తోందన్నాడు. బౌలర్లు రక్షణాత్మకంగా మారిపోతున్నారని, కొన్ని సర్దుబాట్లు జరగాల్సి ఉందని సచిన్ అనాడు.

ఓ వన్డే మ్యాచ్‌ను 25 ఓవర్ల చొప్పున నాలుగు ఇన్నింగ్స్‌గా విభజించాలనే సూచనను ఆతడు మరోసారి ప్రస్తావించాడు. వన్డేను నాలుగు ఇన్నింగ్స్‌గా విభజించాలని గతంలో పరిష్కారంసూచించానని, 50 ఓవర్ల మ్యాచ్‌లో మొదట ఓ జట్టు 25 ఓవర్లు బ్యాటింగ్ చేయాలని, అనంతరం మరోజట్టు 25 ఓవర్లు బ్యాటింగ్ చేయాలని, ఆ తర్వాత ఎక్కడయితే మొదటిజట్టు బ్యాటింగ్ ఆగిందో అక్కడినుంచి తర్వాత 25 ఓవర్లను ఆటను కొనసాగించాలన్నాడు. చివరగా రెండోజట్టు మళ్లీ బ్యాటింగ్‌చేయాలని ఇలా అయితే టాస్‌కు పెద్దగా ప్రాధాన్యం ఉండదని, మంచు ప్రభావం కూడా పెద్దగా ఉండదని సచిన్ చెప్పాడు. టెస్టు క్రికెట్‌పై అభిమానులకు మరింతగా ఉత్కంఠ పెంచాలంటే అన్నిరకాల పిచ్‌లపై మ్యాచ్‌లు ఆడాలని సచిన్‌సూచనలుచేసాడు.

# ఆర్సీబీని కలవరపెడుతున్న గోగ్రీన్ జెర్సీ

## నేడు చిన్నస్వామి స్టేడియంలో రాజస్థాన్‌తో పోటీ




**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో పడుతూ లేస్తూ ముందుకుపోతున్న రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మరో రసవత్తరపోరుకుసిద్ధం అవుతోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం సొంతమైదానంలో మ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. పంజాబ్‌కింగ్స్‌పై అద్భుత విజయం అందుకున్న ఆర్సీబీ అదేజోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించాలనుకుంటోంది. గోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఆర్సీబీ ఈమ్యాచ్‌లోగ్రీన్ జెర్సీలతో బరిలోకి దిగుతోంది. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, చెట్లపెంపకంపై అవగాహన కల్పించేందుకు ఆర్సీబీ గడచిన దశాబ్దాకాలంగా కృషిచేస్తోంది. 2011 సీజన్‌నుంచి ప్రతి ఏడాది ఒకమ్యాచ్‌ను గ్రోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ జెర్సీలతో ఆడుతుంది. టాస్‌సందర్భంగా ప్రత్యర్థి జట్టుకు ఒక మొక్కను బహుమతిగా ఇస్తుంది. మూడు సీజన్ల తర్వాత ఆర్సీబీ సొంత మైదానంలో గ్రీన్‌జెర్సీతో దిగుతోంది. 100శాతం రీసైక్లింగ్ చేసిన జెర్సీలనే ఆర్సీబీ ఈమ్యాచ్‌లో ధరిస్తోంది. ఈ గ్రీన్‌జెర్సీలతో ఆడిన మ్యాచ్‌ల్లో ఆర్సీబికి మంచి రికార్డులేదు. ఇప్పటివరకూ 12 మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. 2015లో ఢిల్లీకేపిటల్స్‌తో జరిగిన ఒకమ్యాచ్ వర్షంతో రద్దయింది. 2011లో కొచ్చి టస్కర్స్‌తోజరిగిన తొలిగ్రీన్‌జెర్సీ మ్యాచ్‌లో ఆర్సీబి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. 2012లో ముంబయి ఇండియన్స్‌తో ఐదువికెట్ల తేడాతో ఓడింది. 2013లో పంజాబ్‌తోను, 2014లో చెన్నైతోను ఓటమి పాలయింది. 2016 సీజన్‌లో గుజరాత్ లయన్స్‌పై 144పరుగులతేడాతో గెలిచింది. 2017లో కెకెఆర్‌చేతిలోఓడిన ఆర్సీబీ 2018లో రాజస్థాన్, 2019లో ఢిల్లీకేపిటల్స్, 2020లో సిఎస్కే, 2021లో కెకెఆర్‌చేతిలో ఓటమి పాలయింది. గత ఏడాది సన్‌రైజర్స్‌తో జెరిగిన మ్యాచ్‌లో 67 పరుగుల తేడాతో గెలిచింది. రాజస్థాన్‌రాయల్స్‌తో ఆదివారం జరిగే మ్యాచ్‌లో గెలుస్తుందా లేక ఓటమి పాలవుతుందా అని ఫ్యాన్స్ కంగారుపడుతున్నారు.

# అరుదైన రికార్డు రాహుల్ సొంతం



**లక్నో:** ఐపిఎల్ 2023లో గుజరాత్ టైటాన్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో 14 పరుగుల వ్యక్తిగతస్కోర్‌వద్ద లక్నో సూపర్‌జెయింట్స్ కెఎల్‌రాహుల్ ఒక అరుదైన క్లబ్‌లోచేరాడు. రాహుల్ తన టీ20 కెరీర్‌లో ఏడువేల పరుగుల మార్కును అందుకున్నాడు. తన 210 మ్యాచ్‌ల కెరీర్‌లో రాహుల్ 42.42 సగటున ఆరుసెంచరీలు, 66 అర్థసెంచరీలసాయంతో ఈమార్కు సాధించాడు. ప్రపంచ క్రికెట్‌చరిత్రలో రాహుల్‌కు ముందు 40 మంది మాత్రమే టి20ల్లో ఏడువేల పరుగుల మైలురాయి అధిగమిం చారు. వీరిలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 44.14 సగటుతో ఒక్కడే రాహుల్‌కంటే మెరుగైన సగటుతో ఉన్నాడు. ప్రస్తుతం లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరుగు తున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జట్టు నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్లుకోల్పోయి 135 పరుగుల నామమాత్రపు స్కోరుచేసింది. ఈమ్యాచ్ లోనే రాహుల్ అరుదైన రికార్డును సొంతంచేసుకున్నాడు. అలాగే ఐపిఎల్ 16వ సీజన్‌లో లక్నో కెప్టెన్ అరుదైన ఫీట్‌నుకూడా సాధించాడు. ఓపెనర్‌గా 50 ప్లస్‌స్కోరును ఎక్కువసార్లు నమోదుచేసిన మూడో ఆటగాడిగా రాహుల్ నిలిచాడు. రాహుల్ ఓపెనరుగా 34 సార్లు 50కిపైగా స్కోరు నమోదుచేసాడు. ఈ క్రమంలో గౌతమ్ గంభీర్ 34 సార్లు నమోదుచేస్తే ఆయన ప్లేస్‌ను బ్రేక్‌చేసి మూడోస్థానంలోకి వచ్చాడు. కాగా గంభీర్ ఇపుడు ఎల్ఎస్‌జికి మెంటార్‌గా ఉన్నాడు. మొదటిస్థానంలో ఢిల్లీక్యాపిటల్స్ డేవిడ్ వార్నర్ 57 సార్లు ఫిఫ్టీప్లస్‌స్కోరుచేసాడు. వార్నర్ తర్వాత 48సార్లు 50కిపైగా స్కోర్లుసాధించి రెండోస్థానంలో శిఖర్‌ధావన్ నిలిచాడు.

# రిటైర్మెంట్ దిశగా ధోనీ సంకేతాలు



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహీంద్రసింగ్ దోనీకి ఆటగాడిగా ఇదే చివరి ఐపిఎల్‌సీజన్ కావచ్చని చాలామంది ఫ్యాన్స్, క్రికెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఈసీజన్ ముగిసిన తర్వాత ధోనీకి బిసిసిఐ పెద్ద బాద్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనికూడా ప్రచారంఉంది. ఈనేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై సిఎస్కే గెలిచిన తర్వాత ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. కెరీర్ చివరిదశలో తానుఉన్నానని అన్నాడు. ఆటను ఆస్వాదిస్తున్నానన్నాడు. ఈ సీజనే తనకు చివరిది అనేదిశగా ధోనీ సంకేతాలిచ్చాడు. ఈమధ్యనే రిటైర్మెంట్‌పై ధోనీ స్పందిస్తూ నిర్ణయం తీసుకోడానికి చాలా సమయం ఉందని, సిఎస్కే ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సి ఉందన్నాడు. నేను ఏదైనా చెబితే కోచ్‌ఒత్తిడికి లోనవుతాడని మహీ చెప్పాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ అనంతరం వ్యాఖ్యాత హార్షాభోగ్లేతోమాట్లాడిన ధోనీ తన వయసు గురించి ఆసక్తికరంగా మాట్లాడాడు. తనకు వయసు మీదపడిందన్నాడు. సన్‌రైజర్స్ కెప్టెన్ ఐడెన్‌మార్‌క్రమ్ క్యాచ్ అందుకున్నందుకుగాను తనకు బెస్ట్ క్యాచ్ అవార్డు ఇవ్వకపోవడంపై మహీ నిరాశచెందాడు.

# వాణిజ్యం

# వాణిజ్య రంగంలో భారత్ భేష్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రపంచ దేశాల్లో భారత్ సత్సంబంధాలు పెరుగుతున్న వేళ వ్యాపార లావాదేవీలు కూడా భారీగానే జరుగుతున్నాయి. ఈ కారణాంగానే ప్రపంచ బ్యాంకు లాజిస్టిక్ పెర్ఫామెన్స్ ఇండెక్స్ 2023 జాబితాలో భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. 139 దేశాల ఈ సూచికలో 2018లో 48వ ర్యాంకులో ఉన్న భారత్, ఆరు స్థానాలు ఎగబాకి తాజా సూచికలో 38వ ర్యాంకుని సొంతం చేసుకుంది. సాఫ్ట్ అండ్ హార్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు టెక్నాలజీలోనూ గణనీయమైన పెట్టుబడులు పెట్టడం వల్ల భారత్ ర్యాంకులు మెరుగుపడేందుకు దారితీసింది. అంతర్జాతీయ షిప్‌మెంట్ 2013లో కూడా భారత్ ర్యాంకింగ్ గణనీయంగా మెరుగుపడింది. 2018లో 44వ స్థానంలోని భారత్, ఇప్పుడు 22కి చేరుకుంది. అలాగే లాజిస్టిక్స్ సామర్థ్యం, సమానత్వంలో కూడా 4 స్థానాలు ఎగబాకి 48వ ర్యాంక్‌కు చేరింది. ఇంకా టైమ్‌లైన్ల ర్యాంకింగ్స్ పరంగా కూడా భారత్ 17 స్థానాలు ఎగబాకి గణనీయమైన మెరుగుదలని సాధించింది. అదనంగా ట్రాకింగ్ అండ్ ట్రేసింగ్‌లో కూడా 3 స్థానాలను మెరుగుపరుచుకుని 38వ స్థానంలో నిలిచింది. దేశంలో ఒక దాని తర్వాత మరొకదాని డిజిటలైజేషన్, ముఖ్యంగా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో 70శాతం కంటే వేగంగా పోర్టులు అందుబాటులోకి వస్తుంటాయి. అలాగే భారత్‌లో గ్రీన్ లాజిస్టిక్స్ కోసం డిమాండ్ పెరుగుతోంది. వీటితో పాటు 75 శాతం షిప్పర్లు వెతుకుతున్న పర్యావరణ అనుకూలమైన పరిస్థితులు ఇండియాలో ఉన్నాయని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది.



# కొత్త వ్యాపారంలోకి రిలయన్స్!

**ముంబై, ఏప్రిల్ 22:** కొన్ని నెలలుగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ అనేక కొత్త వ్యాపారాల్లోకి వేగంగా విస్తరిస్తోంది. గతంలో ఎన్నడూ చూడని వేగంతో కొత్త వ్యాపారాలను కొనుగోలు చేస్తోంది. అయితే ఇప్పుడు అంబానీ తీసుకున్న నిర్ణయం టాటాలకు పెద్ద పోటీగా నిలవనుంది. బిలియనీర్ అంబానీ దేశంలో టాటాలు నిర్వహిస్తున్న స్టార్‌బక్స్‌తో పోటీ పడటానికి సిద్ధమవుతోంది. వివరాల్లోకి వెళితే బ్రిటిష్ శాండ్‌విచ్ అండ్ కాఫీ చైన్ 'ప్రెట్ ఎ మాంగర్' తాజాగా భారత మార్కెట్లోకి అడుగు పెట్టింది. టీ ఎక్కువగా తాగే దేశంలో కాఫీ వ్యాపారానికి చెందిన మొదటి స్టోర్‌ను ముంబైలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లోని మేకర్ మ్యాక్సిటీలో ప్రారంభించింది. అయితే రిలయన్స్ రిటైల్ అనుబంధ సంస్థ రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్ ప్రాంఛైజీ భాగస్వామ్యం కోసం గత యేడాది బ్రిటిష్ యజమానితో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా తొలి యేడాది దేశంలో 10 'ప్రెట్ ఎ మ్యాంగర్' స్టోర్‌లను ప్రారంభించనున్నారు. తాజా ముడిపదార్థాలు, ప్రత్యేక రుచులను అందించాలని నిర్ణయించినట్లు రిలయన్స్ ప్రతినిధి వెల్లడించారు. ఈ బ్రాండ్ భారతదేశంలోని విమానాశ్రయాలపై దృష్టిపెడుతుందని గత యేడాది చెప్పారు. ఒప్పందం ప్రకారం రానున్న ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 100 ప్రెట్ ఎ మ్యాంగర్ స్టోర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయితే పోటీదారుగా ఉన్న టాటా స్టార్‌బక్స్ 30 నగరాల్లో 275 స్టోర్‌లను కలిగి ఉంది. 50శాతం వాటాతో అమెరికన్ కాఫీ చైన్ స్టార్‌బక్స్‌ను దేశంలో టాటాలు నడుపుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో టాటాలు కొత్తగా రికార్డుస్థాయిలో 50 స్టోర్లను ప్రారంభించారు. రిలయన్స్ తాజా నిర్ణయం దీర్ఘకాలంలో టాటాలకు పెద్ద పోటీని ఇవ్వనుంది.



# 45% క్షీణించిన ఎస్ బ్యాంకు లాభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రైవేట్ రంగ ఎస్ బ్యాంకు శనివారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 2023 జనవరి-మార్చి త్రైమాసికంలో నికరలాభం యేడాది ప్రాతిపదికన దాదాపు 45శాతం తగ్గిందని ఎస్ బ్యాంకు తెలిపింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో లాభం రూ.367.46 కోట్ల నుంచి రూ.202.43 కోట్లకు పడిపోయింది. ఇది యేడాది ప్రాతిపదికన 45శాతం క్షీణతను సూచిస్తుంది. ప్రస్తుత కాలంలో మొండి బకాయిలకు కేటాయింపులు పెరగడంతో లాభం తగ్గినట్లు బ్యాంకు పేర్కొంది. అయితే త్రైమాసికానికి నికర లాభం డిసెంబర్ 31, 2022తో ముగిసే మూడు నెలల కాలానికి రూ.51.52 కోట్లతో 293 శాతం పెరిగింది. నికర వడ్డీ ఆదాయం కూడా రూ.2,105 కోట్లకు పెరిగింది. ఇది క్రితం యేడాదితో పోలిస్తే 15.7 శాతం ఎక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బ్యాంకు మొత్తంఆస్తులు రూ.3,54,786.13 కోట్లుగా ఉన్నాయి. ఇది 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.3,18,220.23 కోట్ల నుంచి దాదాపు 11.49 శాతం పెరిగింది. బ్యాంకు ఆపరేటింగ్ కార్యకలాపాల ద్వారా నికర నగదు రూ.25,626.01 కోట్లుగా ఉంది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 8.47 శాతం ఎక్కువ. ఈ మార్చి త్రైమాసికంలో వడ్డీయేతర ఆదాయం 1,082 కోట్ల రూపాయలుగా ఉంది.

# బ్లూ టిక్ చందా నేను కడతా: మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** బ్లూ టిక్ కావాలంటే చందా కట్టాలనే విధానాన్ని ట్విట్టర్ అమల్లో పెట్టడంతో మన దేశంలో ఎంతో మంది సెలబ్రిటీలు బ్లూ టిక్ కోల్పోయారు. వీరంతా బ్లూ టిక్ కోసం ట్విట్టర్ నిర్దేశించిన మేర చందా చెల్లించలేదు. మన దేశంలోనే అని కాదు, ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలోనే యూజర్లు ట్విట్టర్ బ్లూ టిక్ చందాపై స్పందించలేదు. బిల్‌గేట్స్ కూడా బ్లూ టిక్ కోల్పోయారు. మన దేశంలో అయితే షారూక్ ఖాన్, విరాట్ కోహ్లీ ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద జాబితాయే ఉంది. అయితే కొందరు వ్యక్తులకు మాత్రం బ్లూ టిక్‌ను ట్విట్టర్ తొలగించలేదు. సరి కదా వారి తరపున చందాని ట్విట్టర్ యజమాని అయిన ఎలాన్‌మస్క్ స్వయంగా చెల్లిస్తానని ప్రకటించారు. అమెరికా రచయితలు అయిన స్టీఫెన్ కింగ్, లెబ్రాన్ జేమ్స్ ఈ జాబితాలో ఉన్నారు. తాను ట్విట్టర్ బ్లూ టిక్ చందా కట్టబోనని జేమ్స్ లోగడే ప్రకటించారు. దీంతో కొందరు ప్రముఖులు ట్విట్టర్‌లోనే ఉండాలని కోరుకుంటున్న మస్క్ తాను వారి తరపున చందా చెల్లించాలని నిర్ణయించారు. నా ట్విట్టర్ అకౌంట్ బ్లూ టిక్‌కు సబ్‌స్క్రైబ్ అయినట్లు సూచిస్తోంది. కానీ నేను ఎలాంటి చందా చెల్లించలేదు. నేను ఫోన్ నంబర్ ఇచ్చినట్లు ట్విట్టర్ అకౌంట్ చెబుతోంది. కానీ నేను ఇవ్వలేదు అంటూ స్టీఫెన్ కింగ్ పోస్ట్ చేశారు. దానికి మీకు ఆహ్వానం, నమస్తే అని మస్క్ రిప్లయ్ ఇచ్చారు.




# సుందర్ పిచాయ్‌కి రూ.1850 కోట్ల పారితోషికం

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ 2022 సంవత్సరానికి గానూ 226 మిలియన్ డాలర్లు అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.1850 కోట్లకు పైమాటే పారితోషికం అందుకున్నారు. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. కంపెనీలో సగటు ఉద్యోగి వేతనంతో పోలిస్తే ఇది 800 రెట్లు ఎక్కువగా ఉండడం విశేషం. ఇక గత మూడేళ్లుగా పిచాయ్ స్థిరంగా 2 మిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుకుంటున్నట్లు కంపెనీ తెలిసింది. అయితే ఆర్థిక మాంద్యం భయాలతో గూగుల్‌లో పెద్ద సంఖ్యలో లేఆఫ్‌లు చేపడుతున్న వేళ, పిచాయ్ ఈ స్థాయిలో పారితోషికం అందుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఖర్చు నియంత్రణలో భాగంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఆల్ఫాబెట్ ఈ యేడాది జనవరిలో ప్రకటించిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా సంస్థలో ఉన్న మొత్తం ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఆల్ఫాబెట్ ఈ యేడాది జనవరిలో ప్రకటించిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా సంస్థలో ఉన్న మొత్తం ఉద్యోగుల్లో ఇది 6 శాతం కావడం విశేషం. దీంతో ఉద్యోగులు నిరసన బాటపట్టారు. ఈ నెల ఆరంభంలో లండన్ కార్యాలయం నుంచి గూగుల్ ఉద్యోగులు వాకౌట్ చేశారు.




# దేశంలోనే మొట్టమొదటి లిథియం ఇయాన్ ప్లాంట్ ప్రారంభం..

**బెంగళూరు, ఏప్రిల్ 22:** లాగ్ 9 మెటీరియల్స్, బెంగళూరుకు చెందిన నానోటెక్నాలజీ కంపెనీ జక్కూర్‌లో వారి మొట్టమొదటి స్వదేశీ లిథియం-ఇయాన్ బ్యాటరీ సెల్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ సదుపాయం ఎలక్ట్రిక్ వాహనాల కోసం అలాగే యుపిఎస్, బ్యాకప్ పవర్ సిస్టమ్స్ వంటి స్టాటిక్ అప్లికేషన్‌ల కోసం సెల్‌లను ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ వారి సెల్‌లు మెరుగైన శక్తి సాంద్రతలు, తగ్గిన సామర్థ్య నష్టాలు, తక్కువ ప్రాసెసింగ్ సమయాలను కలిగి ఉంటాయని పేర్కొంది. సెల్‌లు ఇతర పోల్చదగిన కణాల కంటే 52శాతం చిన్నవిగా ఉంటాయని, ప్యాకేజింగ్ సామర్థ్యాలను కూడా మెరుగుపరుస్తాయని వివరించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో లాగ్ 9 వారి సెల్ పోర్ట్‌ఫోలియోలో రెండు రకాల సెల్‌లను వివిధ కెమిస్ట్రీలతో కలిగి ఉంది. ఎల్‌టిఓ (లిథియం టైటానెట్ ఆక్సైడ్), ఎల్ఎఫ్‌పి (లిథియం ఫెర్రో ఫాస్ఫేట్) ప్రదర్శించారు.

# క్యాంపస్ నిర్మాణం నిలిపివేసిన గూగుల్

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** ఆదాయాలు తగ్గుతున్న తరుణంలో ఖర్చుల కట్టడికి గూగుల్ విశ్వప్రయత్నాలే చేస్తోంది. గూగుల్ తాజాగా శాన్ హోసే నగరంలో తలపెట్టిన ఓ భారీ క్యాంపస్ నిర్మాణాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఈ కాంట్రాక్ట్ చేజిక్కించుకున్న సంస్థకు గూగుల్ నుంచి ఎటువంటి సమాచారం అందకపోవడంతో నిర్మాణం ప్రస్తుతానికి అటకెక్కినట్లే అని ఈ వ్యవహారంతో గూగుల్ భారీ క్యాంపస్ నిర్మాణం నిలిపివేత సంబంధం ఉన్న వర్గాలు వ్యాఖ్యానించాయి. డౌన్ టౌన్ వెస్ట్ పేరిట గూగుల్ భారీ క్యాంపస్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం 82 ఎకరాల్లో నేలను చదును చేసి నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేసింది. ఈయేడాది చివర్లో పనులు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ భవంతి నిర్మాణపనులను చేజిక్కించుకున్న నిర్మాణసంస్థకు తదుపరి చర్యలపై గూగుల్ నుంచి ఇప్పటివరకూ ఎటువంటి సమాచారం అందలేదు. కాగా గతేడాది చివరి త్రైమాసికంలో గూగుల్ ఆదాయం, రాబడులు సంస్థ అంచనాల కంటే తక్కువగానే నమోదయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో గూగుల్‌కు ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంలో కోత పడింది. ఈ క్రమంలోనే ఖర్చులు తగ్గించుకునేందుకు గూగుల్ నానా యాతనా పడుతోంది. ఉద్యోగులను తొలగించడంతో పాటూ మిగిలిన వారికిఆఫీసుల్లో ఇచ్చే అనేక సౌకర్యాలకు కత్తెరవేసింది. ఈ యేడాది నియామకాల్లోనూ ఆచితూచి వ్యవహరిస్తామని కూడా ప్రకటించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14

# భక్తిశ్రద్ధలతో ఘనంగా ఈదుల్ ఫీతర్ (రంజాన్) వేడుకలు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** స్నేహ, సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా ఈదుల్ ఫీతర్ (రంజాన్) వేడుకలు ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో ముస్లింలు శనివారం ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను స్థానిక ఈద్గాలో ఘనంగా జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తి శ్రద్ధలతోపాటించిన ముస్లింలు శుక్రవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. పండుగ రోజున తయారు చేసిన తీపి వంటకమైనా షీర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి ఈదుల్ ఫీతర్ పండుగ ప్రత్యేక నమాజ్ ప్రార్థనలను ఈద్గాలో నిర్వహించారు. ఈద్గాలో మత గురువులు మౌలానా మహ్మద్ నౌమాన్ హష్మీ, మౌజన్, ఖాజా పాషా ప్రత్యేక నమాజ్ ఖురాన్ లోని సూక్తులను చదివారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర, వస్త్ర దానంతో పాటు షీర్ ఖుర్మాను పంచారు. ఈ సందర్భంగా బిజిగిరిషరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి సదయ్య, ఎంపిటిసి రాచపల్లి రాజయ్య, కోరపల్లి గ్రామ సర్పంచ్ గిరవేన రమా రాజయ్య, మాజీ సర్పంచ్ యుగంధర్ రెడ్డి లకు దర్గా కమిటీ వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలీ, సయ్యద్ సమీర్‌తో పాటు దర్గా అండ్ ఈద్గా కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఇక్బాల్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యనిర్వహణ అధ్యక్షులు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, కోశాధికారి మొహమ్మద్ మహమూద్, సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు తస్లీమ్ పాషా, ఫక్రుద్దీన్, మాజీ అధ్యక్షులు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అంజన్నను దర్శించుకున్న
# సినిమా డైరెక్టర్ రాజ్ కార్తికేస్



**మల్యాల, ప్రభాత వార్త:** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం సినిమా దర్శకులు చెన్నమాధవుని రాజ్ కార్తికేస్ స్వామి వారిని దర్శించుకుని తన దర్శకత్వంలో ఆంజనేయ స్వామి కథతో తెరకెక్కించబోతున్న సినిమా దండకం స్క్రిప్ట్ ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్రచార్యులతో ఆంజనేయ స్వామి వారి చరిత్ర, మహత్యం పలు అంశాలపై కథ గురించి చర్చించారు. అనంతరం సినిమా డైరెక్టర్ రాజ్ కార్తికేస్ మాట్లాడుతూ.... తాను స్వతహాగా ఆంజనేయ స్వామి వారి భక్తుడని మొదటి సారి దర్శకత్వంలో రాజ్ కహాని సినిమాను కొండగట్టులో స్వామి వారిని దర్శించుకుని తెరకెక్కించిన చిత్రం స్వామి వారి ఆశీస్సులతో ఇటీవలే విడుదలై ప్రేక్షకుల ఆధరాభిమానాలతో బ్రహ్మాండంగా విజయవంతం అయిందని అన్నారు. రెండవ సినిమా ఎంతో మహిమాన్వితమైన శ్రీ ఆంజనేయ స్వామి వారి చరిత్ర మహత్యం, ఆధ్యాత్మికత కలగలిపి " దండకం " అనే సినిమా ను అతి త్వరలోనే కొండగట్టు, కొడిమ్యాల పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ కు లోకేషన్ లో త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల భారాస అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మొగిలిపాలెం రమేష్, నేరెళ్ళ సాయి కుమార్ గౌడ్, ధార్మికేస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు,ఇడ్ల స్థలాలు ఇవ్వాలి

**- టీపెన్షనర్స్, సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీపెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్‌తో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని హరి అశోక్‌కుమార్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లగా జర్నలిస్టుల స్వంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. బస్‌పాస్‌లపై 100 శాతం రాయితీ కల్పించాలని, బస్‌పాస్‌ల్లో కుటుంబ సభ్యులు అందరికీ రాయితీ వర్తింజేయాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులకు జర్నలిస్టు బంధు ప్రకటించాలని, ఈ డిమాండ్లను తీరుస్తూ ఇండ్ల స్థలాలు సత్వరం కేటాయింపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ,అందుకు ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని కోరుతూ, తమ అసోసియేషన్స్ తరపున ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు.




# మసీదుల అభివృద్ధికి కృషి చేస్తా

**- స్నేహభావానికి మత సామరస్యానికి ప్రతీక రంజాన్**

**- ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** మసీదుల అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఈద్గాలో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... స్నేహభావానికి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. మసీదుల అభివృద్ధికి ఎన్ని లక్షల నిధులైన మంజూరి చేసి అభివృద్ధి చేస్తామని, లైటింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాతకాల రమేష్, కుతాడీ రాజయ్య, గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ముస్లీం మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# తలాపున మానేరు... తాగునీటి తంటాలు

**- పారుపల్లిలో పని చేయని చేతి పంపులు**

**- పట్టించుకోని అధికారులు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**ముత్తారం, ప్రభాతవార్త:** తలాపున మానేరు ఉన్న తాగునీటి కోసం తంటాలు పడుతున్న దయనీయ పరిస్థితి ఆ గ్రామ ప్రజలది. ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజుల క్రితం గాలి వాన భీభత్సం సృష్టించడంతో గ్రామానికి పక్క నే ఉన్న మానేరు నుంచి సరఫరా అయ్యే మంచి నీటి పైప్‌లైన్‌కు సంబంధించిన త్రీ ఫేజ్ మోటార్‌కు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఈ పైప్‌లైన్ మోటార్‌కు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించకపోవడంతో పైప్‌లైన్ ద్వారా గ్రామానికి నీటి సరఫరా ఆగిపోయింది. గత మంచినీటి కోసం గ్రామస్తులు నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని చేతి పంపులను ఆశ్రయిస్తే వాటి పరిస్థితి చెప్పనవసరం లేదు. గత మూడు నెలలుగా చేతి పంపులు చెడిపోయి ఉండటంతో అటు పైప్‌లైన్ ద్వారా, ఇటు చేతి పంపుల ద్వారా నీరు అందకపోవడంతో గ్రామస్తులు వ్యవసాయ పొలాల వద్ద ఉన్న పంపులను ఆశ్రయించిన పరిస్థితి నెలకొంటుంది. చెడిపోయి చేతి పంపులను మరమ్మత్తులు చేయకుండా, అటు పైప్‌లైన్ మోటార్‌కు విద్యుత్ సరఫరా పునరుద్ధరించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతులపై ప్రకృతి కన్నెర్ర

**- అకాల వర్షానికి తడిసిన వరిధాన్యం**

**- గంభీరావుపేట మండలంలో భారీ ఈదురు గాలుల వర్షం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పండించే రైతులపై ప్రకృతి కన్నెర్రచేస్తుంది. గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం వీచిన భారీ ఈదురు గాలుల భారీ వర్షానికి వరిధాన్యం నీటిపాలైంది. ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలు గ్రామాల్లోని పంట పొలాల్లో వరిచేలు నేలకొరిగాయి. కోతకు వచ్చిన పంట పొలాలు కనుల ఎదుట తడిసి ముద్దవ్వడం రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. కోత పట్టిన వరిధాన్యాన్ని ఎక్కడికి అకకకడ పంట పొలాల దగ్గరే ధాన్యం కుప్పలుగా పోసి విక్రయించే క్రమంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అందుబాటులో మార్కెట్ యార్డులు లేకపోవడం రైతులు కోతపట్టిన వరిధాన్యం రోడ్లపైనే కుప్పలుగా పోసి నిల్వ చేయడంతో వర్షానికి ధానమయం కొట్టుకుపోతుందని రైతులు వాపోతున్నారు. అకాల వర్షాలు పడితే ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రాంత రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. రైతుల వద్ద ఉన్న కొద్దిపాటి టార్పాలిన్ సంచులను అప్పటి పూర్తి ధాన్య కుప్పలపై కప్పు తుండి



కొంతమంది రైతులు కుప్పలకు కాపలా కాస్తున్నారు. మండలంలో పంట పొలాలు కోతపడుతుండి పదిరోజులు కావస్తున్నా పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు ఎప్పుడు కురుస్తాయో తెలియని పరిస్థితి నెలకొని ఉండగా ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రాంత రైతులు కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

### -- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ఐకెపి, డిసిఎంఎస్ అలాగే ఓదెల మండల కేంద్రంలో పిఏసిఎస్, ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ.... రైతు సంక్షేమమే రైతు అభివృద్ధి అని సిఎం కేసీఆర్ అన్నారు అని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఒక క్వింటాల్ కు 2060 రూపాయలను పొందాలని అన్నారు. దళారులకు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, సరోజన మొండయ్య, సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, రైతు సమితి జిల్లా డైరెక్టర్ కందుల సదాశివ్, ఏపిఎం లత మంగేశ్వరి, సిసి అంజిరెడ్డి, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్, పోతుగంటి రాజు, మధు, పోచెట్టి, మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, స్వామి, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ లు మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు కుమారస్వామి, కుమార్, సదానందం, లక్ష్మణ్, రాజేశం, తిరుపతి, బుచ్చిరెడ్డి, మల్లయ్య, శంకర్ రావు, శ్యామ్, రవి, తిరుపతి, సది, అనిల్, రామస్వామి, మల్లయ్య, రాయమల్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై పిడుగు పడి గీత కార్మికుడు మృతి



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొండగట్టు వద్ద శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో పిడుగుపాటుకు గీత కార్మికుడు దుర్మరణం చెందాడు. ముత్యం మల్లేశం (60)గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కిన సమయంలో ఒకసారి వర్షంతో పాటు చెట్టుపై పిడుగు పడడంతో ఆకస్మాత్తుగా జారిపడి మృత్యువాత పడ్డాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మిక సంఘం నాయకులతో పాటు ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి కోరారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఆనందోత్సాహాల మధ్య భక్తి శ్రద్దలతో రంజాన్ వేడుకలను ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలతో జరుపుకున్నారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర, వస్త్ర దానంతో పాటు షీర్ ఖుర్మాన్ పంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కుమారస్వామి, ఉప సర్పంచ్ భానుచందర్ లు ముస్లీం సోదరులతో ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సర్వరాజ్ అహ్మద్, అమిత్, నసీరుద్దీన్, మజార్, రియాజుద్దీన్, ఫసియుద్దీన్, మతీన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## జవానుల మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

మల్యాల, ప్రభాత వార్త: ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడుల్లో దేశ సైనికులు మృతి చెందగా దర్శటన పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామానికి చెందిన యువకులు, సైనికులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ర్యాలీ నిర్వహించారు. ముత్యంపేట ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, గుర్రం శ్రీధర్ గౌడ్, పొన్నగంటి గౌతం అశోక్, మెడబోయిన వెంకటేష్, బొజ్జ నర్సయ్య, రాజేశం, మల్లేశం, అర్జున్, మధు, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో అకాల వర్షం

### -వర్షానికి కూలిన టెంట్లు.... తడిన భట్టి విక్రమార్క

### -చెట్ల చాటుకు పరుగులు తీసిన నాయకులు



జమ్మికుంట, ప్రభాత వార్త: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో నిన్నటి వరకు భానుడు సెగలు కక్కితే.... ఇప్పుడు వరుణదేవుడు కుంభవృష్టి కురిపించాడు. మడిపల్లి, శాంతి నగర్ లో బస చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ను వర్షం తడిసి ముద్ద చేసింది. గాలి వానకు వేసిన టెంట్లు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయి. మొత్తం సామాగ్రి తడిసిపోయింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆయన అనుచరుల కోసం వండిన వంట పదార్థాలన్నీ నీటిపాలయ్యాయి. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రులకు, సహచరులందరికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. దాదాపు గంట పాటు కురిసిన భారీ వర్షానికి పాదయాత్ర సామాగ్రి మొత్తం నీటిపాలైంది. అప్పట్లో రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలోను ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు ఇలాంటి వానలు పడి వాతావరణాన్ని ఒక్కసారిగా ఆహ్లాదంగా మార్చేశాయని రాజకీయ పండితులు, విశ్లేషకులు గుర్తు చేసుకున్నారు.

## వీణవంక మండల కేంద్రంలో శక్తి కేంద్రాల సమావేశం

### - హాజరైన జిల్లా అధ్యక్షులు



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలో శనివారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరగగా దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... బూత్ స్వశక్తి అభియాన్ బూత్ ల వారిగా కార్యక్రమాల నిర్వహణ, పార్టీ బలోపేతం చేయడం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాత అతలా కుతలం

### - రైతుకు విరిగిన చెయ్యి



గంగాధర ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగిరెడ్డిపూర్, లక్ష్మీదేవిపల్లి, బూర్గుపల్లి, గంగాధర తదితర గ్రామాలలో శనివారం అకాల వర్షంతో అన్నదాతను అతలా కుతలం చేసింది. వర్షానికి ధాన్యం ముద్దాయింది. ధాన్యం కాపాడుకోవటంలో ప్రమాదదవశాత్తు రైతు చేయి విరిగింది. బోరుమన్న అన్నదాత వారం రోజులుగా ధాన్యం అరబెట్టడంలో నిమగ్నమవడంతో శనివారం కురిసిన వడగండ్లతో కూడిన వర్షం రైతుకు దు:ఖాన్ని మిగిల్చింది. ధాన్యం తూకం వేయడంలో జాప్యం మరింత నిరాశ కలిగిస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. యాసంగి పంట వేయడం మొదలు అడుగడుగున కష్టాలు ఎదుర్కుంటున్నారు. కొద్దోగొప్పో పండిన పంటను అమ్ముకుందామంటే అది ఆదిలోనే హంసపాదులా ప్రకృతి నష్టాలు తెచ్చిపెడుతుంది. అదిక పెట్టుబడులు పెట్టి కష్టపడి యాసంగి లాబదాయం అని బావించిన వడగండ్ల వాన ఓ వైపు కుదిపేసింది. కాస్తో కూస్తో పండించిన పంట వర్షర్పం కావడంతో రైతులు బోరుమంటూ విలపిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ధాన్యం తూకం వేయించాలని రైతులు కోరుతునానరు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



ధర్మపురి, ప్రభాతవార్త : ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళలో ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించారు. పిల్లల నుండి వృద్ధుల వరకు మజీదులు, ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు జరిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పేదవారికి అన్నదానంతో పాటు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాజా అంజద్ అలీ, కార్యదర్శి ఫసీ, ముస్లిం మైనార్టీ నాయకులు ఆలీమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ళ వానతో వరి, మామిడి తోటలకు తీవ్ర నష్టం



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలంలో అకాల వర్షాలతో పాటు వడగళ్ళ వాన వల్ల వరి పంట రైతులు, మామిడి తోటల రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. శుక్రవారం సాయంత్రం శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ళ వాన మూలంగా మండలంలోని పోతారం, కొండగట్టు, మద్దుట్ల, రామ్ సాగర్ శివారులలో కోత దశకు వరి పొలాలు నేలకొరిగాయి. అంతేకాకుండా ఈదురుగాలులతో వడగండ్ల భీభత్సం వల్ల మామిడి తోటలలో మామిడికాయలు రాలిపోయి రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు. మద్దుట్ల నుండి రాంసాగర్ వెళ్ళే దారిలోని వరి, మామిడి తోటలు దెబ్బతిన్నాయి. మామిడి తోటల దిగుబడి ఈసారి తగ్గిపోగా ఆపై వడగళ్ళ వాన ఈదురుగాలులతో మరింత రైతులకు నష్టాన్ని గురిచేశాయి. పంటలు మామిడి తోటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతుకు పండించిన పంటకు గిట్టుబాటు ధర

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



రైతు ఆరుగాలం కష్టపడి పండించి ధాన్యానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాల్లోనే సరై గిట్టుబాటు ధర లభిస్తుందని రైతు కష్టం తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రంలో రైతులకు ఏలాంటి కష్టాలు ఉండవని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. శనివారం మంథని మార్కెట్ యార్డులో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారని దీనికోసం రైతుకు కావల్సిన అన్నివిధాలుగా సహాయసహాకారాలను ముఖ్యమంత్రి అందిస్తున్నాడని ఆయన అన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా గ్రామగ్రామాన రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ధాన్యం విక్రయించటానికి వచ్చే రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్నివిధాలుగా సౌకర్యములు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సంఘం సిఈవో మామిడాల అశోక్‌కుమార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్‌విండో, మార్కెట్‌కమిటీ డైరక్టర్లు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుంది

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



మతసామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అదేవిదంగా ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషిచేస్తామని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని కూచ్‌రాజ్‌పల్లి వద్ద ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థన అనంతరం ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాటా ్లడుతూ ఆనాటి నుండి ఈనాటి తాను ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కృషిచేస్తున్నానని నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ వర్గాల సమస ్యల పరిష్కారంతో పాటు వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నానని ఆయన అన్నారు. అనేక సంవత్సరాల నుండి ఉస్మాన్‌పుర వాసులు అనేక సమస్యలతో ఉండగా నేడు వారు సంతోషంగా ఉంటున్నారని అన్నారు. తాము ఏనాడు ఓట్ల కోసం సీట్ల కోసం అట్టడుగు వర్గాల వారిని వాడుకోలేదన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర దీక్షలు చేస్తారని ఆయన కొనియాడారు. రంజాన్ పండుగ రోజు అన్ని మతాల వారు ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలుపుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ దాతృత్వానికి ప్రతీక

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రంజాన్ పండుగ దాతృత్వానికి, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు ప్రతీక అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం గోదావరిఖని శారదానగర్ అహ్లె హదిస్ ఈద్గాలో, ఫోర్ ఇంక్లయిన్ ఈద్గా వద్ద, రామగుండంలో జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేహని, మనిషిలోని చెడు భావాలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు.

## అమరులైన సైనికులకు కొవ్వత్తులతో నివాళి

ముత్తారం, ప్రభాతవార్త.



జమ్ము కాశ్మీర్‌లో పూంచ్ జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన గ్రానైట్ల దాడిలో అమరులైన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకుంటూ ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో కొవ్వత్తులతో నివాళి అర్పించారు. సర్పంచ్‌వేల్పూరి సంపత్ రావు ఆధ్వర్యంలో మృతి చెందిన జవాన్ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి, కొవ్వత్తుల నివాళి అర్పించారు.

## ఈద్ అల్-ఫితం వల్ల ప్రేమ, సంరక్షణ, కరుణ ఉంటుంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈద్ అల్ - ఫితర్ ప్రేమ, సంరక్షణ, కరుణ, సర్వశక్తిమంతుని కృతజ్ఞతలు చూపే పండుగనే రంజాన్ అని ప్రసంగీకులు హిమామ్ రఫీక్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ఈద్గాలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రుడిని చూసిన తరువాత ప్రపంచ వ్యాప్తంగా బిలియన్ల మంది ముస్లింలు ఈద్ అల్ -ఫితర్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ నెలలో ముస్లింలు ఉపవాసం ఉంటారని, సర్వశక్తిమంతుని అవిధేయతకు దారి తీసే అన్ని కార్యకలాపాలకు దూరంగా ఉంటారని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిం సహూర్, ఇఫ్తార్, తరావీహ్ ప్రార్థన కఠినమైన దినచర్యను అనుసరిస్తారని అన్నారు. ముస్లింలు జకాత్ (తప్పనిసరి విధి) చెల్లించడం ద్వారా పేదలకు సహాయం చేస్తారని అన్నారు. ఈ విషయాలు వారికి సర్వశక్తిమంతునితో కనెక్ట్ అవ్వడానికి, ఆధ్యాత్మికంగా వారికి జ్ఞానోదయం కలిగించడంలో సహాయ పడుతాయని అన్నారు. ఈద్ మన పాత్రను, అల్లాపై మనకున్న సంపూర్ణ విశ్వాసాన్ని మెరుగు పరుస్తుందని, ఈద్ మన ఐక్యత, సోధరభావాన్ని బలపరిచే అవకాశాన్ని కూడా అందిస్తుందని, ఈద్ ఒకే దేవునిపై ప్రేమ, కరుణ, కృతజ్ఞత, విశ్వాసాన్ని సూచిస్తుందని అన్నారు. అనంతరం పండుగ సందర్భంగా ఒకరినొకరు ఆలయ్ బలాయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మసీద్ అధ్యక్షుడు ఫహీమ్, ఎండి.అక్రమోద్దీన్ తదితరులున్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ పరిధిలోని ఈద్గా వద్దకు ఉదయాన్నే చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కుమార్, కిషోర్ తదితరులు ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అలాయ్ బలాయ్ తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో కో ఆప్షన్ సభ్యులు, కౌన్సెలర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.




## స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస రావు మాతృమూర్తి స్వర్గస్తులైన కీర్తిశేషులు వెల్లంపల్లి రమాదేవి సంవత్సరీకంను పురస్కరించుకొని స్ఫూర్తి దివ్యాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం, పండ్లు పంపిణీ చేశారు. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. పనట్టణ ప్రజలు తమ ఇళ్లల్లో బర్త్‌డేలు, పెళ్లి రోజులను ఆడంబరాలకు పోకుండా ఇలాంటి వారి మధ్య జరుపుకొని, వారి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పర్ష సమ్మయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె సదానందం, సంధ్య తదితరులున్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దాసరి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్, బిఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, కౌన్సెలర్‌లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలో 150 మందికి సిఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన 63,97,600 రూపాయల విలువజేసే చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సిఎంఆర్‌ఎఫ్ పథకం ఓ వరమని అన్నారు. గత ప్రభుత్వాలు ఇటువంటి పథకాలను ప్రవేశ పెట్టలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్‌లు, పిఎసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్‌లు, డైరెక్టర్లు, పట్టణాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సెలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

# ఘనంగా ఈదుల్ ఫితర్ వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** పవిత్ర ఈదుల్-ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం మండల కేంద్రంలోని మైనార్టీ సహోదరులు ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఇమామ్ ఖతీఫ్ అబుల్ కలాం మైనార్టీలచే ప్రార్థనలు జరిపించారు. అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. మండలంలోని కొత్తపల్లి కోళ్లమద్ది తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అజ్మతుల్లా హుస్సేన్ పాల్గొన్నారు. రంజాన్ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎస్ఐ మహేష్, బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, కొత్తపల్లి శ్రీనివాస్ తదితర నాయకులు ఈద్గా వద్దకు వెళ్లి మైనార్టీ



సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ సహోదరులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈద్గా కమిటీ అధ్యక్షులు ఖలీముద్దీన్ సభ్యులు సయ్యద్ సాదత్ ఆలీ, ఆసిఫ్ మొహమ్మద్ ఆస్లాం, సయ్యద్ అనామి, వసీం అజార్ తదితరులు ఈద్గా వద్ద ఏర్పాట్లు చేశారు.

# వేసవిలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులచే కరీంనగర్ పట్టణ ప్రజలకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రెండవ రోజు శనివారం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో శనివారం నగరంలోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో, రాంనగర్ మార్క్ ఫెడ్ ప్రాంగణంలో, కరీంనగర్ మానేర్ డ్యామ్ ప్రాంతంలో పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పారమిత విద్యార్థులు బృందాలుగా వెళ్ళి ఆయా మైదానాలలో వ్యాయామం కొరకు వచ్చే పట్టణ ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన, వడదెబ్బ సమయంలో తీసుకోవలసిన ఆహార నియమాలు, ఈత కొలనులో తీసుకోవలసిన జాగ్రత్తలు, నిత్యం ఫోన్ల ఉపయోగం, పఠనం వైపు ఏ విధంగా పిల్లల దృష్టిని మల్చాలి, పుస్తక పఠనం యొక్క ప్రాధాన్యం గురించి, నిజ జీవితంలో పండ్లు, ఫలాల యొక్క ప్రాముఖ్యతను వివరించి ఆయా అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు నగరవాసులు అందించిన సహాయ సహకారాలకు పాఠశాల యాజమాన్యం డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులను పారమిత పాఠశాల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రస్మిత, రాకేశ్; అనుకర్‌రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్, బాలాజీ, ప్రశాంత్, కవిత, ఏస్ఓడి తిరుపతిరావు, సమన్వయకర్తలు శ్రీనాథ్, శ్వేత, సరిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొతన్నారు.

# రైతు పక్షపాతి ప్రభుత్వం బిఆర్ఎస్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల నియో జకవర్గంలో గురువారం నాడు కురిసిన అకాల వర్షం,భారీ ఈదురు గాలులకు మామిడి,ఇతర పంటలకు తీవ్ర నష్టం కాగా నేడు రాయికల్ మండల కొత్తపేట్ గ్రామంలో రైతు బత్తిని నర్సయ్యకు చెందిన మామిడి పంటను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని,అధైర్య పడవద్దని ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు.ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి ఏరియల్ సర్వేచేసి,నష్టపరిహారం సైతం విడుదల చేశారని గుర్తు చేశారు. అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లిందని,ప్రభుత్వ పక్షాన నష్టపరిహారం త్వరితగతిన అందజే యడానికి కృషి చేస్తానని, అధకారులు త్వరితగతిన రైతుల నష్టపోయిన నివేదికలు ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ప్రతిపక్ష సీనియర్ నాయకులు అనడాన్ని ఖండిస్తున్నా అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. రైతుల కోసం 24 గంటల కరెంటు, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, చెక్ డ్యాంల నిర్మాణం,తూముల ఏర్పాటు,కేంద్రం కొర్రీలు పెట్టిన ధాన్యం కొనుగోలు చేయడం,నకిలీ విత్తనాలు నియంత్రణ చేశామని రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు.రైతులను రైతుభీమా ద్వారా ఇన్సురెన్స్ ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.రైతులకు న్యాయం చేయాలని కోరడంలో తప్పులేదని ప్రకృతి వైపరీత్యాలను రాజకీయాలకు వాడుకోవడలం తగదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సంధ్యారాణి సురేందర్‌నాయక్,సర్పంచ్ రాజేశం,ఎంపిటిసి



మందుల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్,ప్యాక్స్ చైర్మన్ ఎనుగు మల్లారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్,వైస్ ఎంపిపి మహేశ్వర రావు,మాజీ యూత్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్,సర్పంచులు శ్రీనివాస్, జక్కుల చంద్రశేఖర్, రవి,వెంకమ్మనర్సయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ రావు,నాగాలయం చైర్మన్ ప్రవీణ్, నాయకులు గంగారెడ్డి, శ్రీకాంత్, అంజయ్య,రాజం,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నృసింహాలయంలో భక్తుల రద్దీ

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు.

## పిల్లల మేధాశక్తిని పెంచేది అంగన్వాడీ కేంద్రాలే

**- ఐసిడిఎస్ సిడిపివో ఎల్లయ్య**



**చందుర్తి, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో చిన్నారుల మేధాశక్తి పెరుగుతుందని, కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఐసిడిఎస్ సిడిపివో ఎల్లయ్యగౌడ్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే (వార్షికోత్సవ వేడుకలు) కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ పిల్లలు మానసికంగా, శారీరకంగా మేధా వికాసంగా ఎదగడానికి పూర్వ ప్రాథమిక విద్య ఎంతో అవసరమన్నారు. అంగన్వాడీ ఏంద్రంలో చదివిన పిల్లలు ఏ పాఠశాలకు వెళ్లినా భయం లేకుండా ముందుకు సాగుతారన్నారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు భవిష్యత్తుకు పునాదిలాంటిదన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందరూ పిల్లల్ని చేర్పించి మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటపాట, కథ, నాటకీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకరమ్మ, ప్రధానోపాధ్యాయులు రఘుపతిరావు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, అంగన్వాడీ ఉపాధ్యాయులు జ్యోతి, మంజుల, సంధ్య, అనిత చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం విరిగి పాడి గేదె మృతి



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** భారీగా వీచిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి గంభీరావుపేట మండలంలో శనివారం సాయంత్రం విద్యుత్ స్తంభం విరిగి విద్యుత్ వైర్ల షాక్‌తో ఒక పాడి గేదె మృత్యువాతకు గురైంది. మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన అన్నం కోల నర్సాగౌడ్‌కు చెందిన పాడి గేదెను తన పొలం వద్ద చెట్టుకు కట్టేశారు. ఉరుములతో భారీగా వీచిన ఈదురు గాలికి చెట్టు విరిగి దగ్గరలో ఉన్న కరెంటు స్తంభం పై పడింది. నేలకొరిగిన విద్యుత్ స్తంభం వైర్లు తగిలి పాడి గేదె అక్కడికక్కడే మృతిచెందింది. పాడి గేదె మృతితో దాదాపు 50 వేల నష్టం వాటిల్లినట్లు రైతు విలపించారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. విషయం తెలిసిన వెంటనే సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల సుందరీకరణకు భూమిపూజ

- పాఠశాల అభివృద్ధితో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు
- 9 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ...
- మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు నేతలు

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఆధునీకరణ, మౌళిక వసతులు కల్పన పనులకు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల, డిఈవో రమేష్‌లు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు రూ.9 కోట్ల వ్యయంతో స్కూల్ ఆధునీకరణ పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ స్కూళ్లను మరింత పటిష్టపరిచేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు ప్రజాప్రతినిధులు, నాయకులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడిగెల మానస రాజు, స్థానిక సర్పంచ్ అనిత, ఎంపిటిసి అంతయ్య, డిఈవో రమేష్ కుమార్, ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్‌గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు,



జక్కుల రవీందర్, ముదారి పోచయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, ఎంఈవో రఘుపతి, ప్రజాప్రతినిధులు, నేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటితో సర్వరోగాలు దూరం

- ప్రతిమ ఫౌండేషన్ అధినేత వికాస్‌రావు

చందుర్తి, ప్రభాతవార్త : స్వచ్ఛమైన నీటితో సర్వరోగాలు దూరం అవుతాయని ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత, ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఉచిత మంచినీటి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్‌రావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో శుద్ధజల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పిల్లలకు శుద్ధజలం ఎంతో అవసరమన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు మనదేశంలో డయేరియా వ్యాధితో మృతిచెందుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో సంచార వైద్యశాలను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. మహిళా సాధికారత కోసం ప్రతిమ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులు ఐక్యంగా ఉండాలన్నారు. వ్యవసాయానికి సాంకేతికత జోడిస్తే బాగుంటుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. చేనేత, గీత, కుర్మ, కుమ్మరి, మేదరి కుల వృత్తులకు ఆదుకుంటే పర్యావరణం కూడా బాగుంటుందన్నారు. మనదేశంలో నైపుణ్యాలు లేక నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారన్నారు. స్కిల్ ఇండియాను కేంద్ర ప్రభుత్వం స్టార్ట్ చేసిందని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మాజీ గవర్నర్ విద్యాసాగర్ చాలా ఏళ్ల క్రితమే



నాగారం, రాయికల్, అమ్మక్క పేట్‌లో ప్రారంభించారన్నారు. ఉద్యోగం తీసుకోవడం కాదు, ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. విద్యార్థుల జీవితానికి మెట్టు వేసేది ఉపాధ్యాయులని, ప్రాణాలను కాపాడేది వైద్యులని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఐఎఎస్, ఐపీఎస్, డాక్టర్లు కావాలని అలా కాకపోతే రాజకీయ నాయకులైన కావాలన్నారు. ఏదైనా ప్రజాసేవ అన్నారు. ఈ సందర్భంగా వికాస్‌రావు దంపతులను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప, జడ్పీటీసీ నాగం కుమార్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, సర్పంచి రాపల్లి గంగాధర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీరాజం, విద్యాకమిటీ చైర్మన్ దేవేందర్, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అభివృద్ధి విషయంలో సర్పంచ్ గంగాధర్ సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ మధ్య వాగ్వాదం జరిగింది.

# ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



వేములవాడ, ప్రభాతవార్త : ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన రంజాన్‌మాస ఉపవాస దీక్షలు ముగించుకొని శనివారం రోజున ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. బైపాస్ రోడ్డు ఆనుకొని ఉన్న ఈద్గా వద్ద వేలాది సంఖ్యలో ముస్లిం సోదరులు ఈదుల్ ఫితర్ నమాజ్‌లో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. జామా మసీదు ఇమామ్ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ గావించారు. ఖుద్బ చదివి వినిపించారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేములవాడలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పాలకమండలి సభ్యులు, కమిషనర్ అన్వేష్, ఇతర ప్రజాప్రతినిధులు ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈదుల్ ఫితర్ వేడుకల్లో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ తాహిర్ పాషా, ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం పాషా, మన్నాన్, కలీం పాషా, రియాజ్‌లతో పాటు మత పెద్దలు షేక్ ఇమామ్, రాజ్జాక్, బషీర్, అంజత్, బాబున్, పీర్ మహమ్మద్, అజ్మత్, ఇంతియాజ్, సయ్యద్, అన్సార్, సాబీర్ పాషాలతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**రంజాన్ వేడుకల ఏర్పాట్లు భేష్...**

ముస్లిం సోదరుల పవిత్ర పండగ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఈద్గా వేడుకల వద్ద ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయని పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం అలీ హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించిన డిఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సీఐ వెంకటేష్, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. వేడుకలను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



చందుర్తి, ప్రభాతార్త : చందుర్తి మండల కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందారు. ప్రార్థనలు చేసిన అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ అలాయ్ బలాయ్ తీసుకున్నారు. ఈ వేడుకల్లో జడ్పీటీసీ నాగం కుమార్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ముస్లిం సోదరులు హైదర్, అజీమ్, మహినోద్దీన్, ఖాదర్, కరీం తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు కూడా ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు



చందుర్తి, ప్రభాతవార్త : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి సింగిల్విండో పరిధిలో చందుర్తి, మల్యాల గ్రామాల్లో యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం జలాలు చందుర్తి మండలానికి వచ్చిన తర్వాత వరిధాన్యం దిగుబడి అంచనాలకు మించి పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. రైతులు పండించిన ప్రతి చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్, రుద్రంగి మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సర్పంచులు సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, గట్టు లక్ష్మీనారాయణ, దుమ్ము అంజయ్య, చిలుక అంజిబాబు, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, సింగిల్విండో డైరెక్టర్లు మొగిలి రవి, రమేష్ నగరం శోభా శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిరికొండ మల్లయ్య, పోతరాజు నగేష్, శంకర్, టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సిఈవో గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రచార సభగా ఆత్మీయ సమ్మేళనం

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పార్టీ ప్రచార సభగా మారిందని మాజీ ఎంపీపీ, రైతు సంక్షేమ సంఘం చందుర్తి మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. ఆత్మీయ సమ్మేళనం పేరిట చందుర్తిలో పెట్టిన సభలో స్థానిక రైతు సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని, రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి హామీని తుంగలో తొక్కిందన్నారు. చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం ఆరబెట్టడానికి స్థలం కేటాయించాలన్నారు. మోత్కురావుపేట-చందుర్తి రోడ్డు ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేదన్నారు. చందుర్తి మండల కేంద్రంలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నారే తప్ప ఏర్పాటు చేయడం లేదన్నారు. ఏదేమైనా ఆత్మీయ సభ ప్రచార సభగా మారిందన్నారు.

# రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### -- కేసీఆర్ పథకాలపై చర్చ చేయండి

### -- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం కానీ కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు చర్చ జరపాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని వల్బాపూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. యాసంగి పంట ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి కానీ 5వేలు కోట్లు రూపాయలు నష్టం జరిగిన సిఎం కేసీఆర్ యే స్వయానా రైతు కాబట్టి రైతు సంక్షేమం కోసం పనిచేస్తాడు అన్నారు. ఇదిలా ఉండగా పక్క రాష్ట్రాల్లో మోటర్ల వద్ద మీటర్లు బిగిస్తే నసేమేర ఒప్పుకోలేదని వివరించారు. రైతు సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు మరణిస్తే భీమా ను ప్రవేశపెట్టిన సంగతి మరచిపోకూడదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు అండగా నివాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచులు నీల కుమార్, రఘుపాల్ రెడ్డి, విండో డైరెక్టర్ లు, రైతులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి మండలంలో 15,124 మందికి కంటి పరీక్షలు పూర్తి

### 14గ్రామాల్లో పూర్తి కావస్తున్న కంటి పరీక్షలు, ఉల్లపంల్లిలో ప్రారంభం

### మండల వైద్యాధికారి డా: ధర్మనాయక్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఉల్లంపల్లి గ్రామంలో ప్రారంభమైనట్లు మండల వైదాధికారి డా: ధర్మనాయక్ తెలిపారు. ఇట్టి



కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చెప్యాల మమత-శ్రీనివాస్, ఎంపిటీసీ రాగుల రమేష్ల చేతుల మీదుగా ప్రారంభించారు. మండలంలోని 17గ్రామాలకు గాను 14 గ్రామాల్లో కంటి పరీక్షల శిబిరాలు కొనసాగుతున్నాయని, మిగిలిన మూడు గ్రామాల్లో కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మెడికల్ ఆఫీసర్ అంటున్నారు. ఇప్పటి వరకు 15,124 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 3401 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని, ఆన్‌లైన్ ద్వారా మరో 2860 మందికి కూడా ఆర్డర్ పెట్టామని, మీ గ్రామంలో ఉచితంగా ఏర్పాటుచేస్తున్న కంటి పరీక్షలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చేసుకోవాలని వైద్యాధికారి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలోజు వెంకటేశ్వర్లు, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా: త్ర్యాష, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి, ఏఎన్ఎంలు స్వరూప, శైలజ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మల్యాల మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా



మండలంలోని లంబాడిపల్లి, తక్కలపల్లి, తాటిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి కేంద్రాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలకు ధాన్యం తరలించి ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, తాటిపల్లి సర్పంచ్ బింగి జ్యోత్స్న, తక్కలపల్లి సర్పంచ్ గొడుగు కుమారస్వామి, లంబాడిపల్లి సర్పంచ్ కరుణాకర్, ఐకెపి ఎపిఎం రాజయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, ఐకెపిసిసి లు పాల్గొన్నారు.

# ఎన్‌పిడిసిఎల్ లో ఎస్మా చట్టం అమలు

మల్యాల, ప్రభాత వార్త:

ఎన్‌పిడిసిఎల్ పరిధిలోని 17 జిల్లాలలో ఎస్మా చట్టం 1971 ప్రకారం విద్యుత్ సంస్థలో అత్యవసర సేవల విభాగంలో పనిచేస్తున్న ఏ ఉద్యోగైన సమ్మెకు దిగితే చట్టరీత్యా నేరం అవుతుందని ఎన్‌పిడిసిఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్థలో సమ్మెలు నిషేధించడం జరిగిందని, ఒకవేళ ఎవరైనా సమ్మెకు దిగితే చర్యలకు బాధ్యులవుతారని, యాజమాన్యం సాకుకూలంగా ఉన్నప్పటికి కొందరు సమ్మెకు వెళ్తుండడంత వరంగల్, జనగాం, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల పరిధిలో కొందరు ఆర్టిజన్ ఉద్యోగులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని కూడా ఆయన తెలిపారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సి పల్ పరిధిలో జమ్మికుంట పట్టణానికి చెందిన ఎలబాక



రాజరాజేశ్వర శర్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మున్సి పల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :


జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన దావర్ల లచ్చమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న కెసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ 50 కేజీల బియ్యం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జెట్టి సతీష్,ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు స్వామి,ముదిరాజ్ సంఘం డైరెక్టర్ జట్టి రాజయ్య, జెట్టి వెంకటేష్,గుమ్మడి స్వామి,తవ్వ కనకయ్య, బొల్లంతయ్య, రాజయ్యలు పాల్గొన్నారు.

# మాలదారణతో మానసిక ప్రశాంతత

### -- ఆలయ కమిటి అధ్యక్షులు పొనగంటి మల్లయ్య

జమ్మికుంట, ప్రభాత వార్త:

హనుమాన్ మాలధారణతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆలయ కమిటి అధ్యక్షులు పొనగంటి మల్లయ్య, ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదచార్యులు అన్నారు. శనివారం పట్టణంలోని మారుతి నగర్‌లో వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో 350 మంది భక్తులకు అర్ధ మండల దీక్ష మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు హనుమాన్ మాలలు వేయడం జరిగింది. ఆలయ ప్రాంగణం శ్రీ రామ జయ రామ జయ రామ జయ జయ రామ అనే నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ.... హనుమాన్ మాల వేసుకోవడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు చెడు వ్యాసనాలు దూరం అవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో స్వాములు ఎక్కువగా పూజలు చేయడం వల్ల ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, మాలదారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# పూర్తిస్థాయిలో ప్రారంభం కాని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు

### అకాల వర్షాలతో ఆందోళనలో రైతులు, కేంద్రాల వద్ద కుప్పలు

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త

ఈ సీజన్ ప్రారంభం అయినప్పటికి ధాన్య కొనుగోలు కేంద్రాలు మాత్రం పూర్తి స్థాయిలో తెరుచుకోవడం లేదని రైతులు అంటున్నారు. ఓ పక్క అకాల వర్షాలు కూడా ప్రారంభమైనాయి. ధాన్య కుప్పలతో కేంద్రాల వద్ద రైతులు మాత్రం సిద్ధంగా ఉన్నారు. మండలంలో సింగిల్ విండో, ఐకేపీ, డీసీఎంఎస్‌లతో కలిపి మొత్తంగా 18కేంద్రాలు ఓపెన్ కావల్సి ఉండగా, ప్రస్తుతం శుక్రవారం నాటికి సింగిల్ విండో 06, ఐకేపీ 01, డీసీఎంఎస్ 01 మాత్రమే ప్రారంభం అయినట్లు సమాచారం. మిగిలిన కేంద్రాలు సోమవారం నాటికి ప్రారంభం అవుతాయని తెలిసింది. ప్రభుత్వ కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి క్వింటాలు రూ: 2060కాగా బీ గ్రేడ్ రూ: 2040గా నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎండ వేడిమి దృష్ట్యా కేంద్రాలకు వచ్చే రైతులకు కనీస సదుపాయాలు కల్పించాలని, రైతుకు వచ్చే ధాన్య కొనుగోలు సొమ్మును సకాలంలో ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు. గత సీజన్‌లో రికార్డు స్థాయిలో అత్యధిక సంఖ్యలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కేంద్రాల ప్రారంభ జాప్యంపై ప్రభుత్వం అందించే సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తుంది.

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి**

వరి ధాన్య కొనుగోలు కేంద్రాలతో బాటు మొక్క జొన్న కేంద్రాలను కూడా చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. దళారులు తక్కువ రేట్లకు కొనుగోలు చేస్తున్నారని, ఫలితంగా నష్టపోవాల్సి వస్తుందని అంటున్నారు. కరీంనగర్, హుస్నాబాద్ మార్కెట్లకు వెళ్ళాలంటే ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు ఎక్కువగా అవుతుందని, సంబంధిత శాఖల అధికారులు, చైర్మన్, నిర్వాహకులను రైతులు కోరుతున్నారు.



# సెంట్రల్ ఇంటలీజెన్స్ సిఐ వేదింపులు భరించలేక ఆత్మహత్య

## -సూసైట్ నోట్ రాసిన బాదితుడు
## - భార్య సూజత నమోదు మేరకు కేసు నమోదు

చొప్పదండి ప్రభాతవార్త:

ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి సెంట్రల్ ఇంటలీజెన్స్ సిఐ వేదింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిఐ వేదింపుల వల్లనే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సోసైట్ నోట్ కూడా వ్రాసినట్లు విశ్వాసనీయ సమాచారం. వివరాల్లోకి వెళితే భూపాలపట్నం గ్రామంలో బొడిగే శ్యాం అలియాస్ శంబయ్య రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ సెంట్రల్ ఇంటలీజెన్స్ ఐబిసిఐ గోపాలక్రిష్ణకు స్థలాన్ని కొనిచ్చాడు. సదరు స్థలాన్ని అమ్మి అదనంగా పది లక్షల రూపాయల లాబానికి అమ్మి తనకు ఇవ్వాలని ఆయనను వెదింపులకు గురి చేసినట్లు మృతుని భార్య ఫిర్యాదులో పేర్కొంది. ఆమే తెలిపిన వివరాల ప్రకారం భూపాలపట్నం శివారులో 20 గుంటల భూమి గుంటకు రెండు లక్షల యాబై వేల చొప్పున ఇరువై గుంటలకు యాబై లక్షలకు సెంట్రల్ సిఐ గోపాలక్రిష్ణకు ఇప్పించినాడు. తరువాత సిఐ అట్టి భూమిని అమ్మి పెట్టమని చెప్పగా ఐదు నెలల్లో అ భూమి అమ్మి పది లక్షలు లాభం ఇప్పిస్తాననిగోపాలక్రిష్ణతో రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్యాం మాట ఇచ్చాడు. కాని అ భూమి సమయానికి అమ్మకపోవడంతో సదరు సిఐ ఆయనపై చాలా ఒత్తిడి తీసుకుని వచ్చారు. గోపాలక్రిష్ణ సదరు భూమిని నీవే ఉంచుకుని పది లక్షలు కలిపి పూర్తిడబ్బులు చెల్లించమని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆయన ఆరు లక్షలు చెల్లించినాడు. మిగితా డబ్బుల విషయమై తొందరగా చెల్లించాలని వాయిదాలు పెట్టవద్దని సిఐ శ్యాంపై తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. ఆయన తన వేదింపుకు తట్టుకోలేక చనిపోతానని చెప్పిన చనిపోతానని బెదిరిస్తున్నావా నీవు చనిపోవడానికి ముందు డబ్బులు కట్టాలని మానసికంగా వేదించినారు. ఇదిలా ఉండగా ఒత్తిడి ఎక్కువ కావడంతో ఈనెల 21న మద్యాహ్నం 3.30 నిమిషాల ప్రాంతంలో శ్యాం తన భార్యకు ఫోన్ చేసి గోపాలక్రిష్ణ ఫోన్‌చేసాడని మొత్తం డబ్బులు కట్టాలని అందులో 100 రూపాయలు తక్కువ అయిన నీ సంగతి చూస్తానని బెదిరించినాడని చెప్పినట్లు ఆమే పేర్కొంది. తర్వాత సాయంత్రం 7.15 నిమిషాలకు భూపాలపట్నం లో మా ఇంటి పక్కన గల వారు నాకు ఫోన్ చేసి మీ ఇంటి తలుపులు వేసి ఉన్నాయని, కాని లైట్లు వేయాలేదని తలుపు కోడితే నా భర్త పలకడం లేదని చెప్పగా మా బందువైన బత్తిని ప్రభాకర్‌కు ఫోన్ చేసి ఇంటికి వెళ్లి చూడమని చెప్పగా, అతను మా ఇంటికి వెళ్లి నా భర్త ఇంటిలోనే పైకప్పుకు ఉన్న ఫ్యాన్ కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఉన్నాడని తెలిపారని తెలిపింది. తన భర్త మృతికి కారకులైన వారిపై కఠిన చర్య తీసుకోవాలని ఫిర్యాదుల మృతుని బార్య బోడిగె సుజాత పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు.

# బట్టి విక్రమార్క బేషరత్‌గా క్షమాపణ చెప్పాలి

## సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు

మానకొండూర్, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాంగ్రేస్ పార్టీ సీఎల్పీ నేత బట్టి విక్రమార్క భేషరతుగా క్షమాపణ చెప్పాలని సుడాచైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఊటూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బివిఆర్ మాట్లాడుతూ కాంగ్రేస్, బీజేపీ పార్టీలు చేస్తున్న యాత్రతో ఒరిగేది ఏమి లేదన్నారు. దేశంలో కాంగ్రేస్ పార్టీ బలహీన పడిందన్నారు. కాంగ్రేస్ నేతలు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ప్రజల ఆదరణ కరువైందని, నేడు సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యులను విమర్శించడానికి బట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్ట్ తీసుకువచ్చి దేశంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న 24గంటల్లోనే పాస్ బుక్కులను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పదో తరగతి పరీక్ష పేపర్ లీకేజ్ చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రేస్, బీజేపీ దొందు దొందే అన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే మీరు ప్రజలకు చేసే పనులను చెప్పుకోవాలి తప్ప, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడమే పనిగట్టుకొన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు ఎలగందుల సుదర్శన్, పృథ్వీరాజ్, ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, నెల్లి మురళి, నాయకులు పడాల సతీష్‌గౌడ్, మందల సంపత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చక్రవర్తి, రామగిరి ఆంజనేయులు, నెల్లి శంకర్, ఎర్రమల్లయ్య, సిరిశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు

## సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు

మానకొండూర్, ప్రభాతవార్త :

రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు తెలిపారు. శనివారం మండలంలోని ఊటూరు ప్రాథమిక సహకారం సంఘంలో ఆధ్వర్యంలో లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సుడాచైర్మన్ జివి రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్ధతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా అనేక పథకాలను తీసుకువచ్చారన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయనకు ఊటూర్ సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సొసైటీ ఉపాథ్యక్షుడు ఎడ్ల సతీష్, సర్పంచ్‌లు ఎలగందుల సుదర్శన్, రొడ్డ పృథ్వీరాజ్, డైరెక్టర్లు మందల సంపత్‌రెడ్డి, చక్రవర్తి, ఎర్ర మల్లయ్య, సీఈవో రవీందర్, అసిస్టెంట్ సీఈవో స్వామిరెడ్డి, సుభాష్, అశోక్, పాదం భాస్కర్ రైతులు పాల్గొన్నారు.



# అకాల వర్షం రైతన్నలకు అపార నష్టం

## మడికట్లలో తడిచిన ధాన్యం
## రైతుల ఆందోళన..............

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో అకాల వర్షం కారణంగా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసి ముద్దవ్వడంతో రైతన్నలు లబోదిబోమంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు పంటసాగుబడి కోసం అప్పుచేసి, ఆరుగాలం పాటు చెమటోడ్చి కష్టపడి పండించిన పంటపై అకాల వర్షంతో వరిధాన్యం తడిసిముద్దయింది. గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు మడికట్లలోనే ధాన్యాన్ని ఆరబోసుకోవడంతో వర్షంతో మడికట్లు నీటిలో మునిగాయి. ఈదురు గాలులతో కోతకొచ్చిన వరిపంట, మామిడి తోటలు నేలమట్టమయ్యాయి. పలు గ్రామాలలో ఈదురు గాలులతో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంబాలు విరిగి నేలమట్టం అయ్యాయి. అకాల వర్షంతో నష్టపోయిన రైతులు తడిసిన ధాన్యం కుప్పల వద్ద కన్నీరు పెట్టుకున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరారు.



# గురుస్వామి దండె రవీందర్‌కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన గురుస్వామి దండె రవీందర్ కాలినడకన కాశికి వెళ్లి వచ్చిన సందర్బంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కరీంనగర్‌లోని షిరిడి స్థాయి భక్త భజన మండలి అద్యక్షులు



నలుమాచు చంద్రశేఖర్, నర్సింగరావు ఆద్వర్యంలో అయనను ఘనంగా సన్మానించారు. భగవత్ సంకల్పం అందరిమీద ఉండాలని కోరుతూ ప్రజా శ్రేయస్సు కోసం సుమారు 1400 కి.మీ.లు పాదయాత్ర చేయడం అది భక్తితోనే సాద్యమైందని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, జక్కుల మదుసుదన్, దండే రాజశేఖర్, వెలిచాల చంద్రమోహన్, తాటిపెల్లి సతీష్‌బాబు, డోలక్‌రాము, శ్రీరాముల రాము, దయసాగర్ సాయి, జిల్లా క్రిష్ణమూర్తి స్థాయి, రవీందర్ సాయి, నలుమాచు రాణి, మహిళలు, రమాదేవి, రాణి, అర్చన, పాల్గోన్నారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీలో దళిత నాయకునికి అవమానం

ఎలిగేడు,ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి పార్టీలో అగ్రవర్ణాల పెత్తనమే నడుస్తుందని దళితులు అంటే చిన్న చూపు చూస్తూ అవమానాలకు గురిచేస్తున్నారని జూలపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చాతల్లా కాంతయ్య ఆరోపించారు. శుక్రవారం



కుమ్మరి కుంట గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కుట్రపూరితంగా కొంతమంది నన్ను అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా కాంతయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడి ఫోటో లేకుండా ప్లెక్సీ ఏర్పాటు చేయడం ఆత్మీయ సమ్మేళనానికి అహ్వానం ఇవ్వకపోవడం అంటే దళితుడిని కాబట్టే పార్టీలో కొంతమంది పెత్తనం చేలాయిస్తూ నన్ను అవమానించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. పనిచేస్తున్నందుకే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీకి దూరం పెడుతూ గ్రూపులను ప్రోత్సహిస్తున్నాడని ఆరోపించారు. టిఆర్వ్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ కోసం పనిచేసే నాయకుడిని కులం పేరుతో దూరం పెట్టడం పార్టీకి తగదన్నారు. దళితుల సంక్షేమం కోసం కేసీఆర్ సంక్షేమ పథకాల అమలు చేస్తుంటే క్షేత్రస్థాయిలో దొరల రాజ్యం నడుస్తుందన్నారు.

# అకాల వర్షాలతో రైతులు అయోమయం


కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో వరకు కేంద్రాల్లో గత 15 రోజుల నుండి రైతున్నలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులుగా పోశారు. ఇప్పటివరకు కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల అకాల వర్షాలతో రైతన్నలు అయోమయానికి గురవుతున్నారు. ఎప్పుడు వర్షాలు పడతాయో తెలియక రైతులు ఇబ్బందులు పాలవుతున్నారు. శనివారం సాయంత్రం ఆకాల వర్షం పడడం వల్ల వరి ధాన్యం తడిసి ముద్దాయింది. వాతావరణ కేంద్రం ఇంకా మూడు రోజులు ఉన్నదని తెలుపడంతో రైతులు ఆందోళన పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పకైనా సంబంధిత అధికారులు కల్పించుకొని వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కాంటాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు ప్రొజెక్టర్‌ను అందించిన కలెక్టర్, తహశీల్దారు





**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామానికి మంత్రి కేటీఆర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రొజెక్టర్ కావాలని సర్పంచ్ జక్కుల రవీందర్ మంత్రిని కోరడంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయగా లక్షా యాభై వేల రూపాయల ప్రొజెక్టర్‌ను కలెక్టర్, ఎమ్మార్వోలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థుల తరపున మంత్రి కేటీఆర్, కలెక్టర్, ఎమ్మార్వోలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, విద్యార్థి నాయకుడు జక్కుల నాగరాజ్ యాదవ్, ఎంపిటిసి నలువాల రేణుక జలందర్‌రెడ్డి, స్కూల్ చైర్మన్ బీమారి స్వామిలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.మత సామర్యసాన్ని చాటే పవిత్ర రంజాన్ పర్వదినం సందర్బంగా జగిత్యాల పట్టణంలో నూర్ మజీద్,ఈద్గా,జామా మజీద్,ఖిల్లా,పలు మజీద్‌ల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను కలిసి రంజాన్ పండుగ





శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నాడని కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని ముందంజలో నడుపుతున్న సిఎం కెసిఆర్ ఓ మహానుభావుడని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్,మైనార్టీ నాయకులు, కౌన్సిలర్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ పోయిందా.. ఒక ఫిర్యాదుతో పోయిన సెల్‌ఫోన్ అందజేత

- కొత్త వెబ్‌సైట్‌తో ఇట్టే పట్టేస్తున్న పోలీసులు
- తీరనున్న సెల్ బాధితుల కష్టాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న సెల్ యజమానులు
- వెంకట్రావుపేటకు చెందిన వ్యక్తి సెల్‌ఫోన్ ఇచ్చిన పోలీసులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రతి మనిషి జీవితంలో సెల్‌ఫోన్ ఒక భాగమైంది. ఫోన్ లేనిదే కాలు బయట పెట్టలేని స్థితికి మనిషి చేరుకున్నాడు. ఒక్క పూట సెల్‌ఫోన్ లేకపోతే జీవితమే ఆంధాకరం అవుతుందనే ఆలోచనకు చేరుకున్నాడు. తన వ్యక్తి గత సమాచారంతో పాటు ఇతరత్ర వివరాలను పొందుపరుచుకుంటున్నాడు. అలాంటి సమయంలో ఎక్కడైనా సెల్‌ఫోన్ పోయిన, దొంగలించబడిన ఆ యజమాని పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. పాత ఫోన్‌పోయిన కొత్త ఫోన్ కొనుగోలు చేసినప్పటికి, అందులో ఉన్న డేటాను తిరిగి తీసుకోవడానికి నానా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. అలాంటి సమయంలో సెల్‌ఫోన్ యజమానులకు పోలీసులు తీపి కబురు తెలిపారు.సెల్‌ఫోన్ పోయిన, దొంగలించబడిన కొత్త యాప్ (సీఈఐఆర్)తో సహకారంతో తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సురేష్‌కు ఈ నెల 16న కోనరావుపేట నుంచి గూడెంకు వెళ్లుతున్న సమయంలో సెల్‌ఫోన్ ఎక్కడో పడిపోయింది. దీంతో బాధితుడు పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీస్‌లు కొత్తగా అందుబాటులోకి వచ్చిన సాంకేతికత సీఈఐఆర్ సహాయంతో పోయిన ఫోన్ కామారెడ్డి బీబీపేట్ మండలం యడారంలో ఉందని గుర్తించారు. ఫోన్ స్వాధీనం చేసుకోని తిరిగి పోలీస్‌లు బాధితునికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా అందజేశారు. సెల్‌ఫోన్ పోయిన వెంటనే స్పందించి, ఫిర్యాదు మేరకు బాధితునికి సెల్‌ఫోన్ అందజేసిన ఎస్ఐ రమాకాంత్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

**సీఈఐఆర్ పనితీరు ఇలా..** డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) సాంకేతికత వినియోగించుకోవడం ద్వారా పోయిన సెల్‌ఫోన్ ఇట్టే దొరికిపోతుందని పోలీస్‌లు పేర్కొంటున్నారు.ఈ సాంకేతికతను ఉపయోగించి సీఈఐఆర్ వెబ్‌సైట్ ఓపెన్ చేసి బ్లాక్ చేయవచ్చు. సీఈఐఆర్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి సెల్‌ఫోన్‌ను ఐఎంఈఐ నెంబర్ సాయంతో బ్లాక్ చేయవచ్చు. ఆ తర్వాత ఆ సెల్‌ఫోన్ ఎట్టి పరిస్థితుల్లోనూ పని చేయదు. ఒక వేళ సెల్‌ఫోన్ ఆన్ చేసి అందులో కొత్త సిమ్ కార్డు వేసి, ఆ విషయం ఫోన్ యజమానికి ఎస్ఎంఎస్ ద్వారా తెలిసిపోతోంది. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీఈఐఆర్ జీవో మీ ఇన్ అనే పోర్టల్ ఓపెన్ చేయాలి, అందులో బ్లాక్‌ఫోన్ అప ఆప్లన్‌ను ఎంచుకోవాలని పోలీస్‌లు సూచిస్తున్నారు. అందులో మొబైల్ నెంబర్12 సెల్‌ఫోన్ బ్రాండ్, మోడల్, ఇన్వాయిస్(బిల్)తో ఫోటో సూచించిన గదుల్లో నింపాలి.పోగోట్టుకున్న స్థలం,పోయిన తేది, ఇతర చిరునామాలు,అంతకుముందే ఇచ్చిన పోలీసు కంప్లైంట్ నెంబర్, ఫోన్ యజమాని చిరునామా, ఈ మెయిల్ ఐడీ, ధ్రువీకరణ కార్డులు పొందుపర్చాలి. వెంటనే మరో సెల్‌ఫోన్‌ని కొత్త సిమ్‌కు ఓటిపి వస్తోంది. ఓటిపి ఎంటర్ చేసిన తర్వాత ఫామ్‌ను సబ్మిట్ చేయాలి. ఆ తర్వాత ఫోన్ దానంతట ఆదే బ్లాక్ అవుతోంది. ఇక పై దాన్ని ఎవరు ఆపరేట్ చేయలేరు. దానితోనూ డేటా సురక్షితంగా ఉంటుంది. ఇక వేళ దొంగలించిన వ్యక్తి లేదా సెకండ్ హ్యాండ్‌లో కొన్న వ్యక్తి సిమ్ వేయగానే మీ నెంబర్‌కు మెసేజ్ వస్తోంది.ఈ మెసేజ్ ఆధారంగా ఫోన్ ఎక్కడ ఉన్న పోలీసులు గుర్తించడం సులభతరం అవుతోంది. సెల్‌ఫోన్ పోయిన యజమానులు బాధపడకుండా వెంటనే పోలీస్‌లకు ఫిర్యాదు చేస్తే చాలు నూతన టెక్నాలజి సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను తిరిగి బాధితుని చేతికి అందిస్తారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న జైపాల్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పలు ఈద్గాలను మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి శనివారం సందర్శించారు. రంజాన్ పండుగ సందర్భంగా రేకుర్తి సలెహ్‌నగర్‌లో ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని అనంతరం ముస్లింలకు అలాయ్ బలయ్ ఇస్తూ, ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముస్లీంలు అల్లా దయతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కరీంనగర్‌లో హిందు, ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త జైపాల్ రెడ్డి మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిలో మరణం పొందిన సైనికులకు నివాళ్ళు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** జమ్ము కశ్మీర్‌లోని పూంచ్‌లో ట్రక్కులో వెళుతున్న సైనికులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఐదుగురు సైనికులు మరణించగా మరొక సైనికుడు తీవ్రంగా గాడపడ్డారు. మరణించిన వీర సైనికులకు చిగురుమామిడి మండల శాంతినగర్, చిగురుమామిడి యూత్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బస్టాండు ఆవరణంలో కొవ్వత్తులతో ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ సంఘాల నాయకులు మాట్లాడుతూ డ్యూటీలో భాగంగా వీర మరణం పొందిన సైనికుల త్యాగాలు వృధాగా పోనివ్వమని, ఎన్నటికి మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లెంగుల శ్రీకాంత్, బుర్ర వెంకటేష్, పెనుకుల శ్రీనివాస్, కోనేటి అంజి, చిట్టెల మహేష్, పూదరి సాయి, తేరాల అమర్, పాశం సంపత్, నాగెల్లి హరీష్, గూడెం చందు కాశరాజు నాగరాజు, తాళ్ళపెల్లి అరవింద్, హనుమాన్ మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పడిపోతున్న మొక్క జొన్న ధరలు

- సీజన్ ప్రారంభంలో 2400 - ప్రస్తుతం ధర 1850 రూపాయలు
- దళారుల చేతుల్లో రైతుల కుదేలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మొక్కజొన్నల ధరలు రోజురోజుకు పడిపోతున్నాయి. సీజన్ ఆరంభంలో 2400 నేటి వరకు 2850 రూపాయలు మాత్రమే పలుకుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మార్క్ ఫైడ్ రంగంలోకి దిగి మొక్క జొన్నలను కొనుగోలు చేసినట్లయితే రైతును ఆదుకున్నట్లు ఆవుతుందని రైతుల కోరుతున్నారు. మొక్క జొన్న పెట్టుబడి ఎకరానికి సుమారు 20 నుండి 25 వేల వరకు ఖర్చు ఆవుతుందని కనీసం పెట్టుబడులు కూడా వచ్చేట్లు కనబడడం లేదని ఆవేదన చెందుతున్నారు.మార్క్ ఫైడ్ కొనుగోలు చేయకపోవడం వల్ల దళారువేవస్తా రాజ్య మేలుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం రైతు పక్షపాతి అయితే త్వరితగతిన మార్క్ ఫైడ్ను రంగంలోకి దింపి మొక్క జొన్నలను కొనుగోలు చేయాలని రైతుల కోరుకుంటున్నారు. లేనిచో దళారు వ్యవస్థ చేతిలో రైతులు మోసపోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించుకొని రైతులరను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన నీ రైతులంటున్నారు.

